# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(మూడవ సమావేశము: పదకొండవ రోజు)

---

గురువారం 11 అక్టోబరు, 1990

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు – వా గ్రూపు సమాధానములు

### ROAD ACCIDENTS IN THE STATE

(121)

*1699-(Q) Q-Sarvarsi T.Rajeswara Rao (Vardhanapeta), R.Ravindaranath Reddy (Alampur), B.Bal Reddy (Karvan), V.Jayapal (Parkal) Ch. Vidyasagar Rao (Metpally), C.Narsi Reddy (Makthal), and A. Madhava Reddy (Bhongiri) - will the CHIEF MINISTER be plased to state;

(a) whether it is a ract that our State tops in road accidents in the Country;

(b) whether it is also a fact that more than 4000 people were killed in the year 1988 due to the accidents and

(c) if so, the steps taken to prevent the accidents?

Hon'ble Minsiter for Excise (Sri D. Srinivas)

a) No, Sir

b) Yes, Sir

c) To reduce the accidents, people are being educated by distributing pamphlets, booklets and advertisements on road safety measures and conducting of traffic safety weeks and holding of classes for school childern on road safety. Traffic rules are also being enforced strictly in addition to frequent laying of speed traps.

ఉ . 8-30

శ్రీ టి.రాజేశ్వరరావు :- అధ్యక్షా, సంతోషమైన విషయం ఏమిటంటే కనీసం రెండవ ప్రశ్నకు 'ఎస్' అని సమాధానమిచ్చారు. వారు 'ఎస్' అని సమాధానం ఇచ్చిన ప్రశ్నకు సంబంధించి జాతీయ స్థాయిలో ఒక డిపార్ట్‌మెంట్

సర్వే చేసి ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం చూస్తే ఏ.పి. స్టాండ్స్ ఫస్ట్ అని పేర్కొనడం జరిగింది. నేను ఆషామాషీగా నాకు వున్న అంచనా ప్రకారం ఈ ప్రశ్న అడగలేదు. దేశంలోనే మన రాష్ట్రం యాక్సిడెంట్స్‌లో మొదటిగా వుంది. దీనికి సంబంధించి ఏవిధమైన భద్రతా చర్యలు తీసుకొన్నారో మంత్రిగారు చెప్పారు. ముఖ్యంగా హెవీ వెహికల్స్ యాక్సిడెంట్స్ ఎక్కువ అవుతున్నాయి. వాహనాలు అతి వేగంగా పోవడం వల్ల, రాష్ డ్రైవింగ్ వల్ల, వాటి కండిషన్ బాగా లేకపోవడం వల్ల, అలాగే రోడ్ల కండిషన్ బాగా లేకపోవడం వల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. యాక్సిడెంట్లను తగ్గించేందుకు గాను స్పీడ్‌ను కంట్రోల్ చేయడానికై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశారు. అయితే స్పీడ్ బ్రేకర్స్ స్పెసిఫికేషన్స్ ప్రకారం లేవు. వున్న చోట్ల వరుసగా 3, 4 స్పీడ్ బ్రేకర్స్ వుంటున్నాయి. స్పీడ్ బ్రేకర్స్ మధ్య ఎంత డిస్టెన్స్ వుండాలి. స్పీడ్ బ్రేకర్స్ హైట్ ఎంత వుండాలి- అన్నది చూస్తే స్పెసిఫికేషన్స్ ప్రకారం వుండడం లేదు. అలాగే స్పీడ్ బ్రేకర్స్‌కు కలర్ వేయడంగాని, స్పీడ్ బ్రేకర్స్ వున్న చోట్ల అది ఇండికేట్ చేస్తూ ఏర్పాటుచేసిన బోర్డ్స్‌కు కలర్ వేయక పోవడం వల్ల అక్కడ స్పీడ్ బ్రేకర్స్ వున్న విషయం తెలియడం లేదు. దీని వల్ల అక్కడే యాక్సిడెంట్స్ అవుతున్నాయి. అంటే యాక్సిడెంట్లను నివారించాలన్న ఉద్దేశ్యంతో ఏర్పాటుచేసిన స్పీడ్ బ్రేకర్స్ వల్ల యాక్సిడెంట్స్ అవుతున్నాయి. ఇది గమనించాలి. ఇక నేను చేయదలచుకొన్న సూచన ఏమిటంటే ఎవరైనా డ్రైవర్ యాక్సిడెంట్లలో ఇన్‌వాల్వ్ అయినప్పుడు ఆ విషయాన్ని లైసెన్స్‌లో మెన్షన్ చేసి అతను రెండు, మూడుసార్లు యాక్సిడెంట్ గనుక చేసినట్లయితే అతని లైసెన్స్‌ను సస్పెండ్ చేసే విషయం పరిశీలిస్తారా? ఇతర దేశాలలో ఇలా చేస్తున్నారు. కాని మన దేశంలో ఎవరైనా డ్రైవర్ యాక్సిడెంట్ చేస్తే ఆ యాక్సిడెంట్‌లో ఎందరు చనిపోయినా సరే వెంటనే అతనికి బెయిల్ ఇవ్వడం, అతను హాయిగా, హుందాగా వెళ్లిపోవడం జరుగుతోంది. అందువల్ల యాక్సిడెంట్లో ఇన్‌వాల్వ్ అయిన డ్రైవర్లకు బెయిల్ ఇవ్వకుండా చట్టంలో సవరణ తెస్తారా?

శ్రీ డి.శ్రీనివాస్ :- అధ్యక్షా, యాక్సిడెంట్స్ జరిగి ఎవరైనా చనిపోయినప్పుడు చట్టప్రకారం ఎంత మేరకు స్ట్రింజెంట్ సెక్షన్స్ క్రింద కేసులు బుక్ చేయాలో అంత మేరకు స్ట్రింజెంట్ సెక్షన్స్ క్రింద కేసులు బుక్ చేయడం జరుగుతోంది. నాన్-బెయిలబుల్ సెక్షన్స్ క్రింద కేసులు పెట్టినాకూడా ఎవరైనా కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకొంటే మనం ఏమీ చేయలేము. వారు ఏమన్నారు అంటే రెండు, మూడుసార్లు యాక్సిడెంట్లో ఇన్‌వాల్వ్ అయిన డ్రైవర్ల లైసెన్స్ క్యాన్సిల్ చేయాలన్నారు. చట్టంలో అలాంటి అవకాశం లేదు. చట్టప్రకారం డ్రైవర్‌కు బెయిల్ దొరుకుతుంది. ఆ తరువాత కేసు నడిచి అతను ఎక్విట్

అయితే హి ఈజ్ ఎ ఫ్రీ మెన్. అది కోర్టు పరిధిలోకి వస్తుంది. కాబట్టి మనం చేయగలిగింది ఏమీ లేదు. అయినా వారు సూచించిన విధంగా చట్టంలో ఏమైనా మార్పు తేగలుగుతామేమో తప్పక పరిశీలిస్తాం.

శ్రీ బి. బాల్‌రెడ్డి :- అధ్యక్షా, త్రాగి వాహనాలు నడప కూడదని రూల్స్ వున్నప్పటికి డ్రైవర్లు త్రాగి వాహనాలు నడపడం వల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. త్రాగి వున్నప్పుడు వాహనాలు నడపకుండా కఠిన చర్యలు ఎంతవరకు తీసుకొంటున్నారో చెప్పాలి. 1988 నుంచి నాలుగు వేల యాక్సిడెంట్లు జరిగినట్టు సర్వేద్వారా తెలియడం నిజమేనా అంటే అవును అని చెప్పారు. అయితే ఎన్ని యాక్సిడెంట్లు జరిగాయో ఖచ్చితంగా చెప్పలేదు. 1988 నుంచి 1990 వరకు ఎన్ని యాక్సిడెంట్లు జరిగాయి? బస్సు డిపో దగ్గర పోలీస్ ఇనిస్పెక్టర్ మల్లారెడ్డిగారు యాక్సిడెంట్ వల్ల చనిపోయారు. డ్రైనేజ్ మేన్‌హోల్స్ గల మూతలు దొంగతనం చేయబడినా, పగిలిపోయినా వెంటనే మూతలు ఏర్పాటు చేయక పోవడం వల్ల కూడా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. మూతలు లేని మేన్‌హోల్స్‌లో పడి పోయి ఎంతో మంది పిల్లలు కూడా చనిపోవడం జరిగింది. దీనిని అరికట్టడానికి తీసుకొన్న చర్యలు ఏమిటి? ట్రాఫిక్ పోలీసువారు, ఆర్. అండ్. బి డిపార్టుమెంట్ వారు, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంగా కూర్చుని మాట్లాడి మేన్‌హోల్స్ కవర్లు లేని చోట వెంటనే కవర్స్ వేయడానికి, అలాగే రోడ్లపై గుంతలు వున్నట్లయితే వాటిని పూడ్చడానికి ఏమైనా చర్యలు తీసుకొంటున్నారా? ఆ డిపార్ట్‌మెంట్స్ వారితో మీరు ప్రత్యేకంగా ఏమైనా సమావేశం జరుపుతున్నారా లేదా?

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, నాలుగు వేల మంది చనిపోయారా అని ప్రశ్న అడిగితే అవునండి అని చెప్పాను. 1988లో 11,912 యాక్సిడెంట్లు జరిగాయి. అందులో 4,058 మంది చనిపోయారు. ఇక వారు ఆర్ అండ్ బి మునిసిపల్ కార్పొరేషన్ వారి మధ్య సమన్వయం వుండేట్లు చూడాలన్నారు. తప్పకుండా కో ఆర్డినేషన్ కమిటీ మాదిరిగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము. మల్లారెడ్డి గారు, సి.ఐ, వారు మ్యాన్ హోల్‌లో పడి చనిపోవడం జరిగింది. దీన్ని రోడ్డు ఏక్సిడెంటు కింద లెక్కపెట్టడానికి వీలు లేదు. మ్యాన్ హోల్ లేనందు వల్ల జరిగింది. అది మునిసిపాలిటీ...

ఉ. 8-40

(ఇంటర్షన్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- (ఖైరతాబాద్) మ్యాన్ హోల్ రోడ్డు మీద లేదా?... అది కూడా సర్కిల్ ఇన్‌స్పెక్టరు గారు చనిపోయారు. ఎట్లా...

(ఇంటరప్షన్)

శ్రీ డి.శ్రీనివాస్ :- దయచేసి వినండి. మ్యాన్‌హోల్ లేకపోవడం నార్మల్. పోలీసు వారు చూసే పని కాదు. అయినా కూడా దాని మీద తప్పకుండా అంగీకరిస్తున్నాము ఆ పొరపాటును. వారు సూచించిన మేరకు ఆ డిపార్టుమెంట్‌తో కో ఆర్డినేట్ చేసి రెక్టిపై చేసే ప్రయత్నం చేస్తాము.

శ్రీ బి.బాల్‌రెడ్డి :- అధ్యక్షా, డ్రైవర్లు త్రాగి లారీలను నడుపుతున్నారు...

శ్రీ డి.శ్రీనివాస్ :- ఏక్టు ప్రకారం డ్రైవర్లు త్రాగి నడవడానికి వీలులేదు. అది ఏక్టు ప్రకారం విరుద్ధం. అయినా అటువంటివి వచ్చినప్పుడు దాని మీద కేసులు బుక్ చేయడం జరుగుతుంది. తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి.బాల్‌రెడ్డి :- ఎంత మందిని బుక్ చేశారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నో... మూడు సప్లిమెంటరీస్ అడిగారు.

శ్రీ ఏ.జైపాల్ :- అధ్యక్షా, మరణాలు జరగడానికి ఎక్కువగా హెడ్ ఇంజూరిస్ కారణం. ప్రీవియస్ గవర్నమెంట్ ''హెల్మెట్ టు వీలర్స్'' వారు పెట్టుకోవాలని ఒక పెట్టారు. ఆ నిబంధనను తీసివేశారు. మళ్లీ ఆ నిబంధనను - హెల్మెట్ కంపల్‌సరీ అనే నిబంధనను మీరు వుంచుతారా?

శ్రీ డి.శ్రీనివాస్ :- హెల్మెట్ తీసెయ్యడం హైదరాబాద్ పట్టణానికి పరిమితం అయి వుండేది. ఇక్కడ రిప్రజెంటేషన్స్ రావడం వల్ల చాలామంది దాని వల్ల ఇబ్బంది పడడం వల్ల - వెనుక నుంచి వచ్చే వెహికల్స్ శబ్దం వినకపడక పోవడము, చాలా కంప్లయిట్స్ రావడం వల్ల తీసివేయడం జరిగింది. దాని వల్ల - ఆ తరువాత కూడా చూస్తే 1990లో ఏక్సిడెంట్సు రేటు పెద్దగా పెరిగినట్లు ఏమీ లేదు. కనుక, రిప్రజెంటేషన్స్ రావడం వల్ల దాన్ని తీసివేయడం జరిగింది.

శ్రీ సి.నర్సిరెడ్డి :- అధ్యక్షా, ఈ ఏక్సిడెంట్లు జరుగకుండా నిరోధించే విషయంలో తీసుకున్న చర్యల గురించి చెప్పారు. ట్విన్ సిటీస్‌లో ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వుండే వారికి సంబంధించి ఎంతమంది పైన కేసులు పెట్టారు? హైవేస్ పైన అతివేగంగా వెళ్లే వారిని పట్టుకుని వారిపైన పెట్టిన కేసులు ఎన్ని? ఇవి కాకుండా, రోడ్లు కూడా బాగా లేకపోవడం వల్ల ఏక్సిడెంట్సు జరుగుతున్న విషయం మీకు తెలుసా? తెలిస్తే, ఆ రోడ్లు బాగు చేసి, ఏక్సిడెంట్లను నిరోధించడానికి ఏమీ ఆలోచిస్తున్నారు?

శ్రీ డి.శ్రీనివాస్ :- అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన ప్రకారం ట్విన్ సిటీస్‌లో ఏక్సిడెంట్సు 1988-89లో 3 లక్షల 782 కేసులను బక్ చేయడం జరిగింది. దానిలో 271 ఫాటల్ ఏక్సిడెంట్సు ఏక్సిడెంట్స్, నాన్ ఫాటల్ ఏక్సిడెంట్స్ 965 వున్నాయి. 1990-91లో ఒక లక్షా 48 వేలు కేసులను బుక్ చేయడం జరిగింది.

శ్రీ స.నర్సిరెడ్డి .- ఎంత మందికి శిక్ష పడింది? వట్టి కేసులు పెట్టడమేనా? వుంటే చెప్పండి? లేకుంటె లేదు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వివరాలు వుంటే చెప్పండి?...

శ్రీ డి.శ్రీనివాస్ - అధ్యక్షా, శిక్షపడిన వారి వివరాలు అయితే నా దగ్గిరలేవు. తెప్పించుకుని గౌరవ సభ్యులకు పాస్ ఆన్ చేస్తాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి: అధ్యక్షా, 1988-89, 1989-90లో ఏక్సిడెంట్స్‌ను, కేసెస్‌ను రిజిస్టరు చేశామని మంత్రిగారు చెప్పారు. నేను స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేస్తున్నాను. ఎన్ని ఏక్సిడెంట్స్ అయ్యాయి? రిజిస్టర్డు చేసిన తరువాత కేసులను బుక్ చేయుడం జరిగిందా? జరిగితే, ఎంతమందికి శిక్ష పడింది? ఎంత మందివి లైసెన్సులు క్యాన్సిల్ చేయబడ్డాయి వివరంగా చెప్పాలి.

[illegible] డి. [illegible]నివాస్ :- ఇప్పుడే సమాధానం చెప్పాను.

[illegible] ఎ.మాధవరెడ్డి .- కేసెస్ రిజిస్టరు చేసి ఏమీ లాభం? లైసెన్సులు [illegible] కోర్టుకు పంపించాలి. కేసెస్ రిజిస్టరు చేసి - డ్రైవరు [illegible], శిక్షపడకుండా ఏమీ లాభం రోజూ వంద కేసులు రిజిస్టరు [illegible]. చేసినంత మాత్రాన ఏమీ లాభం లేదు కదా?...

[illegible] డి. [illegible] .- ఆ వివరాలు తెప్పించుకుని ఇస్తాను. ఇంకొకటి, [illegible] కేసులను బుక్ చేసి కోర్టుకు పంపించేవరకే...

[illegible] మాధవరెడ్డి :- ఎన్ని ఛార్జిషీట్లు పంపించారు? రిజిస్టరు చేసినవి [illegible] పంపించినవి ఎన్ని? శిక్ష పడినవి ఎన్ని?...

[illegible] నివాస్ .- అవి తెప్పించుకుని గౌరవ సభ్యులకు పంపిస్తాను

[illegible] రావు (సంథని) :- అధ్యక్షా, రోడ్లు ఏక్సిడెంట్సు ఎందుకు [illegible] అంటే - బక్రీద్ పండుగకు బ్రాహ్మణున్ని పిలిచినట్టు - [illegible] ముస్లింను పిలిచినట్టు చేస్తున్నారు. దీనికి దానికి సంబంధం [illegible] చెప్పితే ఎట్లా?... దానికి ఎవరు ఏమీ చేయలేరు. ఏక్సిడెంటు [illegible] జరుగుతుంది? ఇంతకు ముందు శ్రీ రాజేశ్వరరావు అడిగారు. [illegible] బ్రేకర్స్ లేవు, సిగ్నల్స్ లేకుండా వుండడం. రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ [illegible] లేవు - రోడ్లు అన్ని గోతులు వున్నాయి కనుక. రోడ్లు రిపేరు [illegible] పోతున్నవి ఎక్కడైనా స్పీడ్‌గా పోదామంటే పోలేము. స్పీడ్ బ్రేకర్స్ [illegible] లేదు. దేనికి అయినా సైన్సు వుంటుంది. దాని ప్రకారం ఏమీ [illegible] చేస్తున్నారు. ఏ సైన్సు ప్రకారంగా తీసుకుంటున్నారు? ఎన్ని డెత్స్ [illegible] యాయి? స్కూటరుతో, కార్లతో ఎన్ని అయ్యాయి? హౌ ది సైన్స్ డెవలప్‌డ్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఉన్న చట్టాల ప్రకారం చేస్తారు... చట్టాలు సైన్సు ఆలోచించి చేస్తారు...

శ్రీ డి.శ్రీనివాస్ :- గౌరవ సభ్యులు సూచించిన మేరకు మేము అవి పరిశీలిస్తాము అధ్యక్షా...

(ఇంటరప్షన్)

శ్రీ టి. రాజేశ్వరరావు :- ఆర్అండ్బి మినిష్టరు గారితో హామీ ఇవ్వాలని చెప్పండి?... ఎట్లాసార్...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇవ్వమంటున్నారు. యు లివ్ ఇట్ దేర్... ఐ హావ్ గివెన్యు 4 సప్లిమెంటరీన్...

(ఇంటర్ప్షన్)

శ్రీ డి. శ్రీనివాస్ :- ప్రభుత్వం ఎప్పుడు ఏక్సిడెంట్స్ జరగకుండా చాలా సీరియస్గా వుంటారు. దానిని పబ్లిక్ కాన్ సైన్సు కూడా అవసరం. ప్రభుత్వం తరపున స్పీడ్ బ్రేకర్స్ గురించి ఆర్ అండ్ బి వారికి సూటబుల్ ఇన్స్ట్రక్షన్స్ ఇస్తాము.

శ్రీ పి.సుధీర్కుమార్ (మలక్పేట) :- విజయవాడ హైవేస్ మీద (నెం.7) మరియు నాగార్జునసాగర్ రోడ్డు కూడా వున్నది. రోజూ ఏక్సిడెంట్సు అవుతున్నాయి. లారీ ఏక్సిడెంట్సు ద్వారా రోజు ఒకరు మరణించడం జరుగుతున్నది. అక్కడ కనీసం స్పీడు బ్రేకర్స్ లేవు. ఏమీ లేవు. దాని గురించి, ఏక్సిడెంట్స్ జరగకుండా చూడాలని విన్నవించుకుంటున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ :- గౌరవ సభ్యులు సూచించిన మేరకు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాము.

**ప్రముఖ (వి.ఐ.పి)ల నిమిత్తం ఏ.పి.ఎస్.ఇ.బి.కి అయిన ఖర్చు**

122-

451- సర్వశ్రీ టి.పురుషోత్తమరావు (వరంగల్), జె.జనార్ధన్రెడ్డి (మహబూబ్నగర్), జి.చిన్నారెడ్డి (వనపర్తి), ఎస్.చంద్రశేఖర్ (పాలేరు) :- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గత ఐదు సంవత్సరాలలో అతిధుల, ఇతర వి.ఐ.పిలకు వినోదం కలిగించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి కేటాయించిన మొత్తం ఎంత;

(ఆ) సదరు మొత్తాన్ని ఆ కాలంలో ఏ ఏ అంశాలపై ఖర్చు చేసిన వివరముల గల పట్టికను సభా సమక్షంలో వుంచుతారా

(ఇ) భవిష్యత్తులో సదరు మొత్తాన్ని ఏ ఏ అంశాలపై ఖర్చు చేయవలసిందీ నిర్దేశిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి మార్గదర్శక సూత్రాలను జారీ చేయుటకేదేని ప్రతిపాదన కలదా?

ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖామంత్రి (శ్రీ కె.రోశయ్య):-

(అ) గడచిన అయిదు సంవత్సరాల కాలంలో అతిధులు, ఇతర వి.ఐ.పి.ల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మండలి ప్రత్యేకంగా ఎట్టి మొత్తాన్ని కేటాయించలేదు. పరిపాలన, సాధారణ ఖర్చుల పద్దు క్రింద బోర్డు బడ్జెటు నుంచి ఖర్చు చేయడం జరిగింది.

(ఆ) రవాణా ఛార్జీలు, భోజన, వసతి, అల్పాహారం మొదలైన వాటి ఖర్చుల నిమిత్తం వి.ఐ.పిల కోసం మండలి చేసిన ఖర్చు వివిరాలను సంవత్సరం వారిగా సూచించే సవరణను, 1984-85 నుంచి 1988-89 వరకు చేసి ఖర్చుల వివరాలను కూడా సభ సమక్షంలో వుంచడమయింది.

(ఇ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మండలి, వాణిజ్య పరంగా పని చేయవలసి వుంటుంది. అంతేకాకుండా ఆర్థిక సంస్థలు, కేంద్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు మొదలైన వాటికి చెందిన అధ్యన బృందాలతో సామరస్య పూర్వకమైన సంబంధాలను కలిగి వుండవలసి వుంటుంది. కావున ఈ ఖర్చుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మండలికి ఇప్పటి వరకు మార్గదర్శక సూత్రాలను జారీ చేయలేదు.

సంవత్సరం వారీ ఖర్చును తెలిపే పట్టిక

| వరుస సంఖ్య | సంవత్సరం ఖర్చు |
|---|---|
| 1. 1984-85 | 1,62,470-23 |
| 2. 1985-86 | 99,412-55 |
| 3. 1986-87 | 1,02,832-42 |
| 4. 1987-88 | 1,30,899-70 |
| 5. 1988-89 | 5,35,347-99 |

1988-89 సంవత్సరానికి అయిన ఖర్చును తెలిపే సంక్షిప్తి

| వరుస సంఖ్య కార్యాలయం పేరు | ఖర్చు రూ. |
|---|---|
| 1. చీఫ్ ఇంజనీరు (గ్రామీణ విద్యుదీకరణ) | 14,058-00 |
| 2. చీఫ్ ఇంజనీరు (కొనుగోలు, సామాగ్రి నిర్వహణ) | 2,092-75 |
| 3. ఎస్ఇటి(ఐ) | 1,598-50 |
| 4. బోర్డు సెక్రటేరియట్ | 4,36,839-89 |
| 5. చీఫ్ ఇంజనీరు (ఉత్పాదన) | 11,539-50 |
| 6. ఆర్థిక సలహాదారు అక్కౌంట్లు చీఫ్ కంట్రోలరు | 2,179-50 |
| 7. చీఫ్ ఇంజనీరు (సివిలు) | 4,872-25 |

8. చీఫ్ ఇంజనీరు (పరిశోధన, అభివృద్ధి) 678-00
9. చీఫ్ ఇంజనీరు (టిఎమ్/ఎస్ అండ్ ఎస్ డి) 59,489-60

----------

5,33,347-99

----------

స్టాండింగ్ లింకేజి కమిటీ సమావేశానికి సంబంధించి హోటల్ బంజారాకు చెల్లించిన రూ. 13,589/- ఇందులో చేరి వుంది. భోజన, వసతి ఖర్చుల కోసం బి.పి.ఎం.ఎస్ నెం.930ను చూడగలరు.

రూ. 10,000/-ల మొత్తం కంటే మించిన మొత్తాలను వివిధ హోటళ్ళలో చెల్లించిన రూ. 1,98,206-69/-లు ఇందులో చేరి వుంది.

(విడిగా అనుబంధాన్ని జత పరచడమయింది)

| | రూ. 10,000-00 కంటే ఎక్కువ మొత్తం | రూ. 10,000-00 కంటే తక్కువ మొత్తం | మొత్తం |
|---|---|---|---|
| బోర్డు సెక్రటేరియట్ | 1,98,206-69 | 2,50,142-70 | 4,48,349-39 |
| చీఫ్ ఇంజనీరు | | | |
| గ్రామీణ విద్యుదీకరణ | 13,589-00 | 469-00 | 14,058-00 |
| ఇతర విభాగాలు | - | 70,940-60 | 70,940-60 |
| | 2,11,795-69 | 3,21,551-70 | 5,33,347-99 |

16-9-1988 నుంచి 29-3-1989 వరకు అయిన ఖర్చు వివరాలు:

తేదీ హోటలు పేరు మొత్తంవివరాలు

1. హోటలు బంజారా 25,575-40 భోజన, వసతి, విద్యుచ్ఛక్తి సమీక్షా సమావేశానికి డెలిగేట్లకు భోజనం.

2. 16-9-88 హోటలు క్రిష్ణా ఒబెరాయ్ 47,157-79 ...డిటో...

3. 4-10-88 హోటలు బంజారా 38,367-70 భోజన, వసతి, మండలి వి.ఐ.పి.లకు భోజన ఛార్జీలు

4. 27-3-89 గేట్‌వే హోటలు 10,694-40 విద్యుచ్ఛక్తి, ఆర్థిక సంస్థ డెలిగేట్లకు భోజన, వసతి

5. 29-3-89 హోటల్ క్రిష్ణా ఒబెరాయ్ 23,215-70 ఆసియా అభివృద్ధి బ్యాంకు డెలిగేటు భోజన, వసతి, చార్జీలు

6. 29-8-89 ... డిటో... 14,585-20 ఎస్ఆర్ఇబి సమావేశ డెలిగేట్లకు

భోజన వసతి ఛార్జీలు

7.*29-3-89 గేట్‌వే హోటలు 33,610-50

ఎస్ఆర్ఇబి సమావేశానికి అధికారులకు భోజన, వసతి 1,98,206-69

---

ఉ. 8-50

శ్రీ కె.రోశయ్య :- తమ ద్వారా సభకు మనవి చేస్తున్నాను. నా సమాధానంలో 1988-89 వరకే వచ్చాను. 1989-90 లో రూ.1,62,210 ఖర్చయింది. అది కూడా జత చేసి ఆన్సర్ చదువుకోవాలని కోరుతున్నాను.

డా టి.రాజేశ్వరరావు :- 1984-85లో రు. 1,62,47, 1985-86లో రు. 99,412 అనీ 1986-87లోరు. 1,02,832 అనీ 1987-88లో రు. 1,30,899 అనీ చెప్పారు. 1988-89లో మాత్రం రు. 5,33,347 ఖర్చయింది. కేవలం ఈ ఒక్క సంవత్సరంలోనే ఎందుకు ఇంత ఖర్చయింది? వివరాలేమిటి? ఏ సందర్భాలలో పెట్టారు? దాని ప్రయోజనం వివరిస్తారా?

శ్రీ కె.రోశయ్య :- సమాధానంలో మనవి చేసినట్లుగా ఒక్కొక్క సంవత్సరంలో కొన్ని టీమ్స్ ఎక్కువగా రావడం జరుగుతుంది. అందువల్ల ఆ ఖర్చయింది. ఆ వివరాలకు సంబంధించినంత వరకూ 1988-89లో సదరన్ స్టేట్స్ పవర్ రెవ్యూ మీటింగ్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో నిర్వహించబడినవి. రు. 72 వేల 820 ఖర్చయింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారి సెమీనార్ ఆర్గనైజేషన్‌కు రు. 11 వేలు అయింది. సదరన్ రీజనల్ ఎలక్ట్రిసిటీ మీటింగ్స్ రెండు సార్లు జరిగినవి. రెండింటికి కలిపి రు. 53,200 అయింది. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వారి మిషన్ ఈ రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా రు, 23,200 అయింది. వేరియస్ ట్రెయినింగ్ స్కీమ్స్, ఎంప్లాయిస్ కోసం, న్యూ రిక్రూటీస్ కోసం బోర్డు ఏర్పాటు చేసిన దానికి రు. 60 వేలు ఖర్చయింది. ఎన్.ఎల్.సి ట్యారీ ఫిక్షేషన్‌కి రు. 5,400 అయింది. స్పిన్నింగ్ లింక్ కమిటీ మీటింగ్ - కోల్‌కి సంబంధించి రు. 15 వేలు అయింది. సెమినార్ ఆన్ స్టోర్స్ మేనేజిమెంట్‌కి రు. 20 వేలు ఖర్చయింది. రొటీన్ అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండించర్ - స్నాక్స్ మొదలైన వాటికి, సీనియర్ ఆఫీసర్స్, విజిటర్స్ వచ్చిన సందర్భంగా ఖర్చు అయింది. రు.82,000 అయింది. మొత్తం రు. 3,42,600 అయింది. ఇది కాక, మిగతా బ్యాలెన్స్ రు. 1,90,000 అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండించర్ అయింది. రాష్ట్రానికి వచ్చిన వి.ఐ.పి.లకు పవర్ ప్రాజెక్ట్స్ చూపడానికి గాను, ఈ టీమ్స్‌కు టూర్స్ ఆర్గనైజ్ చేయడానికి గాను ఈ ఖర్చు అయింది.

డా. జి.చిన్నారెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన సమాధానం ప్రకారం

గత 5 సంవత్సరాలలో వి.ఐ.పిలు మరియు ఇతర అతిథులు పైన ఎలక్ట్రిసిటీ బోర్డు ఖర్చు చేసింది. రు. 10,28,902 వుండగా ఒక్క 1988-89లోనే సగానికి పైగా ఖర్చు చేశారు. దీని వల్ల బోర్డుకు అధికంగా వి.ఐ.పి.ల వల్ల లాభం జరిగిందా? ఇది అడిగే ఉద్దేశం ఏమంటే, పేద రైతులు కడుతున్న డబ్బు, ఇక్కడ వచ్చిన జాబితా ప్రకారం, ఎకామ్‌డేషన్ స్టార్స్ హోటల్స్‌లో ఇచ్చారు. బంజారా, కృష్ణాఒబెరాయ్, గేట్‌వే వంటి చోట్ల ఇచ్చారు. సాధారణ హోటల్స్‌లో కూడా ఈ రెవ్యూ మీటింగ్స్, స్టేట్ లెవెల్ డెలిగేట్స్ వచ్చిన సందర్భంగాను ఏర్పాటు చేయవచ్చును. ఇతర దేశాల నుంచి వచ్చిన వారికి స్టార్ హోటల్స్ ఇచ్చినా, ఈ రకంగా అయితే కొంత ఖర్చు తగ్గుతుంది. 1989-90లో రు.1,62,000 అన్నారు. కేవలం 1988-89 ఒక్క సంవత్సరంలోనే రు. 5 లక్షలకు పైగా ఎందుకు ఖర్చయింది? ఈ ఖర్చు తగ్గించే అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య :- వాస్తవానికి 1988-89లో చూస్తే బోర్డుకి వచ్చిన రెవిన్యూ రు.832 కోట్ల 70 లక్షలు. ఇంత పెద్ద యెత్తున కార్యకలాపాలు గల బోర్డుకు కొంత అదనంగా ఖర్చయింది. 1988-89లో ఎ.డి.బి. వారితో ముద్దనూరు ప్రాజెక్టును ఫైనలైజ్ చేసే సందర్భంలో,వారు రావడం, ఒకటి రెండు సార్లు వారిని తీసుకు వెళ్లడానికి అదనంగా ఖర్చయింది. నేను కూడా అంగీకరిస్తాను. అన్ని సంవత్సరాలలో కంటే 1988-89లోనే కొంత ఎక్కువ వున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటి వరకూ మార్గదర్శక సూత్రాలు లేవు. కాని బోర్డుకి తప్పకుండా చెబుతాను. ప్రజల సొమ్ము కనుక జాగ్రత్తగా ఖర్చు చేసి, తప్పనిసరిగా జాగ్రత్త వహించాలని మనవి చేస్తాను. మరొక విషయం. సాధారణ హోటల్స్‌లో వుంచడం అంటే కొంత కష్టమైన మాట. దయచేసి ఇన్‌సిస్ట్ చేయవద్దు.

శ్రీ డి.రాజగోపాల్ :- (ఆచంట) మంత్రిగారు చెబుతూ వి.ఐ.పి.లకు సంబంధించి ఎలక్ట్రిసిటీ బోర్డు ఖర్చు చేసిన వివరాలు చెప్పారు. వి.ఐ.పి.లకు డిన్నర్స్ ఇవ్వవద్దని చెప్పడం లేదు కానీ ఈ ఎమౌంట్ లిమిట్ దాటకుండా వుండేందుకు ప్రపోజల్స్ చేస్తారా? అట్లా చేస్తే, దేనిని బేస్ చేసుకుని చేస్తారు? చెప్పాలి.

శ్రీ కె.రోశయ్య :- ఉదాహరణకు చెప్పాలంటే, ఈ సంవత్సరం వుంది. నెంబర్ ఆఫ్ ప్రాజెక్ట్‌ని కంటెంప్లేట్ చేస్తున్నాము. వాటిని డిఫరెంట్ ఏజెన్సీల ముందుకు తీసుకువెళ్లి, వారి ముందు వివరాలుంచి, వారి సహాయం పొందడం కోసం కొంత అధికంగా వ్యయం అవుతుంది. సభకు స్పష్టంగా హామీ ఇస్తున్నాను. లిబరల్‌గా, ఎక్స్‌సివ్‌గా వుండకండి. తగిన జాగ్రత్త తీసుకోవాలి

అని బోర్డుకు తప్పకుండా నేను చెబుతాను.

శ్రీ పి.నరసింహారెడ్డి :- (జహీరాబాద్) ఇన్ని లక్షల రూపాయిలు కేవలం కొంతమంది అధికారులు వారి డిస్కషన్ పైన ఖర్చు చేస్తే ఎట్లా? ఒక ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే రు. 1200 రైతుల నుంచి వసూలు చేసి, రిపేర్ చేసి పంపుతారు. దీనిని ఆపుతారా? ఒక వైపు అనవసరంగా ఖర్చు చేసి, మరొక వైపు రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. రిపైర్స్ కోసం వసూలు చేసే దానిని ఆపుతారా?

ఉ.9.00

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ఇది సెపరేట్ క్వశ్చన్. అధికారుల ప్రమేయంతో కాదు. ఈ రు, 5,33,347/-లలో కూడా రు, 4,36,839.80 బోర్డు లెవెల్‌లో ఖర్చయింది. ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మన్ కానీ మెంబర్స్ కానీ వారి ఆధ్వర్యంలో జరిగింది. సి.ఇ.ల స్థాయిలో జరిగినవి చాలా చిన్న ఖర్చులు మాత్రమే. గ్రామీణ విద్యుదీకరణ చీఫ్ ఇంజనీర్ రు. 14 వేలు ఖర్చు చేశారు. పర్చేజస్ అండ్ స్టోర్స్ చీఫ్ ఇంజనీర్ రు. 2,092 ఖర్చు చేశారు.

శ్రీ పి.నరసింహారెడ్డి :- ట్రాన్స్‌ఫార్మర్స్ చెడిపోతే బాగు చేయడానికి రు. 1200 చొప్పున రైతుల నుంచి వసూలు చేసి, ఆ డబ్బు తీసుకుని సీరియల్‌లో పెట్టకుండా, తరువాత రోజు వచ్చి, మరొక ట్రాన్స్‌ఫార్మర్ పెట్టి పెడతారు. అది కూడా మూడు రోజులలో కాలిపోతుంది. మళ్లీ రైతు రు.1200 కట్టాలి. సెపరేట్ క్వశ్చన్ అయినా, రాష్ట్రం మొత్తంగా సమస్యగానే వుంది. దీనిని ఆపుతారా?

శ్రీ కె. రోశయ్య :- వారు చెప్పింది ఎంతయినా కానీ లీగల్‌గా కరెక్ట్ చేసే పద్ధతి కాదు. రైతులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా, అవి తీసుకురావాలి. ఇవి తీసుకురావాలి అని వసూలు చేస్తున్నారేమో? స్పెసిఫిక్‌గా వుంటే తప్పకుండా చెప్పడానికి వీలుంటుంది. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోవడానికి కారణం ఓవర్‌లోడ్. దానికి తోడు అనాథరైజ్‌గా కొన్ని చోట్ల కరెంటు వాడడం, ఓవర్‌లోడ్ అయి కాలి పోవడం జరుగుతుంది. ఫ్రీక్వెంట్‌గా కాలిపోతుంటాయి. నేను ఈ విషయంలో బోర్డుకు చెబుతాను. ఈ రకంగా ఇల్లీగల్‌గా కరెక్ట్ చేస్తున్నారు. దానిని నివారించాలని సలహా ఇస్తాను.

## వాహనాముల నుండి వచ్చు పొగ వలన కలుగు కాలుష్యము

123 -

1515 -శ్రీ టి.జీవన్‌రెడ్డి (జగిత్యాల) :- ముఖ్యమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రోడ్డు రవాణా సంస్థ బస్సులతోసహా భారీ వాహనములు నుంచి

వచ్చు పొగ వలన వాయి కాలుష్యము జరుగుచున్నాదా?

(ఆ) అయినచో, దానిని నివారించుటకు ప్రభుత్వము తీసుకొన్న చర్యలేవి?

సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్.వెంకట హరిరామ జోగయ్య)

అవునుండి. భారీ వాహనాలు వదిలే పొగ వాయు కాలుష్యానికిగల కారణాలలో ఒకటి.

(ఆ) మోటారు వాహనాల వల్ల కాలుష్యాన్ని అరికట్టేందుకు కేంద్ర మోటారు వాహనాల నియామావళి (3) నుంచి అమలులోకి వచ్చింది. రోడ్డు రవాణా అధికార వర్గాల వారు ఈ నియమావళిని అమలు పరచడం ఇది వరకే ప్రారంభించినారు.

శ్రీ సి.హెచ్. వెంకట హరిరామజోగయ్య :- అధ్యక్షా, అదనంగా కూడా వివరాలు ఇస్తాను. ఈ మోటారు వెహికల్స్ యాక్ట్‌కి 1989లో కొన్ని సవరణలు చేశారు. దీనిలో రూల్ 115, 116 ప్రకారం పొల్యూషన్ అరికట్టడానికి రూల్స్ సవరణ చేశారు. ఆ ప్రకారం హెవీ వెహికల్స్ కానీ మైనర్ వెహికల్స్ కానీ 2, 3 వీలర్స్ వెహికల్స్ కానీ నడుస్తున్నప్పటికీ లేదా మామూలుగా వున్నా పొగ కాలుష్యం ఎంత వుండాలనే కొన్ని నార్మ్స్ ఫిక్స్ చేశారు, నార్మ్స్ దాటి వెహికల్స్ నడుస్తుంటే వాటిక పీనలైజ్ చేసే ప్రొవిజన్ కల్పించారు. దాని ప్రకారం రు. 1000 నుంచి రు. 3,000 వరకు పెనాల్టీ వేసే అవకాశం వుంది. 1.3.90 నుంచి ఈ రూల్స్ అమలులోకి వచ్చాయి. వచ్చిన తరువాత స్పెషల్ కాంపైన్ డిపార్ట్‌మెంట్ వారు తీసుకుని, మోటార్ వెహికల్స్ చెక్ చెయ్యడం ద్వారా సుమారు 4,078 కేసులను పెట్టడం జరిగింది. రు. 2 లక్షల 46 వేలు పెనాల్టీ క్రింద వసూలు చేయడం జరిగింది.

**ఎక్‌సాల్ కిస్తుపై చెరువు గర్భపు భూములను వ్యవసాయ కార్మికులకిచ్చుట**

124-

2266 - సర్వశ్రీ ఎన్.రాఘవరెడ్డి (నక్రికల్):- పి.రామయ్య, నిడుమోలు ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చెరువు గర్భపు భూములను (షికం) వ్యవసాయ కార్మికులకు ఎక్‌సాల్ కిస్తుపై ఇచ్చే ప్రతిపాదన ఏదైనా కలదా:

(ఆ) అయినచో, ఎప్పుడు?

రెవిన్యూ మంత్రి (డా. పి.జగన్‌మోహన్‌రావు) :-

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, తెలంగాణా జిల్లాల్లో చాలా కుంటలు, చెరువులు వుంటాయి. వాటిలో నెల, పదిహేను రోజుల నీరు వచ్చి వుంటుంది. వీటిలో నీరు ఎప్పుడూ వుండదు. కనుక తాత్కాలికంగా రైతులు ఏక్సాల్ మీద పైరు వేసుకోవడం నిజాం కాలం నుంచి వస్తోంది. అటువంటిది తెలుగుదేశం పార్టీ వారు వుండగా ఈ ట్యాంక్ బెడ్స్ క్రింద ఎవరూ చెయ్యడానికి వీలు లేదని నిషేదించారు. ఇదివరకు కాంగ్రెస్ కాలంలో కూడా కొంతకాలం వుండేది. ఎంతోమంది చేసుకుంటున్నారు. అధికారుల దయ వున్నచోట మాట్లాడారు. వారికి కోపం వస్తే పైర్లు ధ్వంసం చేస్తా. ఏక్సాల్ మీద ఇచ్చే పద్ధతి వుందా అంటే లేదన్నారు. చెరువు కట్టలు తెగిపోయినవి వున్నాయి. వాటిని కూడా రికార్డులో ట్యాంక్ బెడ్స్ అని వ్రాసి వుంది. రికార్డులో తెలంగాణాలో శికం భూములని అంటారు. అట్లావుంది. వాటిని కూడా ఇవ్వకుండా ఆపుతున్నారు. అటువంటివైనా ఏక్సాల్‌కు ఇస్తారా? ఇప్పటికయినా ప్రభుత్వం పునరాలోచన చేస్తుందా?

డా. పి. జగన్‌మోహన్‌రావు :- గతంలో కొందరికి ఇచ్చాము. తరువాత చాలా మంది వ్రాశారు. ఈ డ్రాట్ కండిషన్స్‌లో బీద ప్రజలకు చాలా ఉపయోగ పడుతుందని చెప్పారు. దాని మీద కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రెవిన్యూ వారి ఉద్దేశాలను అడగడం జరిగింది. వారు కేటగారికర్‌గా పనికి రాదని అంటూ కొన్ని గ్రామాలు చెప్పారు. ఎక్కువగా డ్రాట్ కండిషన్స్ వస్తున్నాయి కనుక ఈ ట్యాంక్ బెడ్స్ వుండడం చాలా ఉపయోగం అని చెప్పారు. మాన్‌సూన్ వల్ల వచ్చే వర్షాల వల్ల నీరు ఈ ట్యాంకులలోనిలువ చేసుకుంటే, ఆ నీరు రాబోయే రెండు, మూడు నెలల వరకు త్రాగే నీరుగా ఉపయోగపడుతుందనీ, క్రింద గల ట్యాంకులకు, చిన్న చిన్న బావులకు రీ ఛార్జ్ అవుతుందని, గ్రౌండ్ వాటర్ పొటెన్షియల్ జరుగుతుందని చెప్పడం జరిగింది. ఆ నీరు కుంటలలో వుండడం వల్ల పశువులకు, మనుషులకు ఉపయోగం. స్నానాలకు, మంచినీరుకు కూడా ఉపయోగిస్తారు. ఈ ట్యాంకులు చాలా అవసరం. ఈకలాజికల్ బ్యాలెన్స్, ఎన్విరాన్‌మెంట్ బ్యాలెన్స్‌కి చాలా అవసరం. ఇవి వుండాలి. ఏక్సాల్ లీజుకు ఇస్తే, వ్యవసాయం చెయ్యడం వల్ల సిల్టింగ్ వచ్చి, మొత్తం ట్యాంక్స్ ఫిలప్ అయి, స్టోరేజ్ కెపాసిటీ పోతుందని చెప్పడం జరిగింది. సిల్టింగ్ వల్ల ట్యాంక్స్ పాడయి, క్రింద గల ఆయకట్టుదారులకు నీటి సరఫరా కావడం లేదు. ఏక్సాల్ పద్ధతి మీద సిల్టేషన్ ఎక్కువగా వుంటుంది కనుక ఇవ్వరాదని జి.ఓ, పాస్ చేశాము. జి.ఓ.ఎం.ఎస్. నెం. 157, రెవిన్యూ, 132.87 ప్రకారం సి.ఎల్.ఆర్...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మార్చే పద్ధతి వుందా? నిరుపయోగంగావున్న

వాటి గురించి ఆలోచిస్తారా అంటున్నారు.

డా. పి.జగన్‌మోహన్‌రావు :- మార్చే పద్ధతి లేదు. ఉపయోగపడకుండా వున్న వాటిని అంటే అటువంటివి మా దృష్టికి రాలేదు. వస్తే పరిశీలిస్తాము.

శ్రీ పి.రామయ్య :- రెండు పాయింట్స్ వున్నాయి. నిరుపయోగంగా వున్న చెరువులు ఒకటి. ఎఫ్.టి.ఎల్‌కి మించి ఫుల్ ట్యాంక్ లెవెల్‌కి మించి వుంటే, నిరుపయోగంగా వుంటుంది. దాని విషయమన్నా ఆలోచిస్తారా? ఎఫ్.టి.ఎల్‌కి మించి వుంటే వాటిని గురించి ఆలోచించడానికి అభ్యంతరం ఏమిటి? అదేం లేకుండా ఏక్‌సాల్ ఇవ్వము, పరిసరాలలో వుంటే తరిమేస్తాము అంటే ఎట్లా? ఎఫ్.టి.ఎల్‌కి మించి వుంటే ఇవ్వడానికి అభ్యంతరం వుండరాదు. ఇప్పుడున్న వారిని లేవగొట్టరాదు.

డా. పి.జగన్‌మోహనరావు :- ముందే చెప్పాను. బఫర్ జోన్స్ చాలా ముఖ్యము. వీటి వల్ల సిల్టింగ్ తగ్గుతుంది. వ్యవసాయాని ఇస్తే, సాయిల్ లూజ్ అయి, సిల్టింగ్ వస్తుంది. వర్షాలు పడినప్పుడు, సాయిల్ లూజ్ అయి సిల్టింగ్ వస్తుంది. అందువల్లనే చేశాము. వున్న వాటిని కూడా తీసివేయాలని సి.ఎల్.ఆర్ అభిప్రాయ పడ్డారు. వాటిని కన్సిడేర్ చేసే పద్ధతి లేదు.

శ్రీ ఎ.మాధవరెడ్డి :- కుంటలలో, చెరువులలో గల శికం భూములు విషయం రాఘవరెడ్డిగారు చెప్పారు. ఏక్‌సాల్‌కి ఇవ్వవచ్చని అన్నారు. వాస్తవంగా అట్టడుగున గల సన్నకారు రైతులకు ఇచ్చేందుకు అవకాశం వుంది. ఇప్పుడయినా ప్రభుత్వం ఆలోచిస్తుందా? కొందరు రెవిన్యూ అధికారులు, భూస్వాములతో కుమ్మక్కు అయి, శికం భూములలోకూడా పట్టా సర్టిఫికేట్స్ ఇచ్చారు. అట్లా చెయ్యడానికి వీలు లేదు. నల్గొండ జిల్లాలో నారాయణపూర్ మండలంలో పట్టాలు భూస్వాములకు ఇచ్చారు. ఇటువంటివి ప్రభుత్వ దృష్టికి వచ్చాయా? వస్తే వెంటనే క్యాన్సిల్ చేయడానికి పూనుకుంటారా?

డా. పి.జగన్‌మోహనరావు :- మా దృష్టికి రాలేదు. వస్తే తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ ఎ.మాధవరెడ్డి, నల్గొండ :- నారాయణపూర్ మండలంలో ఇచ్చారు. ఇటువంటివి వుంటే తగిన చర్య తీసుకుంటామని చెప్పమనండి. శికం భూములలో ఇవ్వడానికి వీలు లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- తీసుకుంటామని చెప్పారు.

ఉ. 9.10

శ్రీ బి.బాల్‌రెడ్డి :- ఇప్పుడు వేల ఎకరాల భూమితో వున్న నెహ్రూ జూలాజికల్ పార్క్ ప్రక్కనే మిరాలం ట్యాంక్ వున్నది. ఆ ట్యాంక్ సిక్కంలోకి ప్రజలు వచ్చి అక్రమంగా ఇండ్లు కట్టుకొంటూ వర్షాకాలం వచ్చినప్పుడు ఆ

ట్యాంక్‌కు గండి కొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. అలా గండి కొడితే అక్కడున్న జంతు ప్రదర్శనశాల మనకు కనిపించకుండా పోతుంది. కాబట్టి ఆ ట్యాంక్‌ను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

డా. పి.జగన్మోహనరావు :- అది ప్రభుత్వ దృష్టికి రాలేదు.

శ్రీ బి.బాల్‌రెడ్డి :- జంతు ప్రదర్శనశాల కనిపించకుండా పోతున్నది. హైదరాబాద్ సిటీ కొట్టుకునిపోతున్నది. కాబట్టి అలాంటి వాళ్లపైన ప్రభుత్వం ఏమీ చర్య తీసుకుంటున్నది?

డాక్టర్ పి.జగన్మోహనరావు :- మా దృష్టికి ఇప్పుడు వచ్చింది కాబట్టి పరిశీలిస్తాము.

శ్రీ బి.వెంకటేశ్వరరావు (మధిర) :- మంత్రిగారు చాలా దయతో ఉదారమైన సమాధానం చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో నీరు లేని చోట్ల ఈ సర్క్యులేషన్ ట్యాంక్స్‌ను ఏర్పాటు చేస్తే గ్రామాలలో నీరు వస్తుందన్నారు. అలాంటిది ఎక్కడయినా ఒక్క ఉదాహరణ వుంటే దయచేసి చెప్పండి? మంత్రిగారు ఏదో జి.ఓ. రిలీజ్ చేశాము కాబట్టి మేము ఇవ్వమనే వైఖరి సరైనది కాదు. ఈ రకంగా నిరుపయోగంగా వున్న ట్యాంక్స్ ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో, నెల్లూరు జిల్లాలో కూడా ఇలాంటి చెరువులు వున్నాయి. ఏ రకంగా ఉపయోగపడని ఈ చెరువులలో దాదాపు నింపుకోవడానికి కూడా నీరు లేదు. పోచంపాడు కాలువ, కృష్ణా కాలువ రాదు. పరిస్థితి దారుణంగా వున్న చోట భూస్వాములు ఆక్రమించుకోడానికి, రెవిన్యూ అధికారులు వాళ్లకు పావులుగా ఉపయోగపడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలకు కొంత అయినా నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే నిరుపయోగంగా వున్న ఇలాంటి ట్యాంక్స్ విషయం ఏమయినా పరిశీలిస్తారా?

డా. పి.జగన్మోహనరావు :- అధ్యక్షా, జి.ఓ.ను చదివి వినిపించాను. వారు చెప్పినట్లు చాలా సంవత్సరాలుగా నిరుపయోగంగా వున్న ట్యాంక్స్ విషయం పరిశీలిస్తాము.

## సచివాలయ నగర్‌లో 50 పడకల ఆసుపత్రి

125 -

1872 - శ్రీ పి.సుధీర్‌కుమార్ :- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వనస్థలిపురం వద్ద గల ఎన్.జి.ఓ.ల సచివాలయ నగరం మరియు చుట్టు పట్ల గల కాలనీలలో సుమారు ఆరు వేల ప్రభుత్వ ఉద్యోగుల

కుటుంబాలు నివసిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ ప్రాంతంలో 10 పడకల వసతి గల చికిత్సాలయము తప్ప ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లేని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ ప్రాంతంలో 50 పడకల జనరల్ ఆసుపత్రిని నిర్మించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలను తీసుకుంటుందా?

ముఖ్యమంత్రి తరపున రోడ్లు, భవనాల శాఖ మంత్రి :- శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి

(అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) సదరుప్రాంతంలో 50 పడకల సౌకర్యంతో జనరలు ఆసుపత్రిని నిర్మించడానికి అలాంటి ప్రతిపాదన ఏదీలేదు.

శ్రీ పి.సుధీర్‌కుమార్ :- అధ్యక్షా, సుమారు ఆరు వేల కుటుంబాలు వుండే సచివాలయనగర్ చుట్టుప్రక్కల 24 కాలనిలు వున్నాయి. ఈ 24 కాలనీలలో మొత్తం 60 వేల జనాభా వున్నది. ఈ సచివాలయనగర్‌లో అంతా ప్రభుత్వోద్యోగులే వున్నారు. వారు ప్రభుత్వానికి వెన్నెముక లాంటి వారు. ఇలాంటి వారు నివసిస్తున్న చోట ఒక హాస్పటల్ అయినా లేదు. వున్న 10 పడకల హాస్పిటల్ టిన్ షెడ్‌లతో వున్నది. ఆర్.సి.సి. రూఫ్ అనే మాట కూడా లేదు. డాక్టర్లు మాత్రం 8 గంటలే పని చేస్తున్నారు. కనీసం 24 గంటలు పని చేసే సౌకర్యం కల్పించాలి. అదే విధంగా ఈ హాస్పిటల్ బడ్జెట్ సంవత్సరానికి 5 వేల రూపాయలే వున్నది. ఇందులో ఏవయినా చిన్న, చిన్న ఆపరేషన్స్ చేయడానికి ఎలాంటి సౌకర్యం లేదు. మందులు స్టోరేజ్ చేసుకోడానికి ఫ్రిజ్ కూడా లేదు కాబట్టి మంత్రిగారు ఈ విషయాలన్నీ పరిశీలించి తగు చర్యలు తీసుకొంటారని ఆశిస్తున్నాను.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి :- అధ్యక్షా, వారు అక్కడ చాలా ఎక్కువ జనాబా వున్నదనే విషయాన్ని చెబుతున్నారు. కానీ ఈ కాలనీస్‌కు కేవలం ౧౦, 15 కిలోమీటర్ల దూరంలో 100 పడకలు, 150 పడకలు, 1600 పడకలు కలిగిన మలక్‌పేట హాస్పటిల్, సుల్తాన్ బజార్ హాస్పిటల్, ఉస్మానియా హాస్పిటల్ వున్నాయి. ఆ హాస్పిటల్స్‌లో ఎమర్జెన్సీ కేసులు అటెండ్ కావడానికి తగిన సౌకర్యాలు వున్నాయి. అంబులెన్స్ సౌకర్యం కూడా కలదు. అక్కడ హాస్పిటల్‌కు రూఫ్ విషయంలో మా దృష్టికి తెచ్చారు. దాని విషయంలో వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి :- అధ్యక్షా, అక్కడి హాస్పిటల్‌కు ఆర్.సి.సి. రూఫ్ వున్నదా, లేదా అనే విషయం కూడా మంత్రిగారికి తెలిసినట్లు లేదు. ఆ

సంగతి తెలుసుకొని మంత్రిగారు చెబితే బాగుంటుంది. హాస్పిటల్‌లో ఎంత మంది డాక్టర్స్ వున్నారు, ఎన్ని గంటలు పని చేస్తున్నారు, ఎంత మంది రోగులు అనేది ఏమయినా రిజిస్టర్‌లో నోట్ అయి వున్నదా? మంత్రిగారు సుల్తాన్‌బజార్, మలక్‌పేట, ఉస్మానియా హాస్పిటల్స్‌లో ఉదాహరణ ఇస్తున్నారు, ఇప్పుడు జనాభా పెరిగిపోయింది. అవి ఎప్పుడో నైజాం కాలంలో కట్టిన హాస్పిటల్స్, ఇప్పుడు ఏమయినా కొత్త హాస్పిటల్స్ కట్టే ప్రతిపాదన ఏమయినా వున్నదా? పటాన్‌చెరువు నుంచి రామచంద్రాపురం, కూకట్‌పల్లి, ఖైరతాబాద్ ఈ మధ్యలో ఒక్క గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కూడా లేదు. అప్పటి ప్రభుత్వం టి.బి. హాస్పిటల్‌ను నిర్మిస్తామని వాగ్దానం చేసింది. అలాంటి ప్రతిపాదన ఏమయినా వున్నదా?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి :- అధ్యక్షా, అక్కడ ఇద్దరు డాక్టర్స్ వున్నారు. వారు సక్రమంగా టైమింగ్స్ ప్రకారం పని చేస్తున్నారు. ఏవయినా పెద్ద కేసులు వుంటే 10, 12 కిలమీటర్ల దూరంలో వున్న ఈ హాస్పిటల్స్‌కు ఫోన్ చేస్తే ఆంబులెన్స్ వెళ్లి వారిని తీసుకొని వస్తుంది. అందుచేత ఈ మూడు హాస్పిటల్స్‌లో ఎలాంటి సౌకర్యాలు కావలసి వచ్చినా వున్నాయి. ఇక క్రొత్త హాస్పిటల్స్ విషయాన్ని పరిశీలిస్తాము.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి :- ఇంతకు ముందు కూడా అడగడం జరిగింది. ఇప్పుడు కూడా ఏదయినా ప్రతిపాదన చేస్తారా అంటే అదే మాట చెబితే ఎలా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ప్రతిపాదన లేదు, పరిశీలిస్తామన్నారు.

శ్రీ ఎం.రఘుమారెడ్డి, (నల్గొండ) :- అధ్యక్షా, వనస్థలిపురంలో సచివాలయ నగర్‌లో 1986వ సంవత్సరంలో అప్పుడు నేను ఎం.పి.గా వున్నప్పుడు 10 పడకల హాస్పిటల్ శాంక్షన్ చేయించడం జరిగింది. సరే ప్రభుత్వాలు మారినా, ప్రభుత్వం అనేది ఒక కంటిన్యుటి అని అందరికి తెలుసు. మంత్రిగారు అక్కడకు వచ్చినప్పుడు మేమందరం అప్పుడు స్థానికంగా రిప్రజెంట్ చేసినప్పుడు దీనిని 30 పడకల హాస్పిటల్‌గా చేస్తామని ఆ రోజు హామీ ఇవ్వడం జరిగింది. నేను ఎం.పి.గా వున్నప్పుడు 1989వ సంవత్సరం వరకు చాలాసార్లు దీనిని ప్రయత్నం చేయడం జరిగింది. అప్పటి ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. కానీ ఇప్పుడు దివాకర్‌రెడ్డిగారు ఎంతో తప్పుదోవ పట్టించే జవాబు ఇచ్చారు. మలక్‌పేటలో ఒక హాస్పిటల్ వున్నదన్నారు. బహుశ వారి దగ్గర జనాభా లెక్కలు వున్నాయో, లేదో? ఓల్డ్ మలక్‌పేటలో ఒక పోలీసు హాస్పిటల్ వున్నది. ఆ ప్రాంతంలో ఇప్పుడు జనాభా ఎంత పెరిగిందో కనీసం వారికి ఒక ఐడియా వున్నట్లు లేదు. అలాగే సుల్తాన్‌బజార్ హాస్పిటల్ విషయం నేను చెప్పవలసిన అవసరం లేదు. గతంలో కూడా మేము చెప్పాము. మలక్‌పేట

హాస్పటల్ నేషనల్ హైవే మీద వున్నది. చాలా రోడ్ యాక్సిడెంట్స్ జరుగుతూ వున్నాయి. విజయవాడ రూట్‌లో వనస్థలిపురం, ఎల్.బి.నగర్, దిల్‌షుక్‌నగర్, సైదాబాద్ ఇవన్నీ పెరిగిపోయినాయి కాబట్టి ఈ మలక్‌పేట హాస్పటల్‌ను గాంధీ, ఉస్మానియా జనరల్ హాస్పిటల్స్ మాదిరిగా చేయడానికి ప్రతిపాదన చేయమని చెప్పాము. మరి ఆ విషయం మంత్రిగారికి తెలుసా? ఒక్క సచివాలయనగర్‌లో 30 పడకల హాస్పిటల్ కాదు. ఇప్పుడు ఈ మూసీ నది బ్రిడ్జిఅవతల జనాభా పెరిగిపోయింది. అసలు మూసినది దాటి పట్టణం రావాలంటే బ్రిడ్జి లేక ప్రజలకు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోజుకు కొన్ని వందల, వేల యాక్సిడెంట్‌లు జరిగి ప్రజలు ఉస్మానియా హాస్పిటల్‌కు రావలసిన పరిస్థితి వున్నది. దీనిని అవాయిడ్ చేయడానికి ప్రభుత్వం ఆ ప్రాంతంలో ఒక జనరల్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడానికి ఇది వరకు వున్న ప్రతిపాదనలను పరిశీలిస్తుందా?

ఉ.9.20

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా చిన్న చిన్న హాస్పిటల్స్‌ను అన్ని సెకండరీ లెవెల్ హాస్పిటల్స్‌గా, యింకా కొంత పెద్ద హాస్పిటల్స్‌గా తీర్చిదిద్దాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. ఆ ఉద్దేశముతోనే 270 కోట్ల ప్రాజెక్టును ఒకటి తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అది అక్కడ పరిశీలనలలో వుంది. మలక్‌పేట, మూసీ నదికి అవతల జనరల్ హాస్పిటల్ ఒకటి పెట్టాలని వారు చెబుతున్నారు. దానిని కూడా పరిశీలించడం జరుగుతుందని తమ ద్వారా మనవి చేయడం జరుగుతోంది.

శ్రీ ఎం.రఘుమారెడ్డి :– వనస్థలిపురంలో 30 పడకల ఆసుపత్రి ప్రతిపాదన వుంది. దాని విషయం చెప్పలేదు.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :– నేను అదే చెప్పాను. సెకండరీ లెవల్ హాస్పిటల్స్ అంటే చిన్న వాటిని పెద్దగా చేయడానికి – 30 బెడెడ్, 40 బెడెడ్ హాస్పిటల్స్‌గా చేయడానికి -- వున్నటువంటి ప్రతిపాదన:

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– నిజాం టైములో అప్పుడు 5 లక్షల జనాభా వున్నప్పుడు ఉస్మానియా హాస్పిటల్, సుల్తాన్‌బజార్ హాస్పిటల్ కట్టించడం జరిగింది. ఇప్పుడు జంట నగరాలలో 36 లక్షల జనాభా వుంది. కొత్త హాస్పిటల్ నిర్మిస్తారా అంటే నిర్మించరు. వనస్థలిపురంలో రూఫ్ లేని హాస్పిటల్ టిన్‌షెడ్‌లో వుందంటే, అక్కడి నుంచి మలక్‌పేట రావాలంటే 23, 24 కిలోమీటర్లు వుంటుంది. ఇటు పటన్‌చెరువు నుండి గాంధీ హాస్పిటల్ రావాలి. నేను మంత్రిగారికి మనవి చేసేది – కొత్తగా హాస్పిటల్ కట్టాలని యింతకు ముందు ప్రతిపాదన వుండెను. అధికారులను కనుగొని చెప్పమనండి. టి.బి. హాస్పిటల్ దగ్గర కావలసినంత స్థలం వుంది. అక్కడ ఏదో క్యాన్సర్ హాస్పిటల్

ప్రైవేటు ట్రస్టుకు యివ్వాలనే వుద్దేశము వుండినది. తరువాత అటువంటిది క్యాన్సిల్ చేయడం జరిగింది. దానికి ఏదైనా నిర్ణయం తీసుకుంటారా లేదా?

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- వారు చెప్పినట్లుగా యీ హాస్పిటల్స్ గతంలో కట్టినటువంటివే, అయిదారు లక్షల జనాభా వున్న రోజుల్లో కట్టినటువంటివే. కాదనడం లేదు. కాని పడకల సంఖ్య ఎంత పెరిగిందనేది ఆలోచించాలి. అవసరాలకు తగినట్లుగా పడకల సంఖ్య కూడా పెరిగింది. వాస్తవంగా యీ పడకలు సరిపోతున్నాయా అంటే యీ మహాపట్టణానికి సరిపోవడం లేదు. కొత్త హాస్పిటల్‌ను కట్టాలని వారు చెబుతున్నారు. అది తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ పి.సుధీర్‌కుమార్ :- ముఖ్యంగా అక్కడ ప్రభుత్వ ఉద్యోగులు వున్నారు. వారి సమస్యలు చెప్పినప్పటికీ కూడా, మంత్రిగారు పరిశీలిస్తాం లేకపోతే ప్రతిపాదన రాలేదని చెప్పడం చాలా శోచనీయం. మంత్రిగారు ఒక విషయం చెప్పారు. 16 కిలోమీటర్లు అంటే ఎల్.బి.నగర్ నుంచి ఉస్మానియా వచ్చేవరకు ఆ రోగి చనిపోతాడు. మంత్రిగారు యింకొక మాట కూడా చెప్పారు. అంబులెన్స్‌కు ఫోన్ చేస్తే వస్తుందని ఆ అంబులెన్స్ ఎక్కడ వుంటుందనేది ఒక ప్రశ్న. ఆ ఫోన్ నెంబరు ఏమిటో సభకు తెలియచేస్తే బాగుంటుంది. మేము కూడా అక్కడే వుంటాము. మాకు కూడా తెలియదు. ఎక్కడ ఫోన్ చేసి ఏ అంబులెన్స్‌ను పిలుచుకోవాలో అది కూడా చెబితే బాగుంటుంది.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- నాదగ్గర ఫోన్ నెంబర్ లేదు. వారికి అది కావాలన్నారు, 5 నిమిషాల్లో ఆ ఫోను నెంబరు యిస్తాను.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి :- ఆ ఫోను బిల్లు కట్టారో లేదో, అది వుందో డిస్‌కనక్ట్ అయిందో చెప్పమనండి.

## వికారాబాద్ వద్ద ఓవర్ బ్రిడ్జి

126-

2339 - సర్వశ్రీ పి.ఇంద్రారెడ్డి (చేవెళ్ల), ఎ.చంద్రశేఖర్ (వికారాబాద్), జి.ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు); - రోడ్లు భవనముల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం నిమిత్తం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రూ. 1.25 లక్షల మొత్తాన్ని 1986 సం॥ రంలో మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయినచో, అది ప్రస్తుతమే దశలో వున్నది, ఆ ఓవర్ బ్రిడ్జిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి) :-

(అ) వికారాబాద్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 63.08 లక్షల అంచనాకు గాను ప్రభుత్వం పరిపాలనాత్మక మంజూరును యిచ్చింది.

ఆ రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అయ్యే వాస్తవ వ్యయంతో 50 శాతానికి అదనంగా బ్రిడ్జి కలుపు రోడ్ల కయ్యే ఖర్చులో 50 శాతాన్ని రైల్వేవారు భరిస్తారు.

(ఆ) పని చురుకుగా సాగుతున్నది. అది 1990 నాటికి పూర్తి కావచ్చు. అని ఇక్కడ వుంది అది 91 మార్చి నాటికి పూర్తి కావచ్చు.

శ్రీ పి.ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, వికారాబాద్ ఓవర్ బ్రిడ్జి ఎంతో ప్రజా ప్రాముఖ్యాన్ని సంతరించుకొని వుంది. రంగారెడ్డి, మెదక్ జిల్లాలలోని వ్యవసాయక, పారిశ్రామిక ఉత్పత్తులను మార్కెట్లకు చేర్చడానికి పనికి వచ్చే బిడ్జి. 1986వ సంవత్సరంలో గత ప్రభుత్వం కోటి రూపాయిల అంచనాతో యిన్ ప్రిన్సిపుల్ యాక్సెప్ట్ చేసి మంజూరు యివ్వడం జరిగింది. పని కూడా ప్రారంభించడం జరిగింది. కాని దురదృష్టవశాత్తూ కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ బ్రిడ్జి నిర్మాణం ఆపి వేయడం జరిగింది. మంత్రిగారు బి, కి సమాధానం చెబుతూ పని చురుకుగా సాగుతోందని చెప్పారు. వారు ఆ మాట మీద నిలబడి - మార్చి వరకు అన్నారు - యింకా రెండు నెలలు ఆలస్యం అయినా ఫర్వాలేదు. ఆ ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేయడానికి స్పష్టమైన ప్రకటన చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా అదే ప్రాంతంలో షంషాబాదు నుంచి షాబాదును కలిపే 30 కిలోమీటర్ల రోడ్డుకు గత ప్రభుత్వం 18 లక్షలు మంజూరు చేయడం జరిగింది. దాని పనిని కూడా ఆపివేయడం జరిగింది. దానిని కూడా సానుభూతితో పరిశీలించి వెంటనే ఆ పనిని కూడా ప్రారంభించాని కోరుతున్నాను.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- గౌరవ సభ్యులు చెప్పినట్లుగా దీనికి 1985లో శాంక్షన్ యివ్వడం జరిగింది. కాని అక్కడ ఒక చిన్న చర్చి ప్రదేశము వున్నది. ఆ ప్రదేశము గుండా రోడ్డు వేయవలసి వచ్చింది. అది వేయకూడదని ఆ చర్చి వారు మూడు సార్లు హైకోర్టుకు పోవడం జరిగింది. దాని వల్ల ఆలస్యం జరిగింది. ఈ మధ్యన కోర్టు స్టే వెకేట్ అయింది. ప్రభుత్వం వెంటనే ఆ ప్రాంతములో పనిని ప్రారంభిస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అలాగే వారు చెప్పిన షంషాబాదు రోడ్డు ఏ కారణముతో ఆగిందో ప్రత్యేకంగా ఆ ఇన్ఫర్మేషను నా వద్ద యిప్పుడు లేకపోయినా, వెంటనే అధికారులకు తగు ఉత్తర్వులు యివ్వడం జరుగుతుందని తమద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎ.చంద్రశేఖర్ :- అధ్యక్షా, ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి పని మంత్రిగారు తమ సమాధానములో చురుకుగా నడుస్తున్నదని చెప్పడం చాలా ఆశ్చర్యకరము. గత తెలుగుదేశం ప్రభుత్వములో చురుకుగా నడుస్తుండెను. ఎప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందో, వెంటనే దానిని క్లోజ్ చేయడం జరిగింది. ఈ రోజు వరకు కూడా ఆ పని ఒక పుల్ల కూడా ప్రక్కకు జరుగని పరిస్థితి వుంది. అయితే మొత్తం 40 చెయిన్లు ఉన్న యీ రోడ్ ఓవర్ బ్రిడ్జి వర్కు 30 చెయిన్లు పూర్తి అయింది. అయితే మిగిలిన పది చెయిన్లు మాత్రము మంత్రిగారు చెప్పినట్లుగా ఆ మిషనరీ కాంపౌండ్ ఆధ్వర్యములో వుంది. అది పూర్తిగా ప్రభుత్వ భూమి అని ప్రభుత్వం, కలెక్టరు గారు నిర్ధారించినా సరే, అక్కడ ఒక ప్రముఖ కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రోడా మిస్త్రీ గారు ఆ మిషనరీ కాంపౌండ్ వారి దగ్గర అయిదు లక్షల రూపాయిలు లంచం తీసుకొని ముఖ్యమంత్రిగారిని మిస్‌గైడ్ చేసి ఆ పనిని ఆపు చేయడం జరిగింది.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- అధ్యక్షా అది ఎక్స్‌పంజ్ చేయాలి - అలాంటివి.

మిస్టరు డెప్యూటీ స్పీకరు: చంద్రశేఖర్‌గారు వాస్తవ ఆధారాలు వుంటే తప్ప అనవసరంగా స్కాండల్స్ రేజ్ చేసి టైము వేస్ట్ చేసుకోకూడదు.

శ్రీ ఎ.చంద్రశేఖర్ :- ఉన్న వాస్తవాలు చెబుతున్నాను అధ్యక్షా, దేనీ మీద ఆగిందనే వాస్తవం చెబుతున్నాను.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- అధ్యక్షా సభలో లేని వారి పేర్లు ప్రస్తావనకు తీసుకురావడం సరైంది కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :- తీసుకు రాకూడదు వారు.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి :- పార్టీపేరు, వారు ప్రస్తావించిన పేరు, ఆ రెండు కూడ దయచేసి రికార్డు నుంచి ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :- 5 లక్షలు లంచం తీసుకున్నది మీ దగ్గర ఏమైనా స్పష్టమైన ఆధారం లేనప్పుడు అటువంటిది I donÓt allow in records.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- ఎక్స్‌పంజ్ చేయాలి అధ్యక్షా, అదేమిటండీ మాకు అర్థం కాదు. అది చాలా అభ్యంతరకరమైనటువంటిది. ఆ పార్టీ పేరు, వారు ప్రస్తావించిన పేరు, ఆ రెండు ఎక్స్‌పంజ్ చేయించండి.

Mr. Deputy Speaker: It will not go into records.

శ్రీ ఎ.చంద్రశేఖర్ :- మొత్తం వర్కు ఆగిపోయింది. 75 పర్సంటు వర్కు పూర్తి అయిన తరువాత 10 పర్సంటు కొరకు ఆగిపోయిన వర్కు వుందని బాధతో చెబుతున్నాను. అది మొత్తం మూడు జిల్లాలకు సంబంధించిన రోడ్ ఓవర్ బ్రిడ్జి. మొన్న రాగానే ఆమె యిన్‌ఫ్లూయెన్స్ చేసి చెన్నారెడ్డిగారి దగ్గర

అది క్లోజ్ చేసిన పరిస్థితి. ఇంకొక విషయం. ఇందులో ప్రభుత్వానికి పూర్తిగా క్లియర్ కావాలి. ఆ ప్రక్కకే, బాబు అనే ఒక జమీందారు భూమి వుందని ఆమె మళ్లీ యింకొకసారి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోయింది. ఆ బాబుగారు, ఎవరైతే పాత జమీందారు వుండెనో ఆ బాబుగారు గాకుండా మా చంద్రబాబు నాయుడుగారు అని చెప్పి ముఖ్యమంత్ర గారికి చెప్పడముతో వెంటనే ఆయన కోపానికి వచ్చి వర్క్‌ను ఆపారు. దయచేసి ఆ విషయం దృష్టిలో పెట్టుకొని వెంటనే వర్క్ స్టార్టు చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఈ తప్పుడు సమాచారముతో ఆ పని ఆగిపోయింది. దయచేసి – యీ వర్క్ ఏదైతే ప్రభుత్వ భూమి వద్దకు వచ్చి ఆగిపోయిందో – ఆ వర్క్‌ను వెంటనే స్టార్టు చేయాలని కోరుకుంటున్నాను. ఒక వేళ బాబుగారి భూమిలో అక్కడ 50 కిలోమీటర్ల సరిపట్ల వుంటే ఆ భూమిలో నుండి యీ రోడ్‌ను వేయాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మాకేమీ అబ్జక్షన్స్ లేదు. దయచేసి ఆ భూమిలో నుండి రోడ్ వేయండి. కనుక మా రోడ్ ఓవర్ బ్రిడ్జి స్టార్టు అయ్యేట్లు చూడమని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.9.30

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :– అధ్యక్షా, నేను ఇందాకనే తమక మనవి చేసాను. ఆ చర్చి వారు మూడుసార్లు హైకోర్టుకు పోయి స్టే తీసుకు రావడం జరిగింది. తరువాత ముఖ్యమంత్రి గారికి ఒక పిటీషను వచ్చిన మాట వాస్తవం. వారు విచారణ చేశారు. విచారణ చేసిన తరువాత ఇంజనీర్లు, కలెక్టర్ ఏ ఎలైన్‌మెంట్ అయితే వుండాలని సిఫార్సు చేసారో – ఆ ఒరిజినల్ ఎస్టిమేట్ ప్రకారమే, ఒరిజినల్ ఎలైన్‌మెంట్ ప్రకారమే పని సాగించవలసిందని ముఖ్యమంత్రి గారు ఉత్తర్వులు వేయడం కూడా జరిగింది. అందువల్ల చాలా తొందరలోనే వర్క్ అవుతుందని నేను చెప్పాను. మాకైతే ఆ బాబుగారు ఎవరో తెలియదు. వారు అన్నట్టుగా చంద్రబాబు నాయుడుగారు అయితే ఆయన చిత్తూరు నివాసులు. అక్కడ వారికి ఏమైనా భూములు వున్నాయేమో ఆలోచన చేసేదానికి అవకాశం వుంది కాని వికారాబాద్‌లోనూ వారికి భూములు వున్నాయనే విషయం మాకు తెలియదు. సభ్యులు చెబుతున్నారు. అది అయినాసరే మేముదానిలోకి పోదలచుకోలేదు. ఎలైన్‌మెంట్ ప్రకారం వున్న భూములు ఎవరివి అయినా సరే తీసుకొని పని కంప్లీట్ చేసే దానికి మేము సిద్ధంగా వున్నాము.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు (కుప్పం) :– అధ్యక్షా, వారు నా గురించి మాట్లాడారు.

మిస్టరు డెప్యూటీ స్పీకరు :– చంద్రబాబునాయుడుగారు – మీ పార్టీ సభ్యులే మీ ఇంట్రెస్టుతో తెచ్చారు కనుక There is no aspersion agianst

you. Absolutely no aperscsion against you. No need for clarification.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, వారు నా పేరు తెచ్చారు.

మిస్టరు డెప్యూటీ స్పీకర్ :- అది మీ ఇంట్రెస్టుతో మీ పార్టీ సభ్యులే తెచ్చారు. దానిలో మీ మీద యాస్పర్షను లేదు. I Observed it; there is no aspersion aginst you

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- ఇది ఈ ప్రభుత్వానికి మామూలైపోయింది.

Mr. Deputy Speaker :- No. No. I have not given you permission. I do not allow you Mr. Chandrababu Naidu. I have not given you permission.

## మత్స్య క్షేత్ర అభివృద్ధి ఏజెన్సీలలో నిధుల దుర్వినియోగం

127-

1706 (ఓ) - సర్వశ్రీ వి.రామ్‌భూపాల్ చౌదరి (కర్నూలు), పి.జనార్ధన్‌రెడ్డి:- వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింద విషయము తెలిపెదరా;

(అ) నల్గొండ, ఖమ్మం జిల్లాలలోని మత్స్య క్షేత్ర అభివృద్ధి ఏజెన్సీలలో భారీ ప్రమాణంలో నిధుల దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా:

(ఆ) అయినచో, ఈ విషయంలో తీసికొన్న చర్య ఏమి?

వ్యవసాయ శాఖ మంత్రి :- (శ్రీ డి.కె.సమరసింహారెడ్డి): (అ) నల్గొండ జిల్లాలో నిధుల దుర్వినియోగం జరిగిన సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయన్న మాట వాస్తవమే. ఖమ్మం జిల్లాలో అటువంటి సంఘటనలు జరిగినట్లు తెలియరాలేదు.

(ఆ) ఈ విషయమై శాఖీయ విచారణను ప్రారంభించడమయింది. 1963 ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసు (సి.సి.ఐ) నియమావళిలోని 19 (2)(ఎ) నియమం క్రింద విచారణ అధికారిని నియమించడం జరిగింది.

శ్రీ వి.రాంభూపాల్‌చౌదరి:- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో నడికూడి-మిరియాలగూడ రైల్వే ట్రాక్ ప్రక్కన ముఖ్యంగా సబ్సిడి 25% సబ్సిడి రావలసినటువంటి ఆ ప్రాంతంలో ట్రయిబల్ ఏరియా క్రింద కాంపొనెంటు ఉన్నటువంటి ఫిష్ పాండ్సు విషయంలో నాన్ ట్రైబల్ ఏరియా క్రింద 50 శాతం సబ్సిడి బినామీ పేర్లతో డ్రా చేయడం జరిగింది. అది మీ దృష్టికి వచ్చిందా? అంతేగాకుండా ఒకే సర్వే నంబరులో డిఫరెంటు ఇయర్సులో డిఫరెంటు బెనిఫిషరీస్ పేర్లమీద డ్రా చేయడం జరిగింది. దీనిలో ప్రధానమైన సమస్య ఒకటి ఉంది. నడికూడి- మిరియాలగూడ రైల్వే ట్రాక్‌కు సంబంధించిన

పిట్సును ఫిష్ పాండ్సుగా చూపించి అమౌంటు డ్రా చేయడం జరిగింది. ఇక్కడ చాలా మిస్ ఎప్రాప్రియేషను జరిగింది, ఒక హెక్టారు ఫిష్ పాండ్సు తీయవలసి ఉంటే అక్కడ ఏ ఎస్టిమేట్సు లేకుండా, మెజర్‌మెంట్స్ లేకుండా బినామీ పేర్లతో అమౌంటు డ్రా చేయడం జరిగింది. దాదాపుగా 1986 నుంచి నేను ఈ ప్రశ్న వేసేంతవరకు ఇది జరిగింది. మంత్రిగారు డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ ఆర్డరు చేశారు. డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ ద్వారా ఏమీ న్యాయం జరగదు. ఉన్న విషయాలు అన్నీ బైటపడాలంటే ఇటువంటి మిసెప్రాప్రాయేషను విషయంలో-ముఖ్యంగా సబ్సిడీ కాంపొనెంటు ఉన్నటువంటి వాటి విషయంలో ఎసిబి కి కాని విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంటుకు కాని హ్యాండోవర్ చేయాలి. కనుక మంత్రిగారు ఆ విధంగా ఎసిబి కి కాని విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటుకు కాని హ్యాండోవర్ చేస్తారా?

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి :- అధ్యక్షా, నేను మొదటే మనవిచేశాను. అక్కడ కొన్ని ఇరెగ్యులారిటీస్ జరిగినట్లుగా, మిసెప్రాప్రియేషను జరిగినట్లుగా రిపోర్ట్సు మా దృష్టికి వచ్చాయి. దానికోసమే డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ హ్యాజ్ బీన్ ఆల్‌రెడీ ఆర్డర్డు. కాని ఒక విషయం గౌరవసభ్యులకు మనవిచేస్తాను.

I am also not hiding here things as to how they have taken place. Sir, a perusal of the record definitely makes me feel that a lot of shady things have taken place. Already there has been an enquiry going on. I think, no useful purpose will be there in going in for another enquiry. Let that enquiry report come, we will look into it. Unless Hon'ble Members insist upon it, otherwise there is no necessity for another enquiry. అని నేను సవినయంగా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, చిన్న క్లారిఫికేషను. ఎంత డబ్బు ధుర్వినియోగం జరిగింది. దీనికి సంబంధించిన అధికారులు ఎవరు? అసలు నేచర్ ఆఫ్ అఫెన్సు ఏమిటి? దీనికి విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు ద్వారా మంత్రిగారు ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నారు.

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి :- స్మాల్ ఫార్మర్సుకు, మార్జినల్ ఫార్మర్సుకు ఇవ్వవలసిన బెనిఫిట్సు ఏవైతే ఉన్నాయో అవి వాళ్ళకు ఇవ్వకుండా బిగ్‌ఫార్మర్సుకు లాభం కలిగించేవిధంగా డబ్బులు డ్రాచేసి మిసెప్రాపియేషను చేయడం జరిగిందని ఎలిగేషను. That is the nature of allegation, Sir. I have submitted that a perusal of the record definitely makes me

feel suspicious and already an enquiry has been orderd These irregularities have been levelled against six officials ఆరుగురు అధికారుల మీద ఎలిగేషన్సు లెవెల్ చేయబడ్డాయి. I wont give their names but I will give their designations They are Chief Executive Officer, another Chief Executive ‿ ‘ ^er isheries Extension Officer Accountant, etc On this matter, what I have with me is about a lakh of rupees I am prepared to have it enquired into by the Vigilence Enforcement People I am prepared to hand over the records to the Vigilence Enforcement people Nothing to hide about it

## హైదరాబాదులోని చిన్నతరహా పరిశ్రమల విభాగాలచే వాక్యూం పంపుల తయారీ

128-

-1982- సర్వశ్రీ పి.నాగేశ్వరరావు (ఖమ్మం), జి.యాదగిరిరెడ్డి (రామన్నపేట), మహమ్మద్ రజబ్అలీ (సుజాతానగర్), కె.భీషం(బూర్గాంపహాడ్) :- చిన్నతరహా పరిశ్రమల, చేనేత శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) లిఫ్టు నీటి పారుదల మరియు నీటి సరఫరా పథకములకు అవసరమగు హెచ్చు శక్తిగల హెచ్.పి. పంపులకు ఆవశ్యకమైన సహాయక భాగమైన వాక్యూం పంపులను హైదరాబాద్‌లోని స్థానిక చిన్నతరహా పరిశ్రమ విభాగాలైన మెస్సర్స్ కాకతీయ కర్షక్ పరిశ్రమలు, మెస్సర్స్ నార్విన్ పంప లు ప్రైవేటు లిమిటెడ్, మెస్సర్స్ ఆర్.కె. ఇంజనీర్లు తయారుచేసి, ఎ ుమతి చేస్తున్న విషయం ప్రభుత్వానికి విదితమేనా;

(ఆ) పంపుల సహాయక భాగమైన అత్య ు నాణ్యతతో పనిచేయు స్టార్టర్లను జీడిమెట్లలోని మెస్సర్స్ ఏనార్ పరిశ్ర తయారుచేస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, సదరు స్థానిక చిన్నతరహా పరిశ్రమల విభాగాలను ప్రభుత్వం (నీటి పారుదల అభివృద్ధి సంస్థ మరియు నాగార్జున సాగర్ ప్రాజెక్టు) తమ వాక్యూం పంపుల మరియు స్టార్టర్ల సరఫరా పట్టికలో చేర్చుటకు తయారుగానున్నారా?

**చిన్నతరహా పరిశ్రమల శాఖమంత్రి శ్రీ ఎ.సుభాష్ చంద్రబోస్ :-(అ) అవునండీ. మెసర్సు కాకతీయ కర్షక్ ఇండస్ట్రీస్ వారు ఎత్తిపోతల పథకాలు, నీటి సరఫరా పథకాలకు అవసరమయ్యే హైహార్స్ పవర్ పంపులలో ముఖ్య**

విడిభాగాలయిన వ్యాక్యూమ్ పంపులను తయారుచేసి, ఎగుమతి చేస్తున్న మాట వాస్తవమే. మెసర్సు సర్వీస్ పంప్స్ ప్రయివేటు లిమిటెడ్, మెసర్సు ఆర్.కె. ఇంజనీర్సు వారు పంపులు వేటినీ ఎగుమతి చేయడంలేదు. అయితే, ఒక్కొక్క యూనిట్ ఉత్పత్తి కార్యకలాపాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

1. మెసర్సు కాకతీయ కర్షక్ ఇండస్ట్రీస్, ఐ.డి.ఏ., నాచారం, రంగారెడ్డి జిల్లా.

<u>ఉత్పత్తి కార్యకలాపాలు:-</u>

( ఎ) కెమికల్ పంపులు (వాక్యూమ్ పంపులు)

(బి) గేర్ పంపులు

(సి) సెంటి ఫ్యూగల్ పంపులు

2. మెసర్సు సర్వీస్ పంప్స్, జీడిమెట్ల, రంగారెడ్డి జిల్లా.

<u>ఉత్పత్తి కార్యకలాపాలు:-</u>

(ఎ) సబ్ మెర్జిబుల్ పంపులు, మోటార్లు.

(బి) టర్బయిన్ పంపులు.

3. మెసర్సు ఆర్.కె. ఇంజనీర్సు, జీడిమెట్ల, రంగారెడ్డి జిల్లా.

<u>ఉత్పత్తి కార్యకలాపాలు:-</u>

(ఎ) ఎం.ఎస్.పైపులు, మ్యానిఫోలులు, స్పెషల్స్.

(బి) స్ట్రక్చరల్స్ ఫ్యాబ్రికేషన్ (ట్రసెస్)

(సి) జనరల్ ఇంజనీరింగు పనులు.

(డి) పంపుసెట్లు, న్యూమాటిక్ టూల్స్.

(ఇ) డి.డి.హెచ్.హ్యామర్లు.

(ఎఫ్) జనరేటింగ్ సెట్ల అసెంబ్లీ.

(జి) డీసెల్ వెల్డింగ్ సెట్ఫ్లెక్సిబుల్ కప్లింగ్ అసెంబ్లీ.

(ఆ) అవునండీ. జీడిమెట్లలోని మెసర్సు మెరార్ ఇండస్ట్రీ స్ వారు పంపుల విడిభాగాలైన స్టార్టర్లు, ఎలక్ట్రికల్ మోటార్లు, కంట్రోలు ఎల్.టి.స్విచ్‌గేర్, ఓ.సి.బి. ఎస్. స్విచ్‌లను తయారుచేస్తున్న మాట వాస్తవమే.

(ఇ) అవునండీ. ప్రభుత్వం వ్యాక్యూమ్ పంపులు, స్టార్టర్లు సరఫరాదార్ల జాబితాలో ఈ స్థానిక చిన్నతరహా పారిశ్రామిక యూనిట్లను చేర్చడానికి సిద్ధంగా ఉంది. అయితే, వారు అవసరమయ్యే ప్రమాణాలు, నిర్దేశాల మేరకు ఉత్పత్తిచేసి సబబైన ధరలను నిర్ణయించాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ టర్న్‌కీ ప్రాతిపదికపై ఎత్తిపోతల పథకాల కోసం కొన్ని పనులను మెసర్సు ఆర్.కె. ఇంజనీర్సుకు అప్పగించింది. వారు ఆ

పనులను పూర్తిచేశారు. గుంటూరులోని నాగార్జునసాగరు కుడికాలువ అడ్మినిస్ట్రేటరు-చీఫ్ ఇంజనీర్ కూడా కొన్ని పనులను మెసర్సు ఆర్.కె. ఇంజనీర్సుకు అప్పగించారు. వ్యాక్యూమ్ పంపులు మొదలైనవానిని సరఫరా చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థలో ప్రస్తుతం పరిశ్రమల ఆమోదిత జాబితా ఏదీలేదు.

శ్రీ పి.నాగేశ్వరరావు :- అధ్యక్షా, ప్రశ్నలోని 'సి' భాగమునకు మంత్రిగారు సమాధానం చెబుతూ అవునండి అని చెబుతూ వ్యాక్యూమ్ పంపులు మొదలైనవాటిని సరఫరా చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థలో ప్రస్తుతం పరిశ్రమల ఆమోదిత జాబితా ఏదీలేదని చెప్పారు. నిషిద్ధ జాబితా ఉంది. దానిలో కిర్లోస్కర్ వారు క్లియర్‌గా టెండరు వ్రాసి ఇచ్చారు. Any other make will be accepted. మిగిలినవారిని కూడా ఇన్‌క్లూడ్ చేయాలి, వారిని ఇన్‌క్లూడ్ చేయడానికి ప్రయత్నం చేయాలి.
9.40

యన్.యన్.ఐ యూనిట్స్‌ను ఎంకరేజ్ చేయాలి. లిస్టులో కలపాలి. సెక్యూరిటీ, ఇ.యం.డి.ఎగ్జంప్ట్ చేయాలి. నిషేధించబడ్డాయి--అని ఏ కంపెనీలను మెన్షను చేసినామో వాటిని ఇంక్లూడ్ చేస్తారా?

శ్రీ ఎ.సుభాష్‌చంద్రబోస్ :- వేక్యూమ్ పంపు విషయంలో మొత్తం వివరాలు కావాలంటే మీ ముందుపెడతాను. ఇందులో మొత్తం యూనిట్ 30, 40 లక్షల మొత్తం పంపు సెట్సు పెట్టే దాంట్లో వాక్యూమ్ పంపు చాలా చిన్నది. I would say, it is only a pump the air from the suction before you start the main pump. It is only subsidiary.

నాకు వచ్చిన సమాచారం ప్రకారం యన్.యన్.ఐ యూనిట్స్‌లో ఒక కంపెనీ తయారు చేస్తున్నది. రెండు చోట్ల కొనడానికి జరిగింది.

They are now best and that will take one or two years to test the pumps because this is a very very important company. That is why we are careful about the quality. It does not mean that we do not want to. యన్.యన్.ఐ యూనిట్స్‌ను ఎంకరేజ్ చేయడానికి అభ్యంతరం లేదు. స్పెసిఫికేషన్సు ప్రకారం వస్తే టాప్ ప్రయారిటీ యిచ్చి లిస్టులో పెడతారు.

శ్రీ పి.నాగేశ్వరరావు :- ఆర్.కె.యూనిట్స్ విషయంలో They are tested for the last three years.

మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. ఇ.యన్.ఐ స్టాండర్డు ఉందని చెప్పారు. They can be included.

SRI A.SUBHAS CHANDRA BOSE :- About the vaccum pumps, I may add that the total unit will be very big. Let us compare with that of 30 lakhs total unit. This company is only 10.

SRI P. NAGESWARA RAO: If you are satisfied, include.

SRI A. SUBHAS CHANDRA BOSE: That, we will have an exercise Sir.

129-

## మహిళ సంక్షేమాధికారిపై ఆరోపణలు

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి:- ఇది హోమ్ మినిస్టర్ గారికి సంబంధించినది. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ మండలం పరిధిలో టి.ఎన్.నరసింహారెడ్డిగారిని 7-10-1990 నాటి అర్ధరాత్రి ఆయన నిద్రపోతూ ఉండగా దోమతెర లేపి 15 మంది రాడికల్స్ కార్యకర్తలు వచ్చి దారుణంగా హత్య చేశారు. వారినే కాక వారి కుటుంబ సభ్యులను భయపెట్టడానికి కాల్పులు కూడా జరిపారు. ఆ ప్రాంతములో ఇదివరలో కూడా 4 హత్యలు ఘరంగా వేశారు. ఆ సందర్భములో అక్కడ శాంతిభద్రతలు కాపాడే ఎస్.ఐ.ని బదిలీ చేయడం జరిగింది. అందువలన అక్కడ శాంతిభద్రతలకు భంగం ఏర్పడింది. ఆయన బదిలీ తరువాత అక్కడ ఇంకా ఎక్కువగా ఘోరాలు జరుగుతున్నాయి. ఈ బదిలీకి వ్యతిరేకముగా కాంగ్రెస్ వారు, తెలుగుదేశం కార్యకర్తలు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అందరూ కూడా ఎస్.ఐ గారిని తిరిగి అక్కడికి పంపించమని చెప్పి రిప్రజెంటేషన్స్ కూడా ఇవ్వడం జరిగింది. శాంతిభద్రతలు కాపాడే ఆ ఎస్.ఐని అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేశారు. వారు సమర్థవంతముగా పనిచేస్తున్నారు కాబట్టి ఆయనను అక్కడికి ట్రాన్స్‌ఫర్ చేసి పంపించమని అక్కడ పెద్ద ఆందోళన చేశారు. దారుణంగా హత్యచేసిన ఈ 15 మందిని అరెస్ట్ చేసి తగిన శిక్షపడేలా చూడాలని కోరుతున్నాను. ఎస్.ఐ గారిని తిరిగి అక్కడికి పంపించాలని మీ ద్వారా హోమ్ మినిస్టర్ గారిని కోరుతున్నాను. ఈ సందర్భములో ముఖ్యమంత్రి గారికి కూడా ప్రత్యేకగా మనివి చేస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీలవారు కూడా ఎస్.ఐ. ని తిరిగి అక్కడ పోస్ట్ చేయమని కోరుతున్నారు కాబట్టి మన హోమ్ మినిస్టర్ గారిని, అలాగే గౌరవనీయ ముఖ్యమంత్రి గారికి కూడా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఎవరిని, ఆయనను ట్రాన్స్‌ఫర్ చేయమనా?

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి:- ఆయన పోయిన తరువాత శాంతిభద్రతలు సంపూర్ణముగా మృగ్యమైపోయాయి. అక్కడ హత్యలు కూడా జరుగుతున్నాయి.

శ్రీ డి.శ్రీనివాస్:- వారు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. మరి రిపోర్టు చెప్పించుకుని చెపుతాము. వివరాలు తెలుసుకొని చెపుతాను.

మిస్టర్ స్పీకర్:- ఒక పర్టిక్యులర్ ఆఫీసర్‌ను తిరిగి అక్కడికి తెస్తారా అని అడుగుతున్నారు, ధానికి ఎస్ ఆర్ నో...

శ్రీ డి.శ్రీనివాస్:- వివరాలు నా దగ్గర లేవు. వివరాలు తెలుసుకుని చెపుతాను.

Mr. Speaker :- Yes. Dr.Rajeswar.

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి:- ఇన్ఫర్‌మేషన్ లేదంటే ఏమండీ ఇది. అన్ని పార్టీలవారు ఎస్.ఐని తిరిగి పంపించమని కోరుతున్నారు. ఆయన శాంతిభద్రతలను కాపాడగలడు. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా జోక్యం చేసుకుని అక్కడ శాంతిభద్రతలు కాపాడవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker :- I already suggested to the Hon'ble Minister and he said he will consider.

Dr. T. Rajeswar Rao :-: Sir,

Mr. Speaker :- Rajeswar, you just draw the attention and mention the subject. That is all.

శ్రీ టి.రాజేశ్వరరావు:- నెల్లూరు జిల్లా కావలిలో కుమారస్వామి అనే హెడ్‌మాస్టర్ గారిని బాంబులతో ఎటాక్ చేసి ఆ తరువాత ఆయన చచ్చిపోయాడా లేదా అని అనుమానం వచ్చి గొడ్డళ్ళతో దారుణంగా హత్య చేశారు. దుండగులను ఎవరినీ ఇంతవరకు పట్టుకోలేదు. హెడ్‌మాస్టర్ గారి కుటుంబ సభ్యులను కూడా భయపెడుతున్నారు. బెదిరిస్తున్నారు. ఒక అధికార పార్టీలోని వ్యక్తికి ఇందులో సంబంధము ఉందని అందరూ అంటున్నారు. స్థానికంగా ఉండే కొంతమంది - మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంకా కొంతమంది అధికార పార్టీకి సంబంధించిన రాజకీయ నాయకులు ఏమీ లేకుండా చేయడానికి వొత్తిడి తెస్తున్నారు. ఇవన్నీ కాకుండా ఇందులో స్థానిక శాసనసభ్యుడికి సంబంధము ఉందని పత్రికా ముఖంగా ధృవపడడం జరిగింది. అధికార పార్టీవారు ఈ కేసు హష్ అప్ చేయాలని చూస్తున్నారు. దీనికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి.

శ్రీ డి.శ్రీనివాస్:- అధ్యక్షా, గౌరవసభ్యులు కోరినట్లు ఆ వివరాలు తెలుసుకుని తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నిన్న రాష్ట్రమంతటా వ్యవసాయ కూలీలు, రైతులు, యువజనులు, వీరందరూ కూడా పెరిగిపోతున్న ధరలకు నిరసనగా ర్యాలీలు తీశారు, సత్యాగ్రహాలు చేశారు. రైతుకు గిట్టుబాటు ధరలేని పరిస్థితి ఉంటే ఉల్లిపాయలు కేజీ రూ.5 అయింది. కందిపప్పు ధర రూ.15లు. ఈ పరిస్థితులలో సామాన్య మానవుని బ్రతుకు దుర్భరమైపోయి వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీని విషయములో ప్రభుత్వం ఏమైనా పూనుకొని ఈ ధరలను అదుపు చేయడానికి చర్యలు తీసుకుంటుందా? రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు జరుపుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ ధరలను అదుపు చేయడానికి ఏదైనా చర్య తీసుకుంటారా?

డాక్టర్ ఎమ్.చెన్నారెడ్డి:- అధ్యక్షా, ఈ ధరల పెరుగుదల విషయం కేవలం రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా మనము కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించవలసిన విషయాలు ఉన్నాయి. ఏదైనా స్పెసిఫిక్‌గా ఉంటే నేను ఎగ్జామిన్ చేసి చెప్పగలుగుతాను.

శ్రీ సి.నర్సిరెడ్డి:- నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఈ రాష్ట్రములో దాదాపు 50-60 కార్పొరేషన్లు చైర్మన్‌లు లేకుండా పోయాయి. వాటి పని దాదాపు 8-9 నెలల నుంచి ఆగిపోయింది, వాటికి చైర్మన్‌లను నియమించి పని సక్రమముగా జరిగే ఏర్పాటు ఎప్పుడు చేస్తారని మనివి చేస్తున్నాను.

డాక్టర్ ఎమ్.చెన్నారెడ్డి:- తొందరలో చేస్తాము.

شری محمد امان اللہ خان :۔ جناب اسپیکر صاحب یہاں پر چیف منسٹر موجود ہیں کل ریلوے کا حادثہ جو گھٹکیسر میں ہوا۔ آج اخبارات میں آیا کہ نکسلائیٹ نے علانیہ طور پر انکار کردیا ہے کہ ہم یہ کام نہیں کئے ہیں۔ وہ معصوم عوام کے ساتھ ایسا نہیں کرتے ۔ اب شبہ پیدا ہوتا ہے کہ یہ کام جان بوجھ کر کئے ہیں ۔ ایک مخصوص طبقہ جو شادی کی دعوت میں شریک ہوکر واپس آرہا تھا اس ڈبہ میں تقریباً ۸۰ فیصد مسلمان تھے۔ ایک سازشی طریقہ سے اس ڈبہ کو جلادیا گیا۔ اس لئے میں آپ کے ذریعہ چیف منسٹر صاحب سے گذارش کرتا ہوں کہ ہائیکورٹ کے جج کے ذریعہ اسکی انکوائری کروائی جائے اور ان خاطیوں کو سخت سے سخت سزا دیں۔

مسٹر اسپیکر :۔ انکوائری کمیشن تو قائم کی گئی ہے البتہ آپ چیف منسٹر صاحب سے Terms (and reference میں بات رکھنے کیلئے کہیئے۔

شری محمد امان اللہ خان :۔ اس حادثہ میں ایک مخصوص طبقہ مسلمان متاثر ہوئے ہیں ۔ ایک ہائیکورٹ جج کے ذریعہ اسکی انکوائری کروائی جائے ۔ اس میں چیف منسٹر صاحب کی نیک نامی بھی ہوگی ۔

شری ایم ۔ چنا ریڈی :۔ صدر صاحب اس بات کی روشنی ڈال چکا تھا کہ نکسلائیٹ پر ہی الزام لگانا صحیح نہیں ہو سکتا اور کچھ دوسرے لوگ بھی شریک ہو سکتے ہیں ۔ اس کی تفصیلات جاننے کیلئے سٹنگ جج کے ذریعہ انکوائری کرانا مشکل ہو جائیگا ۔ کام کرنے میں دیری بھی ہوگی ۔ میں نے اس انکوائری کی رپورٹ کیلئے ۳ مہینہ کا وقت دیا ہے اس لئے سٹنگ جج کیلئے اصرار نہ کریں ۔ ایک ریٹائرڈ ہائیکورٹ کے جج کے ذریعہ اس کی انکوائری کرواؤنگا ۔

ఉ.10.30

శ్రీ కె.ఎర్రంనాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చేది ఏమిటంటే శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు సెకండ్ స్టేజ్ గురించి ముఖ్యమంత్రి గారు ఒరిస్సా ముఖ్యమంత్రిగారితో చర్చిస్తామన్నారు. దీని క్రింద ఒరిస్సా రాష్ట్రంలో కేవలం 106 ఎకరాల భూమి సబ్‌మర్జ్ అవుంది. అది తేలకపోవడం వల్ల వంశధార రెండవ దశ నిర్మాణం ఆగిపోయి ఎడమ కాలువ క్రింద వున్న ఆయకట్టుకుగాని, కుడి కాలువ క్రింద వున్న ఆయకట్టుకు గాని నీరు రావడం లేదు. కాబట్టి ఒరిస్సా ముఖ్యమంత్రి గారితో ఈ విషయమై ఎప్పుడు చర్చలు జరుపుతారు?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:- ఒరిస్సా ముఖ్యమంత్రి గారికి ఉత్తరం వ్రాశాను. తొందరలోనే ఉభయులకూ సౌకర్యంగా వుండే తేదీ మాట్లాడతాము.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, మన రాష్ట్రంలో ల్యాండ్ గ్రాబింగ్ కేసులను విచారించేందుకు స్పెషల్ కోర్ట్స్ ఏర్పాటుచేయడం జరిగింది. అయితే వాటిలో రిటైర్ అయిన జడ్జిల స్థానంలో జడ్జిలను నియమించలేదు. స్టాఫ్ లేరు. వాటంతట అవే నశించిపోయే విధంగా తయారు చేస్తున్నారు. ఇప్పటికైనా అక్కడ కావలసిన జడ్జిలను నియమించి సక్రమంగా నడిచేట్టు చేస్తారా? అసలు ల్యాండ్ గ్రాబింగ్ ట్రిబ్యునల్ విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటి? మీరు స్పష్టంగా చెప్పాలి.

డాక్టర్ యం. చెన్నారెడ్డి:- ల్యాండ్ గ్రాబింగ్ కోర్టుల విషయం ఇదివరకే

స్పష్టంగా ఉంది. జడ్జీలు తక్కువ అయిన మాట నిజమే. వీటిని ఏ విధంగా యాక్టివైజ్ చేయాలన్న విషయం తిరిగి పరిశీలన చేస్తున్నాం.

శ్రీ ఎన్.వి.కృష్ణయ్య (సిరిసిల్లా):- అధ్యక్షా, పేనల్ టీచర్స్ విషయం అసెంబ్లీలో గత మూడు, నాలుగు రోజులుగా వస్తున్నది. ఈ విషయమై కర్నూలు జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ మసాల ఈరన్నగారు నిరాహారదీక్ష చేస్తున్నారు. నేను 7వ తారీఖున ఈ విషయమై 'జీరో అవర్'లో ప్రస్తావిస్తే మంత్రిగారు తప్పుదారి పట్టించడానికి ఈ మేటర్ సబ్‌జుడిస్ అన్నారు. అది చాలా తప్పు. ఆ తరువాత అనేకమైన వ్యవహారాలు వచ్చాయి. నేను పరిశీలన చేశాను. కర్నూలు జిల్లాకు చెందిన చాలామంది పేనల్ టీచర్స్ రిప్రంజెటేషన్ ఇచ్చారు. వాళ్ళలో చాలామంది ఏజ్ కూడా అయిపోయింది, వారు వేరేచోట ఎంప్లాయ్‌మెంట్‌కు పనికిరారు. ఈ విషయమై బాధపడవలసింది మేము కాదు, కాంగ్రెస్ పార్టీవారే బాధపడాలి. ఎందుకంటే వారి పార్టీకి చెంది జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్‌గారు నిరాహారదీక్ష చేస్తున్నారు.

Dr. J. Geeta Reddy:- We had a meeting with some of the panel teachers. Finance Minister and myeself were present. As soon as the Finance Secretary comes from Delhi, we are going to discuss the matter and come to a conclusion soon.

(అంతరాయము)

మిస్టర్ స్పీకర్:- శ్రీ ఎన్.వి.కృష్ణయ్య తదితర గౌరవ సభ్యులను ఉద్దేశించి: కొంచెం మంచి డెవలప్‌మెంట్ అయింది. మీరు నా రెస్క్యూకు రావాలి. అతను నా రూమ్‌కు వచ్చి వుండిపోయాడు, ఎవరు చెప్పినా వినలేదు. చివరకు ఇద్దరు మంత్రులు మాట్లాడి ఆయనను ఎం.ఎల్.ఏ హాస్టల్‌కు షిఫ్ట్ చేశారు. నేను మంచి రిజల్ట్స్ వస్తాయనే అనుకుంటున్నాను. మంచి రిజల్ట్‌కు వెయిట్ చేయండి. మీరు మసాల ఈరన్నను ఎరుగరు మేము ఎంతో ప్రయత్నంతో ఇక్కడి నుంచి పంపగలిగాము. మీరు దయతో ఇక్కడితో వదిలివేయండి. ఆయన మీకు తెలియడు. మాకు బాగా తెలుసు.

శ్రీ కె.శాయిరెడ్డి:- (హుజూరాబాద్) అక్కడ క్వార్టర్స్‌లో కూర్చున్నారు.

మిస్టర్ స్పీకర్:- ఈ రోజు అక్కడి నుంచి కూడా పోతారు.

శ్రీ కె.విద్యాధర్‌రావు:- అక్కడినుంచి కూడా పోతాడు అనే మాట మంచిది కాదు.

Mr. Speaker :- I take liberty. He is my friend. Don't interrupt.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, 'ఆంధ్రపత్రిక' పేపర్ సుమారు 77

సంవత్సరాల నుంచి నడుస్తున్నది. దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారు దానికి సంపాదకులుగా వుండేవారు. శివలెంక రాధాకృష్ణ, నాగేశ్వరరావుగారలు ఆ పత్రికను నడుపుతుండేవారు. 1969లో వారికి బషీర్‌బాగ్‌లో ఒక బిల్డింగ్ ఇస్తే తరువాత ఆ బిల్డింగ్‌ను వెకేట్ చేయమని చెప్పడం జరిగింది. తరువాత వారికి నెలకు లక్ష రూపాయల దాకా నష్టం వస్తుంటే టి.డి. వెంకటేశ్ అనే అతనికి పత్రికను ఇవ్వడం జరిగింది, అతను కూడా దానిని నడిపించలేదు. ఆ తరువాత చక్రపాణి అనే అతను ఎన్.ఆర్.ఐల నుంచి కోటిన్నర రూపాయలు తీసుకువచ్చి ఈ పేపర్‌ను అభివృద్ధిపరుస్తామని చెప్పడం జరిగింది. విజయవాడలో ఆ పత్రికకు వున్న ఆస్తులను అతను ఒక్క పైసా కూడా పెట్టుబడి పెట్టకుండా, కార్మికులకు జీతం ఇవ్వకుం ఆస్తులను అమ్మే ప్రయత్నం చేసినప్పుడు అక్కడి కార్మికులు పాత యజమానులైన నాగేశ్వరరావు, రాధాకృష్ణ వద్దకు వెళ్లడం జరిగింది, ఆ పత్రికను వీరే నడిపించాలని కోర్టు చెప్పినా చక్రపాణిగారు చెక్స్‌పై సంతకాలు పెడుతున్నారు, అతను ఇంటర్‌ఫియర్ కాకూడదని కోర్టు చెప్పినా అతను ఇంటర్‌ఫియర్ అవుతున్నారు, కార్మికులకు జీతాలు ఇవ్వడం కష్టం అవుతోంది. అతను బ్యాంకును తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రాపర్టీని కాజేసే ప్రయత్నం చేస్తున్నాడు. అతను ఇంతకుముందు ఏల్బో ఫ్యాక్టరీలో కూడా ఇలాగే కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ఎగవేయడం జరిగింది. ఇలా అతను కార్మికులను. యాజమాన్యాన్ని మోసం చేస్తున్నారు కనుక అతనిమీద సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ చేయించాలని ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఎంతమంది కార్మికులు ఉన్నారు?

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- విజయవాడలో, ఇక్కడా కలిపి మొత్తం వెయ్యిమంది ఉన్నారు.

మిస్టర్ స్పీకర్:- దానిని క్లోజ్ చేస్తున్నారా?

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- కోర్టు అతనిని ఇంటర్‌ఫియర్ కావద్దని చెప్పింది. అతను ఇచ్చిన చెక్‌లు కూడా బ్యాంక్‌లో పాస్ కావడం లేదు. ఇది లేబర్ డిపార్ట్‌మెంట్ సంబంధం కాదు. అతనిపై సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ చేయించి చర్య తీసుకోవాలి.

Mr. Speaker :- Will it not come under Labour?

Sri D. Srinivas :- Sir, it is already under enquiry. Once the report comes, we will take necessary action.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- కార్మికులకు, జర్నలిస్టులకు, ఇతర సిబ్బందికి జీతాలు రావడం లేదు.

10.40 ఉ

మిస్టర్ స్పీకర్:- ఇమ్మీడియెట్ స్టెప్ పాసిబులా?... వర్కర్స్‌కు వేజెస్ ఇవ్వడం లేదట...

Sri D. Srinivas :- There is an enquiry.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- చెక్కులు ఇస్తున్నారు కాని అవి ఆనర్ కావడం లేదు.

Mr. Speaker :- Will the Minister for Labour take note of it?

శ్రీ జె.చిత్తరంజన్ దాస్:- డిటేల్స్ ఇస్తే ముఖ్యమంత్రిగారితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- నేను హైదరాబాదు డివిజన్‌కు ప్రెసిడెంటును. లేబరు డిపార్టుమెంటు వారికి నేను రోజూ చెపుతున్నాను...

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- లేబరు మినిష్టరు గారు, హోం మినిష్టరుగారు ఇద్దరూ తీరుస్తామన్నారు.

(ఇంటరప్షన్)

ఎన్నిసార్లు చెప్పుతారు? షైర్ ఆల్‌సో ఇంటర్‌వీనింగ్...

(ఇంటరప్షన్)

శ్రీ కె.ప్రభాకరరావు (అమలాపురం):- అధ్యక్షా, 200 మందికి ఒకటేనా?...

మిస్టర్ స్పీకర్:- యు డిసైడ్ ఇన్‌ది బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ...

డా. ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం): అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ కాకుండా మాట్లాడండి...

డా. ఎం.వి.మైసూరారెడ్డి:- మొన్న డ్రాట్ మీద డిస్కషన్ జరిగినప్పుడు మినిష్టరు గారితో ఒక ఎస్యూరెన్సు ఇప్పించారు. Before the end of the Assembly Session, an announcement will be made by the Minister for Revenue. అని చెప్పారు. టుమారో- మాకు ఇచ్చినదాని ప్రకారం అసెంబ్లీ సమావేశాలు ముగియనున్నాయి. కాబట్టి. కరువుకు గాను ఎసిస్టెన్సు ఏమి ఇస్తారని అడుగుతున్నాను.

Sri D.K. Samaharasimha Reddy:- I will be making a statement.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- నల్లగొండ, మహబూబ్‌నగర్ తరువాత తీసుకుంటామన్నారు...

Mr. Speaker :- Can you take cognigence of it. It was not mentioned in the Agenda. If your Officers have furnished any information, keep it also.

శ్రీ బి.బాల్‌రెడ్డి:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ కాకుండా మాట్లాడండి...

శ్రీ బి.బాల్‌రెడ్డి:- 304 కింద నోటీసు ఇచ్చాను. మా కార్పొరేటర్‌ను లాఠీఛార్జి చేశారని- అనుమతి ఇచ్చారు- ఈరోజు రాలేదు- రేపు అయినా వేయాలి...

మిస్టర్ స్పీకర్:- నీ ప్రెషర్ వల్ల ఎడ్మిట్ చేశాను. ఎడ్మిట్ చేసే ఇష్యూ కాదు. కమ్యూనల్ టెన్షన్ ఇష్యూ అది. నేను రిప్లయి చదివాను. మీ లీడర్‌గారు వస్తే లిస్టులో పెట్టాను. బిజినెస్ అవనీయండి... అవి రేజ్ చేయకండి?...

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- ఇన్‌డైరెక్టులీ యు ఆర్ వేస్టింగు అవర్ టైమ్... మాకు సంబంధించి- హౌసులో అడిగే పద్ధతి మంచిది కాదు. రండి- ఛాంబర్‌లో అడగండి?... I have ceased the matter and I will announce on it.

**రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు:**

**(1) హైదరాబాదు-సికిందరాబాదులలో రోడ్ల, మురుగుకాల్వల దుస్థితిని గూర్చి.**

శ్రీ పి.జనార్దన్‌రెడ్డి:- అధ్యక్షా, గత 1986లో మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు అయిన తరువాత, అప్పుడు ఉన్న ప్రభుత్వం జంటనగరాల రోడ్ల విషయంలో పట్టించుకోలేదు. చాలా అధ్వాన్న పరిస్థితి ఉన్నది. ప్రతి 10 అడుగులకు ఒక గోతి లాగా ఉన్నది. వర్షాకాలం వచ్చినప్పుడు గోతులు తెలియకుండా, స్కూటర్ల మీద పోయేవారు గాని, సైకిళ్ల మీద పోయేవారు గానీ ఎన్ని యాక్సిడెంట్లకు గురి అవుతున్నారో గమనించాలి. రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది. ముఖ్యంగా మునిసిపల్ కార్పొరేషన్ కమిషనరు గారిని అడిగితే కోట్ల రూపాయలు కంట్రాక్టర్సుకు బిల్లు పే చేయాలి, రాబడి లేదు- మేము పని చేయలేని పరిస్థితిలో ఉన్నామని చెప్పడం జరిగింది. హైదరాబాదు సిటీ ఏర్పడి సుమారు 400 సంవత్సరాలు పూర్తి అవుతున్నది. హైదరాబాదు సిటీని అందమైన సిటీగా తీర్చిదిదాలనడం బోర్డులపైన వ్రాసి ఉన్నది ఏమోగాని ఎక్కడా అందమైందిగా కనిపించడం లేదు. ఒడిఏ స్కీమ్స్ కింద డబ్బులు రావడం జరుగుతున్నది. ఆ ఓడిఏ డబ్బులు స్లమ్ ఏరియాలో నా నియోజకవర్గంలో కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేశారు కాని అక్కడ ఏమి పని జరిగిందో తెలియదు. రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. నేను, మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, ఒక్క పది గజాల రోడ్డు బాగుంది అంటే ఏది చెప్పినా సిద్ధంగా ఉన్నాను. జనానికి నడవడానికి, స్కూటర్ మీద

పోవడానికి, కారులో వెళ్ళడానికి ఎంతో కష్టంగా ఉన్నది. ఈ మధ్య ఫ్లై ఓవర్ బ్రిడ్జి- ఖైరతాబాదులో ప్రారంభోత్సవం చేశారు, సెక్రటేరియట్ నుంచి బ్రిడ్జి దాకా వేసి లాభం ఏమిటో అర్థం కావడం లేదు. అతి చిన్న రోడ్డును కూడా చేయలేని పరిస్థితి ఉన్నది, బాంబే వంటి సిటీస్‌లో రోడ్ల గురించి రూ.600 కోట్లు శాంక్షన్ చేయడం జరుగుతున్నది. జంట నగరాలలో ఉండే ప్రజలు టాక్సు కట్టడం జరు/గుతున్నది. మా సర్కిల్- 5 డివిజన్‌లోనే మునిసిపల్ కార్పొరేషన్‌కు సుమారు రూ.5 కోట్లు కడుతున్నారు. అక్కడ రూ. 6 కోట్లు కలక్షన్ ఉన్నది. అక్కడ కేవలం రూ. రెండు కోట్లు ఖర్చు చేయడం జరుగుతున్నది. కాబట్టి, మీ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే, రోడ్లు ఎంతో అధ్వాన్నంగా ఉండడం వల్ల ప్రజలకు ఎంతో ఇబ్బంది కలుగుతున్నది. దానికి సరైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ మునిసిపల్ కార్పొరేషన్‌లో కనీసం పిడబ్ల్యుడి-ఆర్ అండ్ బి ఎన్ని కిలోమీటర్లు వేసింది, మునిసపల్ కార్పొరేషన్ ఎన్ని కి.మీ, స్లమ్స్‌లలో ఎన్ని కిలోమీటర్లు వేశారు? దానిపై ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకుంది? వివరాలు చెప్పాలి. డ్రయినేజి విషయాలు వేరే చెప్పక్కరలేదు. డ్రయినేజి నీటి కాలువల లాగా పారుతున్నాయి. సిటీలో వాసన వస్తున్నది. దానితో ప్రజలు ఎన్నో అనారోగ్యాలకు గురి అవుతున్నారు. దీనిపై ఎన్నోసార్లు మేము ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. జంట నగరాల ప్రజల అదృష్టం కొద్దీ సిటీ నుంచి, సనత్‌నగర్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రిగారు ప్రతినిధిగా ఉన్నారు కనుక వారు ప్రత్యేకంగా శ్రద్ధ ఇక ముందు అయినా తీసుకోవాలని వారితో మనవి చేస్తున్నాను. డ్రయినేజీ నీరు మురుగు కాలువల లాగా పారుతున్నాయి. కవర్స్ ఉండడం లేదు కొన్ని ఏరియాస్‌లో- సెక్రటేరియట్ అటువంటి రోడ్లు, చింతల్‌బస్తీ గాని, ఓల్డు సిటీ గానీ, న్యూసిటీ గాని, సికిందరాబాదు గాని వర్షం పడితే ట్రాఫిక్ జామ్ అవుతున్నది. పోవడం కష్టంగా ఉంటుంది. యీ మధ్య వర్షం పడ్డప్పుడు పేపర్లో కూడా వేశారు.

ఉ. 10.50

ఈ మధ్య వర్షం పడితే చూశాము. పేపర్‌లో కూడా వచ్చింది. ఆటోలు, కార్లు, రిక్షాలు ఆగిపోవడం జరిగింది. రోడ్స్ విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి. మంత్రిగారు అసెంబ్లీలో కూడా ఈ మధ్యనే మీ ముందు చెప్పారు. అక్టోబరు మొదటివారంలో సిటి ఎం ఎల్ ఎలతో సమావేశం పెడతామని హామీ ఇచ్చారు. ఫస్ట్ వీక్ అయి, సెకండ్ వీక్ వచ్చినా పెట్టలేదు. ఇది మా దురదృష్టం. ఈ రోడ్లు బాగుకావాలంటే, జంటనగరాల కోసం రూ.25 కోట్లు, ఇక్కడే ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- జంటనగరాల రోడ్లు చూస్తే చాలా అధ్వాన్నంగా ఉంది. ప్రజలకు ప్రయాణసౌకర్యం గురించి రోడ్లు ఉండాలి కాని ఇవి ప్రజలకు ప్రాణాపాయకరంగా తయారయినాయి. మృత్యుమార్గంగా తయారయినాయి. ఈరకంగా తయారుకావడానికి కారకులు కార్పొరేషన్‌లో ఉన్న మజ్లిస్ మెంబర్లా? ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమా? ప్రజలు ఎంతో బాధపడుతున్నారు. రోడ్లు బాగు నిమిత్తం ప్రభుత్వం చేపట్టిన పనులేమిటి? కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత, రోడ్లు బాగు చేస్తామని మన ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాలలో చెప్పారు. హైదరాబాదు నగర శాసనభ్యులతో కూడా చెప్పారు. కార్పొరేషన్‌కు రూ.1 కోటి రోడ్స్ విషయంలో బడ్జెటు కేటాయించలేదు. రోడ్ల విషయంలో మూడు డిపార్ట్‌మెంట్స్‌తో సంబంధం ఉంది. కార్పొరేషన్‌లోని రోడ్స్ డివిజన్. కార్పొరేషన్‌లోని ఎస్. డబ్ల్యు (డ్రెయిన్స్) మెయింటెనెన్స్, డ్రయినేజ్ డిపార్ట్‌మెంట్. మూడు డిపార్ట్‌మెంట్స్‌కు సమన్వయం లేకపోవడం వల్ల రోడ్లు పాడయిపోయాయి. అధికారుల అసమర్ధత స్పష్టంగా కనిపిస్తోంది. ఎక్కడికక్కడ గుంటలుపడి, నీరు నిలిచి, స్టాగ్‌నేట్ అయితే, డాంబర్ కరిగిపోతుంది. అట్లా నీరు స్టాగ్‌నేట్ కాకుండా, సైడ్ డ్రెయిన్స్ కట్టే బాధ్యత ఇంజనీర్స్‌కు లేదా? తెలియదా? వేసిన రోడ్లు వేసినట్లుగా కొట్టుకుపోతున్నాయి. మురికి కాలువలుగా తయారవుతున్నాయి. ఏ గల్లీ చూసినా, ఏ రోడ్డు చూసినా డ్రెయిన్స్ ఓవర్‌ఫ్లో అయి, మురికినీరు చిన్న చిన్న నదులుగా ప్రవహిస్తున్నది. దీనిని అరికట్టడానికి హైద్రాబాద్ మెట్రోవాటర్ వర్క్స్ సువరేజి బోర్డు శ్రద్ధ వహించడం లేదు. కార్పొరేషన్ ఈ డ్రెయిన్స్ విషయంలో చర్య తీసుకోవడం లేదు. వర్షాకాలం వచ్చే ముందు గ్యాంగ్‌మెన్, ఇంజనీర్స్ సిబ్బందిని పెంచి, సిల్ట్ రిమూవల్ మాదిరిగా కార్యక్రమం చేపట్టాలి. ఈ కార్పొరేషన్‌లో గత రెండు, మూడు సంవత్సరాల నుంచి ఎవరు కమిషనర్‌గా వచ్చినా- ఆనాడు తెలుగుదేశం పార్టీ ఉన్నా, ఇప్పుడు కాంగ్రెస్ వచ్చినా కూడా- డ్రెయిన్స్ క్లీన్ చెయ్యకపోవడం చేత, డ్రెయిన్స్ చెడిపోయి, నీరు పైనుంచి రావడం, ఉన్న రోడ్లు కొట్టుకపోవడం జరుగుతోంది. ఈ రెండు, మూడు సంవత్సరాలలో ప్యాచ్ వర్క్ కూడా చెయ్యడం లేదు. మెయిన్‌టెనెన్స్ లేదు. రోడ్ల మీద ప్రయాణం చేస్తున్నా, ఆటోలో వెడుతున్నా, చక్కగా ఉన్న వ్యక్తికి నడుములు విరగడం, క్రింద పడడం, మురికి కావడం జరుగుతుంది. అవయవాలకు దెబ్బతగిలే పరిస్థితి వస్తుంది. కొందరు చనిపోవడం కూడా జరుగుతున్నది. ఈ పరిస్థితి ఎన్నిసార్లు చెప్పినా, ఏమాత్రం వినిపించుకోకుండా, పట్టీపట్టనట్లుగా ఊరుకోవడం మంచిది కాదు. ఈ రోడ్ల కోసం ప్రభుత్వం కార్పొరేషన్‌కు బడ్జెటును శాంక్షన్ చెయ్యాలి. కార్పొరేషన్‌కి ఉన్న పరిధిలో, బడ్జెటులో కేవలం రూ.30 కోట్లు ఉంటే, జీతభత్యాలకు రూ.24 కోట్లు

ఖర్చు చేస్తే మిగతా రూ.6 కోట్లతో సతమతమవుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రాంట్స్ కూడా తక్కువగా ఉన్నాయి. కనుక పనులు జరగడం లేదు. కార్పొరేషన్‌లో మజ్లిస్ అధికారంలో ఉంది. కనుక వారికి లేని అధికారాలు తెచ్చుకుని రూ.6 కోట్లకు రూ.12 కోట్ల వరకు పనులు శాంక్షన్ చెయ్యాలంటే, వారు రూ.30 కోట్ల వరకూ శాంక్షన్ చేశారు. ఈనాటికి కూడా రూ.24 కోట్లకి శాంక్షన్ అయి, పనులు చేసిన చిన్న చిన్న గుత్తదారులకు బిల్స్ చెల్లించలేదు. స్వయంగా కమిషనర్ జన్నత్ హుస్సేన్ గారు పే చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్:- రోడ్ల పరిస్థితి గురించి ప్రశ్న. బాగు చేయాలనేది ఉంది. అంతేకానీ కార్పొరేషన్ ప్రొసీడింగ్స్ తెచ్చి. ఇక్కడ చెబితే టైం ఎల్లా ఉంటుంది?

శ్రీ బి.బాల్‌రెడ్డి:- మీ దృష్టికి తెస్తే, ప్రభుత్వం చైతన్యం అవుతుందని చెబుతున్నాను. పనులు చేపట్టడానికి ముందుకు వస్తుందని చెబుతున్నాను. రూ.24 కోట్లకి అదనంగా పనులు శాంక్షన్ చేసి, స్టాండింగ్ కమిటీ పనులకు టెండర్లు పిలిచి, పని ఇస్తే, గుత్తదారులు పనిచేస్తే, మూడు సంవత్సరాల నుంచి పేమెంట్ కూడా సక్రమంగా చెయ్యడం లేదు. కేవలం రూ. 3 కోట్లు, ఇన్ని పనులు చేస్తే ఇవ్వకుండా, మూడు సంవత్సరాల నుంచి ముప్పతిప్పలు పెడితే, రూ.24 కోట్లకు ఇవ్వడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది?

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చెయ్యండి. 304 మెన్షన్ చేయడం అంటే మూడు వాక్యాలలో చెప్పాలి. మీ కార్పొరేషన్ గురించి ఇక్కడ చెప్పడం ఏమిటి?

శ్రీ బి.బాల్‌రెడ్డి:- గవర్నమెంటు బడ్జెటు మన వద్దనే ఉంది కదా? రూ.3 కోట్లు చెల్లించవలసిన బకాయిలున్నాయి. టెండర్స్ కాల్‌ఫర్ చేశారు. ఒక్క రోడ్డుకి కూడా మెయిన్‌టెనెన్స్ లేదు. క్లీన్‌గా లేవు. శానిటేషన్ లేదు. కనీసం రూ. 20 కోట్లు అన్నా ఇస్తేకానీ భాగ్యనగరం బాగుపడదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా, కార్పొరేషన్ కానీ మునిసిపాలిటీలు కానీ రోడ్స్ టేకప్ చేసే పరిస్థితి లేదని ప్రభుత్వం గుర్తించాలి. జంటనగరాలకు సంబంధించి కార్పొరేషన్ నిధులతో రోడ్లను బాగు చెయ్యాలంటే భ్రమగానే ఉంటుంది. గవర్నమెంటు రోడ్స్‌కి ఇచ్చే గ్రాంట్స్ చాలా మీగర్‌గా ఉన్నాయి. కార్పొరేషన్ వెహికిల్స్ పే చేసే టాక్స్ అంత కూడా గవర్నమెంట్ గ్రాంట్స్ ఇవ్వడం లేదనేది ప్రభుత్వం గుర్తించాలి. గ్రాంట్స్ పెంచితే తప్ప, మునిసిపాలిటీలు కానీ కార్పొరేషన్ కానీ రోడ్లు వేసే పరిస్థితి తక్కువ. ముఖ్యంగా జంటనగరాలలో చాలా తక్కువ. ఓవర్‌సీస్ ఏజెన్సీల ద్వారా మనం అసిస్టెన్స్ పొందుతున్నాము. అయితే దీని ద్వారా వచ్చే డబ్బు ప్లాన్ క్రింద ఇన్‌క్లూడ్ చేస్తున్నాము. ప్లాన్ ఎమౌంట్ క్రింద బడ్జెటులో చూపుతున్నాము. కనుక గ్రాంట్స్‌లో కట్

చేస్తున్నాము. ఒ.డి.ఎ క్రింద వచ్చే అసిస్టెన్స్ ప్లాన్ క్రింద చూపి, కార్పొరేషన్స్‌కు కానీ సంబంధిత మునిసిపాలిటీలకు గానీ ఇచ్చే గ్రాంట్స్ మాత్రం కట్ చేయడం జరుగుతోంది. సెంట్రల్ గవర్నమెంట్ యాక్ట్‌లోనే మార్పు తేవలసిన అవసరం ఉంది. ఒ.డి.ఎ అసిస్టెన్స్ ప్లాన్ క్రింద చూపాలని ఉంది. కేంద్రంతో సంప్రదించి, చట్టంలో మార్పు తేవలసిన అవసరం ఉంది. ఆ అసిస్టెన్స్ లోన్ క్రింద తీసుకోవడానికి అస్కారం ఉన్నప్పుడు, ప్రభుత్వం రెగ్యులర్‌గా గ్రాంట్స్ ఇచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితులలో కార్పొరేషన్ నిధులతో రోడ్లు వేయడం కుదరదు. కార్పొరేషన్ మీద ఏదయినా అనుమానం ఉంటే, డైరెక్టుగా ఆర్ అండ్ బికి ఇచ్చి, ఆర్ అండ్ బి కంట్రోలులో చెయ్యాలి. కనుక మంత్రిగారిని నేను కోరేదేమంటే ఆర్ అండ్ బికు ఎక్కువగా ఫండ్స్ రిలీజ్ చేసి, డైరెక్టుగా వారే పనులు ఎగ్జిక్యూట్ చేసేట్లుగా చర్య తీసుకోవాలని.

ఉ.11.00

మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మన హైదరాబాదు సిటీ మెట్రోపాలిటన్ సిటీ. కాబట్టి మెట్రోపాలిటన్ సిటీకు ఏషియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా ఓ.డి.ఎ స్కీమ్స్ ద్వారా ఎక్స్‌టర్నల్ ఎయిడ్ తెచ్చుకుని చేసుకోవాలి తప్ప ఇంటర్నల్ అయితే చేసుకోలేమని విజ్ఞప్తి చేస్తున్నాను. ఓ.డి.ఎ స్కీమ్స్ మాక్జిమమ్ యుటిలైజ్ చేసుకోవాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ పి. సుధీర్‌కుమార్:– అధ్యక్షా, మీకు తెలిసిన సంగతే. హైదరాబాదులో కానీ, సికిందరాబాదులో కానీ రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. ట్విన్ సిటీస్ ప్రజలు మన కాంగ్రెసు పార్టీ మీద నమ్మకంతో ఇవ్వాళ హైదరాబాదు ప్రజలు కాంగ్రెసు పార్టీకి ఓట్లు వేసి గెలిపించిన సంగతి తెలిసిందే. ఈ మధ్యలో గత 10 మాసాల నుంచి మన హైదరాబాదు రోడ్ల పరిస్థితి ఇంకా అధ్వాన్నం అయిపోయింది. రూ. 5,6 కోట్లు ఖర్చుపెట్టి కట్టిన ఎన్నో ఓవర్ బ్రిడ్జిస్ ముఖ్యమంత్రి గారు ఇనాగ్యురేట్ చేశారు. ఇనాగ్యురేషన్ అయిన తరువాత కూడా మీరు గమనించవచ్చు. ఖైరతాబాదు నుంచి వచ్చిన ఓవర్ బ్రిడ్జీ రూ.5 కోట్లు ఖర్చుపెట్టి కడితే దానిని ముఖ్యమంత్రిగారు ఇనాగ్యురేట్ చేయడం జరిగింది. అలాగే ఎన్నో ఓవర్ బ్రిడ్జెస్ ఇనాగ్యురేషన్ చేసుకున్నాము. చేసుకున్న తరువాత కూడా మీరు గమనించవచ్చు. రూ.5 కోట్లు ఖర్చు పెట్టి ఓవర్ బ్రిడ్జి కడితే దాని తరువాత సెక్రటేరియట్‌కు వచ్చే రోడ్డు మరీ అధ్వాన్న పరిస్థితిలో ఉంది. ఒక్క వాహనం కూడా పోయే పరిస్థితి లేదు. దీనిమీద చర్యలు తీసుకోవడానికి ఒక్క ప్రయత్నం అయినా మనం చేశామా అంటే లేదు. చాదర్‌ఘాట్ బ్రిడ్జీ నుంచి వచ్చే రోడ్డు కూడా చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి, దీనికి హెవీ ట్రాఫిక్ కూడా ఒక కారణం కావచ్చు. రేస్ కోర్సు వల్ల కానీ. ఇతర ట్రాఫిక్ వల్ల కానీ ఈ చాదర్‌ఘాట్ బ్రిడ్జి కూడా కంజెషన్

అయినందువల్ల, ఇతర పరిస్థితుల వల్ల ఈ రోడ్లు చెడిపోవడం జరిగింది. ఆల్టర్నేటివ్ బ్రిడ్జ్ చాదర్‌ఘాట్ బ్రిడ్జి దగ్గర కట్టే ప్రయత్నం చేసి ఈ రోడ్డు యొక్క అధ్వాన్న పరిస్థితిని సరి చేయాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా నేను డ్రైనేజీ విషయం మాట్లాడక తప్పదు. మనకు మంచి రోడ్లు లేకపోవడమే కాక ఉన్న రోడ్ల మీద డ్రైనేజీ ఓవర్‌ఫ్లో అవుతోంది. స్లమ్ ఏరియాలో ఎంతోమంది బీద ప్రజానీకం ఉన్నారు. కొన్ని స్లమ్ ఏరియాస్‌లో అసలు డ్రైనేజీనే లేదు. ఉన్నచోట్ల డ్రైనేజీ ఓవర్ ఫ్లో అయి నానా రకాల వ్యాధులు వస్తున్నాయి. చాలా మంది చనిపోవడం జరుగుతోంది. ఇది వరకు కూడా హౌసు ద్వారా నేను ఎన్నోసార్లు మీ దృష్టికి తీసుకురావడం జరిగింది [illegible] కంపెనీ ఉంది. ఆ [illegible] నుంచి వచ్చే పొల్యూటెడ్ వాటర్ చుట్టుప్రక్కల ప్రాంలకు వదిలేస్తున్నారు. ఆ మురికినీరు డ్రైనేజీ నీరుతో కలిసి కాలనీలలో పొంగిపోతున్నది. ఈ విషయం కూడా ప్రభుత్వతా దృష్టికి [illegible]గావడం జరిగింది. అయినా కూడా ప్రభుత్వం స్పందించడం లేదు. ఇప్పటికయినా స్పందించి మానవతా దృష్టితో చూడాలని మనవి చేస్తున్నాను. ఎంతోమంది మనుషులు చనిపోతున్నారు. మహిళలకు ఎంతో బాధ కలుగుతోంది. కనుక డ్రైనేజీ విషయంలోనూ, రోడ్ల విషయంలోనూ కూడా తక్షణమే ప్రభుత్వం రు.25కోట్లు రూపాయలు శాంక్షన్ చేసి ఈ రెండు కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని కోరుతున్నాను.

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب شہر حیدرآباد کسی زمانے میں فرخندہ آباد کہلاتا تھا۔ اسکی تہذیب اسکا نمونہ خود آپ ہے۔ لیکن آج گندی سیاست کی وجہ سے شہر حیدرآباد کو تباہ کر کے رکھ دیا گیا ہے۔ اس شہر کو ۷ برسوں سے یکسر نظرانداز کر دیا گیا۔ ۱۹۸۶ء میں بلدیہ کے ایکشن ہوئے اسمیں عوام نے اپنے نمائندوں کو منتخب کیا اور ایک باڈی بنائی گئی۔ اس باڈی میں مجلس اتحادالمسلمین کی اکثریت اور کانگریس کا تعاون شامل رہا۔ لیکن اسوقت کسی حکومت نے محض مجلس اتحادالمسلمین اور کانگریس کے اتحاد کی وجہ سے شہر حیدرآباد کے بلدیہ کے جو اختیارات تھے وہ سب حکومت نے کھینچ لیئے تھے۔ اس اسمبلی میں عددی طاقت کی بنیاد پر نئے نئے جی اوز نکال کر پیشہ وارانہ ٹیکس کو بلدیہ سے نکال لیا گیا اور ڈرینیج سسٹم کو الگ کر دیا گیا۔ اب آندھرا پردیش میں کانگریس کی حکومت برسراقتدار آئی ہے۔ عوام کو کچھ توقعات پیدا ہو گئی ہیں۔ واقعی حیدرآباد کیلئے کچھ کام ہونے والا ہے۔ یہ صحیح ہے کہ آپ کو ایک دیوالیہ حکومت ملی لیکن آپ کو بھی اقتدار مل کر ایک سال کا عرصہ ہو رہا ہے۔ آپ نے بلدیہ کو کوئی فنڈس نہیں دیا۔ اسمیں شک نہیں کہ بلدیہ میں بعض بدعنوانیاں ہیں۔ کیا حکومت اتنی کمزور ہے کہ ان بدعنوانیوں کو روک نہیں سکتی۔ ابھی ہمارے ایک لائق دوست نے کہا کہ بلدیہ کے اندر کرپشن ہے۔ اس سڑکوں کی مرمت کیلئے حکومت پی ڈبلیو ڈی کو پیسہ دے کر سڑکیں بنانا چاہتی ہے۔ میں کہونگا کہ پی ڈبلیو ڈی کے اندر جتنا کرپشن ہے کوئی دوسرے محکمہ میں نہیں ہے اس بات کی انکوائری کروائی جائے۔ ایک نامینیشن کے نام پر کئی لاکھوں، کروڑوں روپیوں کا کرپشن چلتا ہے۔ اس سے ملک تباہ و برباد ہو جا رہا ہے۔ اس کی سختی کے ساتھ مخالفت کرتا ہوں۔ شہر حیدرآباد ایک میونسپل کارپوریشن ہے اسکو فنڈس دیا جانا چاہیئے۔ اگر کوئی اس فنڈس کو غلط استعمال کر رہا ہے تو اس پر نگرانی رکھیں سرکاری عہدہ داروں پر بھی نظر رکھیں۔ آپ کا کام ہے کہ شہر حیدرآباد کو اچھے سے اچھا بنائیں۔ ہر

شخص جب ایک مرتبہ حیدرآباد آتا ہے تو اسے چھوڑنا نہیں چاہتا ہے ۔ آندھرا، کرناٹک
اور ہندوستان کے کسی علاقہ سے بھی حیدرآباد آتا ہے تو وہ اپنا گھر بنالیتا ہے لیکن اسکو
اچھا خوبصورت بنانے کی کوئی کوشش نہیں کرتا ۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی نے
سڑکوں کو کشادہ بنانے کا کام شروع کیا ۔ کل بھی میں نے اپنی تقریر میں یہی کہا تھا اور آج بھی
چیف منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ اس اتھارٹی کو معقول رقم دیں ۔ اس اتھارٹی
کو کم سے کم ہر سال ۱۰ کروڑ روپیہ گرانٹ دیں تاکہ پرانے شہر کو خوبصورت اور گندہ بستیوں کی گندگی کو
کو دور کرسکیں اور سڑکوں کی مرمت کرسکیں ۔ سڑکوں کی حالت دیکھیں تو معلوم ہوگا کہ سڑکوں کے اندر
جگہ جگہ گڑھے پڑے ہوئے ہیں ۔ جب جنت حسین صاحب بلدیہ کے کمشنر بن کر آئے تھے اسوقت
مسٹر رنگاراؤ صاحب بلدیہ کے منسٹر تھے اسوقت انھوں نے بلدیہ کی ایک میٹنگ بلوائی تھی ۔ روڈس
کی درستگی کیلئے اسوقت جنت حسین صاحب نے کہا تھا کہ ان سڑکوں کی مرمت کیلئے ۲ کروڑ روپیہ
کی ضرورت ہے لیکن آج حکومت کی غفلت کی وجہ سے ۲ کروڑ روپیہ کی بجائے ۳ کروڑ ۴۸
لاکھ روپیہ کا خرچہ آرہا ہے ۔ ایک سال کے عرصہ میں ایک کروڑ ۴۸ لاکھ روپیہ کا اضافہ خرچ آرہا ہے
کم سے کم روڈس کی درستگی کیلئے متعلقہ وزیر یا چیف منسٹر اسی ایوان میں ۳ کروڑ ۴۸ لاکھ روپیوں
کی منظوری کا اعلان کریں تاکہ بلدیہ کے اندر جلد سے جلد کام ہوسکیں ۔ ڈرینیج کا سسٹم شہر حیدرآباد
میں جبکہ یہاں کی آبادی ۵ لاکھ تھی اس آبادی کے لحاظ سے یہ سسٹم بنایا گیا تھا ۔ اب آبادی میں
اضافہ ہوگیا ہے ۔ ڈرینیج کی موریوں کا لوڈ بڑھ گیا ہے ۔ کمرشیل کامپلکس نئے نئے بنتے جارہے ہیں ۔
ان کے پاس کا کوئی بائی لاس نہیں ہے کوئی پارکنگ سسٹم نہیں ہے ۔ کوئی ایلکسیٹڈ یا ڈی کا دخل نہیں
ہے ۔ یہ سب دیکھنے کی ذمہ داری گورنمنٹ آفیسرس کی ہیں ۔ بغیر بلدیہ کی اجازت کے کامپلکس جو
بنائے جارہے ہیں اسکی انکوائری کیلئے اسی ہاؤز نے ایک کمیٹی قائم کی تھی لیکن ابھی اس کمیٹی کی رپورٹ
نہیں آئی ہے ۔ بلدیہ سے ڈرینیج کا جو کام ہوتا تھا اب یہ کام بلدیہ سے لے لیا گیا ہے کیونکہ ورلڈ بینک سے

کچھ رقم لینے کے بہانے یہ کیا گیا۔ واٹر ورکس اور ڈرینیج کو ملا کر ایک سیوریج بورڈ بنایا گیا اس توقع پر کہ ورلڈ بینک سے ۲ کروڑ روپیہ یا ایک کروڑ ۷۵ لاکھ روپیہ لون ملنے والا تھا لیکن ۲ سال کا عرصہ ہو گیا کوئی لون نہیں ملا یہ وعدہ بھی ایک معشوقہ کا وعدہ رہا جو کبھی وفا نہیں ہوتا۔ ڈرینیج خراب ہونے کی وجہ شہر حیدرآباد کے سلم علاقوں کا ایسا حال ہو گیا ہے کہ اگر منسٹر صاحبین کا ایک کتا سلم علاقوں میں لا کر باندھ دیں تو وہ صبح میں بدبو کی وجہ سے مر جائیگا۔ اس غلیظ بدبو میں انسان رہتے ہیں۔ شہر حیدرآباد میں کوئی ڈرینیج سسٹم نہیں ہے۔ سڑکوں کی حالت یہ ہے کہ سڑکوں میں دو، دو فٹ اور چار، چار فٹ گڑھے پڑے ہوئے ہیں، لائیٹ سسٹم نہیں ہے۔ الکٹریسٹی ڈپارٹمنٹ والے یہ کہتے ہیں کہ گلیوں میں جو لائیٹ لگائی جاتی ہے اس کا پیسہ بلدیہ والے دینا چاہئے تو لائیٹ گلیوں میں لگائی جائیگی۔ حیدرآباد اب ونستھلی پورم، شمس آباد، حیات نگر تک پھیل گیا ہے۔ یہاں پر جو بھی حکومت آتی ہے شہر کیلئے کوئی کام کرنا نہیں چاہتی ہے۔ کم سے کم بلدیہ کیلئے ۲۵ کروڑ دیں تاکہ کچھ کام ہو سکے۔ آپ یہ ثابت کر کے دکھا دیں کہ شہر حیدرآباد کے اندر کچھ کام کرنا چاہتے ہیں۔ میونسپل منسٹر صاحب اور چیف منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ اس اسمبلی میں بلدیہ کیلئے بجٹ کا اعلان کریں۔

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడే మన గౌరవ సభ్యులందరు హైద్రాబాద్ నగరంలోని దుస్థితి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. హైద్రాబాద్ మన రాష్ట్రానికి కేంద్రం అయిన నగరం. ఈ రోజు రోడ్ల పరిస్థితి ఒకసారి చూసినట్లయితే మనం నిత్యం ప్రయాణం చేస్తూ ఇబ్బందిపడే పరిస్థితి అర్థం అవుతుంది. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో కూడా హైద్రాబాద్ నగర అభివృద్ధి కోసం సముచితమైన వనరుల విషయంలో న్యాయం చేయలేదని కొందరు గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే గతంలో హైద్రాబాద్ నగరంలో ఫిలిం డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో చర్చించి కొంత రోడ్స్ వైడనింగ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాకపోతే దురదృష్టవశాత్తూ కార్పొరేషన్ ఎన్నికల తరువాత అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడింది. ప్రస్తుత పరిస్థితి ఒకసారి ఆలోచించినట్లయితే ఈ మధ్యకాలంలో ప్రభుత్వం ఒక 4 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి శాఖ ద్వారా నేరుగా హైద్రాబాద్ నగరంలోని రోడ్ల కార్యక్రమం చేస్తామని చెప్పడం జరిగింది. నేను మంత్రివర్యులను కోరేది ఇక్కడ ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకున్న ఒక కార్పొరేషన్ వున్నది. కార్పొరేషన్ ద్వారా వారు చేయించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఒకవేళ కార్పొరేషన్‌లో అవినీతి జరిగినా, అక్రమం జరిగినా ఇప్పుడు అమానుల్లాఖాన్ గారు చెప్పినట్టు విచారణ జరిపించాలి. అధికారులను ప్రజాప్రతినిధులను తప్పు చేసిన వాళ్ళను సస్పెండ్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉన్నది. కానీ అనేక సంవత్సరాల తరువాత కార్పొరేషన్ ఎన్నికలు జరిగిన తరువాత ఒక ప్రజాస్వామ్య పద్ధతి ద్వారా ఎన్నుకున్న సంస్థ ఉండగా నేరుగా ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఈ పనులు చేయించడం అనేది ఒక కంట్రాక్టరుకు కానీ లేక ఇరువురు వ్యక్తులకు గానీ మేలుగా ఉంటుంది గానీ మొత్తం ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకున్న కార్పొరేషన్‌ను అగౌరవ పరిచినట్లు వుంటుంది. ఈవిధంగా చేయకుండా మంత్రిగారు స్పష్టమైన ప్రకటన చేయాలి. నేరుగా సంస్థ మంజూరు చేసిన వనరుల ద్వారా చేయించాల్సిన అవసరమున్నదని కోరుతున్నాను. అదేవిధంగా హైద్రాబాద్ నగరానికి సంబంధించిన విషయంలో మనం మొదటి స్టేజ్ పట్టణాలకు ప్రపంచ బ్యాంక్ సహాయం కానీ, ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా కానీ, కేంద్ర ప్రభుత్వం ద్వారా కానీ ఒక స్పష్టమైన ప్రాజెక్టును తయారుచేసుకుని గతంలో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ రోజు నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబ ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతోటి, అదేవిధంగా వరల్డ్ బ్యాంక్ అధికారులతోటి వెంటనే ఒక 10 కోట్ల రూపాయలు హైద్రాబాద్ నగర రోడ్ల మరమ్మతు కోసం యివ్వవలసిందిగా నేను డిమాండ్ చేస్తున్నాను.

డ్రైనేజ్ పరిస్థితి చూసినట్లయితే అసెంబ్లీ ముందే డ్రైనేజ్ ఏవిధంగా పారుతున్నదో వస్తూ వస్తూ మనం చూస్తున్నాము. అజమాయిషీ తప్పిన కార్పొరేషన్‌లో పనిచేయుచున్న అధికారులు ఏమాత్రం రెస్పాన్సిబులిటీ లేకుండా, బాధ్య విస్మరించి ప్రవర్తిస్తున్న పరిస్థితి ఉన్నది. దీని విషయంలో కూడా ప్రభుత్వం చర్య తీసుకుని హైద్రాబాద్ నగర రోడ్ల మరమ్మతు కోసం 10 కోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేసి కార్పొరేషన్ స్థాయి సంఘాలను ఏర్పాటుచేసి, కార్పొరేషన్ స్థాయిలోనే ఈ కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری سید سجاد :- اسپیکر صاحب، شہر حیدرآباد کے روڈس کے تعلق سے آپ کو توجہ دلانا چاہتا ہوں کہ آج کوئی بھی آدمی سیکل پر محفوظ نہیں جا سکتا۔ بلدیہ کیلئے کوئی حکومت کی جانب سے گرانٹ نہیں مل رہی ہے۔ چیف منسٹر صاحب خود حیدرآباد سے تعلق رکھتے ہیں انکا حلقہ بھی شہر حیدرآباد ہی ہے۔ لیکن شہر کی ترقی کیلئے توجہ نہیں دے رہے ہیں۔ میرے جو فاضل دوست ہیں انکا ہضمہ ہضم نہیں ہوتا جب تک ہماری پارٹی پارٹی کا نام نہ لیں۔ میں کھلا آپ کو یہ بتانا چاہتا ہوں کہ جو بھی بلدیہ میں پیسہ بچتا ہے کمشنر کو اختیارات ہیں کہ وہ اپنے طور پر ۲ لاکھ کا کام کروا سکتا ہے کسی منتخبہ نمائندوں کے مشورے کے بغیر۔ کمشنر اپنی من مانی کر رہے ہیں۔ گورنمنٹ جی او نکال کر دو، دو لاکھ روپیوں کا کام خود کمشنر کروا رہے ہیں۔ اس لئے ہماری فاضل آمدنی نہیں ہے۔ جو بھی آمدنی ہوتی ہے وہ بلدیہ کے عملہ کی تنخواہوں میں صرف ہو جاتی ہے اور انکے ٹی اے، ڈی اے اور لائبریز پر خرچ ہو جاتا ہے۔ بلدیہ کے سارے اختیارات چھین لیا گیا ہے۔ بلدیہ کو ایک بیوہ بنا کر رکھ دیا گیا۔ بلدیہ کو صرف جھاڑو دینے کیلئے رکھ دیا گیا ہے۔ بلدیہ سے کوئی کام نہیں ہو رہا ہے۔ چیف منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ بلدیہ کو جو ایک ہزار کروڑ روپیئے کی آمدنی ہے اس میں سے ۲۵ فیصد شہر حیدرآباد کی سڑکوں اور دوسری چیزوں پر خرچ کرنا چاہیئے۔ یہ آندھرا پردیش کا صدر مقام ہے۔ یہاں پر جو بھی ایرپورٹ سے اتر کر حیدرآباد آتے ہیں یہاں دیکھکر وہ شرمندہ ہو جاتے ہیں۔ چیف منسٹر صاحب شہر حیدرآباد کی ترقی کیلئے کسی سیاسی بھید بھاؤ کے کام کریں۔ شہر کی ترقی کے لئے ہم سب ملکر کام کرینگے۔

کارپوریشن کے اندر ہماری پارٹی اقتدار میں ہے ہم عوام کی خدمت کرنا چاہتے ہیں ۔ میں منسٹر صاحب، چیف منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ وہ بلدیہ کے لئے بجٹ کا اعلان کریں ۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ جناب اسپیکر صاحب ہماری پارٹی کے قائد مسٹر امان اللہ خان صاحب نے بلدیہ پر تفصیلی بحث کی ہے اور مسٹر پی جناردھن ریڈی صاحب نے بھی تفصیلی روشنی ڈالی ہے ۔

مسٹر اسپیکر :۔ بھینس حیدرآباد میں زیادہ گڑبڑی کر رہے ہیں ۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ بھینس تو گڑبڑی کر رہے ہیں ۔ میری گزارش ہے کہ کم سے کم ان لوگوں کو شہر حیدرآباد سٹی سے دور ایک شیڈ بنا کر دیدیں تو اچھا ہوگا۔ وہ یقیناً جانے کیلئے تیار ہیں ۔ اسوقت شہر حیدرآباد کی روڈس اور ڈرنیج کا کیا حال ہوگیا ہے ۔ جدھر دیکھو سڑکوں میں گڑھے پڑے ہوئے ہیں ۔ اور ہر طرف ڈرنیج میں سے پانی ابل رہا ہے ۔ شہر کی حالت بالکل خراب ہوگئی ہے اسمیں کوئی دو رائے نہیں ہوسکتی ۔ شہر حیدرآباد کے پورے روڈس اور خاص کر اولڈ سٹی کی حالت تو بالکل خراب ہوگئی ہے ۔ ہر جگہ سے پانی ابل رہا ہے خاص کر میں چیف منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ اولڈ سٹی کی ترقی کے لئے جو قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی بنائی گئی تھی اسکی ایک میٹنگ سابق حکومت تلگو دیشم نے رکھی تھی ۔ اسکو جو بھی بجٹ الاٹ کیا جاتا ہے اسکو حسب منشاء خرچ کیا جاتا ہے ۔ اس اتھارٹی کو ۶ کروڑ روپیہ الاٹ کیا گیا تھا ۔ ۲ کروڑ روپیہ قلی قطب شاہ کی بلڈنگ کیلئے، ایک کروڑ پچاس لاکھ روپیہ ٹولس و چمن بنانے کے لئے اور ایک کروڑ بیس لاکھ روپیہ رنگ روڈ بنانے کے لئے الاٹ کر دیئے گئے ۔ بتایئے یہ کہاں کا انصاف ہے ۔ اولڈ سٹی کی ترقی کیلئے جو پیسہ دیا جاتا ہے وہ ایسا ہی خرچ کیا جاتا ہے ۔ اولڈ سٹی کیسے ترقی کریگا یہاں کا کام کیسے ہوگا ۔ جیل کی دیوار اونچا کرنے کے لئے کیونکہ جیل سے

قیدیاں بھاگ رہے ہیں اسکی دیوار اونچا کرنے کیلئے قلی قطب شاہ کا پیسہ لیا جارہا ہے۔ کیا پولیس اور جیل کا بجٹ نہیں ہے؟ یہاں پر کانگریس حکومت اقتدار پر آکر تقریباً ۱۰، ۱۱ مہینے ہوگئے ہیں قلی قطب شاہ کی ایک میٹنگ نہیں ہوئی۔ اس اتھارٹی کے جو انچارج ہیں وہ من مانی کام کررہے ہیں۔ میں نے اس تعلق سے کئی لیٹر لکھا آج تک کوئی جواب نہیں آیا۔ حکومت کے جو بھی آفیسر کام کرانا چاہتے ہیں وہ کام ہوجاتا ہے۔ اولڈ سٹی کے اندر جو اسٹیڈیم بنایا گیا ہے اسکا نام قلی قطب شاہ اسٹیڈیم ہے ایسا اسٹیڈیم ساری دنیا میں نہیں ہے۔ آپ کو معلوم ہونا چاہیئے کہ اسٹیڈیم جو بنایا جاتا ہے وہ جنوب اور شمال میں ہوتا ہے لیکن یہاں کا اسٹیڈیم مشرق اور مغرب میں ہے۔ جو بھی مغرب سے کھیلتا ہے ان کھلاڑیوں پر سورج کی شعاعیں منہ پر پڑتی ہیں وہ ہار جاتا ہے اور جو بھی مشرق کی طرف سے کھیلتے ہیں ان کھلاڑیوں کے منہ پر سورج کی شعاعیں پڑتی ہیں۔ وہ بھی ہار جاتے ہیں۔ یہ تو اولڈ سٹی میں کام ہورہا ہے۔ چارمینار سے جو روڈ کو بڑھایا جارہا ہے درمیان میں بلاک بنائے جارہے ہیں پھر روڈ چوڑی کرنے کا مقصد ہی ختم ہوگیا۔ پھر سڑک کیسی چوڑی ہوگی۔ اولڈ سٹی کی ترقی کیلئے جو اتھارٹی بنائی گئی ہے اسمیں یاقوت پورہ، چارمینار، چندرائن گٹہ، مہاراج گنج اور کاروان کے ایم ایل ایز کی رائے لیں اور کام کروائیں۔ قلی قطب شاہ سے منظوری لیکر شمس آباد تک پلاننگ کی جارہی ہے۔ اور ادھر حیات نگر تک اسکا پیسہ استعمال کیا جارہا ہے۔ یہ پیسہ کدھر کدھر استعمال ہوگا۔ جب ہم لیٹر دیتے ہیں تو کوئی کام نہیں ہورہا ہے۔ اخباروں میں آیا کہ مدین محل کھلا رہنے کی وجہ سے ایک آدمی گر کر مرگیا ہے۔ ایسے کتنے لوگوں کو مار دینا چاہتے ہیں۔ میں چیف منسٹر صاحب سے گذارش کرتا ہوں کہ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کی ایک میٹنگ رکھیں اور اس میں ہمیں بھی مدعو کریں ہم لوگ اس میں کیا کیا خامیاں ہیں بتائیں گے۔ آپ سٹی کی ترقی کیلئے سوچیں اور ہم بھی سٹی کی ترقی کیلئے آپ کے ساتھ ہیں۔

11.20 ఉ

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికింద్రాబాద్):- అధ్యక్షా, మన జంటనగరాలలో రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. గత ఏడు ఏండ్లుగా రోడ్లు వేయకపోవడమేగాకుండా ఉన్న రోడ్లకు కూడా మరమ్మతులు జరుగనందున, రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. ఈ విషయంలో, గత ప్రభుత్వం ఉన్నప్పుడు ధర్నాలు కూడా చేయడం జరిగింది. మామూలు ప్రజానీకము యీ రోడ్లమీద వెళ్లడం ఎంతో కష్టంగా ఉంది. గర్భిణీ స్త్రీలు, వ్యాధులతో బాధపడుతున్నవారు, వృద్ధులకు యీ రోడ్ల మీద వెళ్లాలంటే ఎంతో కష్టంగా వుంటున్నదని మీ దృష్టికి తెస్తున్నాను, వారేకాదు, స్కూలు పిల్లలకు కూడా ఎంతో కష్టంగా వుంటున్నది. పాట్ హోల్స్ మీద కవర్స్ కూడా వుండడం లేదు. రోడ్లు ఆ విధమైన అధ్వాన్న పరిస్థితిలో వుంటే వెహికల్స్ పోయేది ఎట్లా? జంటనగరాలలో వెహికల్ ట్రాఫిక్ చాలా ఇంక్రీజ్ అయింది. అది దృష్టిలో పెట్టుకుని రోడ్లను వెంటనే మరమ్మతు చేయించాలి. వాటిని ఆర్ అండ్ బికి అయినా యిచ్చి చేయిస్తే బాగుంటుంది. ఎందుకంటే వెహికల్స్ పెరగడముతో ట్రాఫిక్ రద్దీ ఎక్కువ అయింది. దానివల్ల యాక్సిడెంట్స్ కూడా జరుగుతున్నాయి. యాక్సిడెంట్సుతో ప్రజలు ఎన్నో యిబ్బందులు పడుతున్నారు. ఎక్కడ చూసినా రోడ్లు బాగాలేని పరిస్థితి ఉంది. మరొకప్రక్క డ్రైనేజ్ విషయం కూడా బాగా లేదు. ఈ సందర్భములో ప్రభుత్వ దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. మొదట డ్రైనేజ్‌కు సంబంధించిన పనులు చేసిన తరువాత రోడ్లు వేస్తే బాగుంటుంది. ఎందుకంటే, రోడ్లు వేసిన తరువాత డ్రైనేజ్ పనుల కొరకు వాటిని త్రవ్వడం వల్ల అవి యథాతథంగా తయారవుతున్నాయి. అందుకని డ్రైనేజ్ పనులు పూర్తి చేసిన తరువాత- రెండు నెలల తరువాత- రోడ్లు వేస్తే బాగుంటుంది. పోతే గ్యారంటీ యివ్వగలిగిన కాంట్రాక్టర్సుకు మాత్రమే వర్క్సు యివ్వాలి. లేకపోతే రోడ్లు వేసిన తరువాత ఒక వర్షం పడితే అవి కొట్టుకుపోతున్నాయి. మినిస్టరుగారి దృష్టికి తెస్తున్నాను. గ్యారంటీ తీసుకున్న తరువాతనే కాంట్రాక్టర్లకు పనులు యివ్వాలి. రోడ్ల విషయములో గానీ డ్రైనేజ్ విషయములోగానీ గమనించవలసిన విషయం మరొకటి ఉంది. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనులో ఒకరికి ఒకరికి మధ్యన కో ఆర్డినేషన్ లేకుండా ఉంది. రోడ్ల విషయంలో గానీ డ్రైనేజ్ విషయంలోగానీ, వాటర్‌వర్క్సు విషయంలోగానీ కో ఆర్డినేషను లేకుండా ఎవరి పనులు వారు చేసుకుంటూ పోతున్నారు. వాటి అన్నింటినీ ఒకే గొడుగు క్రిందకు తెచ్చి పనులు చేయిస్తే బాగుంటుంది. పోతే స్పెషల్ ఫండ్సు యిస్తామని చీఫ్ మినిస్టరుగారు యిదివరలో ఎస్యూరెన్సు యిచ్చారు. అది దృష్టిలో పెట్టుకుని కనీసం 25 కోట్లు అయినా, ఎట్టి పరిస్థితులలోను జంటనగరాల కొరకు కేటాయించకపోతే ఈ పనులు

అన్నీ తక్షణమే చేయిస్తే బాగుంటుందని మినిస్టరు గారు దృష్టికి తెస్తున్నాను. వాటి కొరకు స్పెషల్ ఫండ్సు చీఫ్ మినిస్టరుగారు యిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీమతి కె. ప్రతిభా భారతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ఉ.11.30

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ఇప్పటివరకు గౌరవ సభ్యులు ఈ నగరంలో ఉన్నటువంటి రోడ్లు, డ్రెయినేజీ దుస్థితి గురించి చాలా వివరించారు. మన కళ్ళకు కట్టినట్టు కనిపిస్తూనే ఉన్నాయి. పెద్ద రోడ్లు 1500 కిలోమీటర్లు ఉంటే చిల్లర రోడ్లు సుమారుగా 1500 కిలోమీటర్ల వరకూ ఉన్నాయి. అంటే దాదాపు 3 వేల కిలోమీటర్ల రోడ్లు ఈ కార్పొరేషను ఏరియాలో ఉన్నాయి ని మనకు అర్థం అవుతుంది. అట్లాగే ఈ డ్రెయినేజీ విషయానికి వచ్చేటప్పటికి 556 కిలోమీటర్ల దూరంలో ఇప్పటికి డ్రెయినేజీ సిస్టం ఉంది కానీ ఇంకా స్లమ్ ఏరియాలోను, ఇతరత్రా సందులు, గొందులు అవన్నీ కలుపుకుంటే మరొక 400 కిలోమీటర్ల వరకు వీరు డ్రెయినేజీ సిస్టంను వేయవలసిన అవసరం ఉంది. అవి చేయవలసిన పనులు, వాటి దుస్థితి గురించి గౌరవ సభ్యులు చెప్పారు. అవన్నీ మనం కళ్ళతో చూస్తున్నాము. మా ఎం.ఎల్.ఎ క్వార్టర్సులో డ్రెయినేజీ సిస్టం అవుట్ ఆఫ్ ఆర్డరు అయిపోయింది. బషీర్‌బాగ్ చౌరస్తాలో కూడా రోడ్లు ఈ వేళ ఎంతో అధ్వాన్నంగా ఉన్నాయి. సందులు గొందులు అయితే చెప్పడానికి వీలు లేదు. పైగా ఈ డిపార్టుమెంట్సు మధ్య సమన్వయం ఉండడం లేదు. ఉదాహరణకు డ్రెయినేజీ వారు వస్తున్నారు. రోడ్లను త్రవ్విపోతున్నారు. పెద్ద గుంతలుగా ఉంటున్నాయి. వారు పూడ్చరు. నీళ్ళ నల్లాల కోసం త్రవ్వుతున్నారు, దానిని అట్లాగే వదులుతున్నారు. ఈ డిపార్టుమెంట్సు మధ్య సమన్వయం అనేది లేక ఇదంతా అవుతున్నది. వీటన్నింటి విషయంలో ఎంత డబ్బు ఖర్చు అవుతుంది, ఏమిటి అని ఈ ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన ఉందా? ఇది మొత్తం మునిసిపల్ కార్పొరేషను బాధ్యత అని దానిమీద వదిలివేయడం న్యాయంగా ఉండదు. రాష్ట్ర హెడ్‌క్వార్టర్సు కనుక రాష్ట్ర ప్రభుత్వం దీనిలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసి ఉంటుంది. ఇప్పటికే కార్పొరేషను వారు రోడ్ల కోసం 15 కోట్ల వరకు డబ్బు అడిగారు. డ్రెయినేజీ కోసం అందులో లేదు. డ్రెయినేజీ గురించి ఇంకొక 15 కోట్ల రూపాయలు అయినా అవుతాయి. దాదాపు 30 కోట్ల రూపాయలకు తగ్గకుండా వెంటనే మీరు పెట్టుకుంటే డ్రెయినేజీ, రోడ్లు ఒక దారికి వస్తాయి. దీనికి ఎల్.ఐ.సి నుంచి కానీ వరల్డు బ్యాంకు నుంచి కానీ ప్రపంచంలోని ఇతర దేశాల సహాయం ఏమైనా ఉంటే దానిద్వారా కానీ అవన్నీ తీసుకొనడానికి ప్రయత్నం చేయండి. స్పెషల్ గ్రాంట్సు అయినా ఇచ్చి, స్పెషల్ ఎలాట్‌మెంటు అయినా

జరిపి ముఖ్యమంత్రిగారు దీనిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆదర్శంగా ఉండేట్లు చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, నాకన్నా ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. నేను పెద్దగా చెప్పకుండా కొన్ని ముఖ్యమైన పాయింట్లు మీ దృష్టికి తీసుకుని వస్తాను. రోడ్ల విషయం మనవి చేస్తాను. సికింద్రాబాద్ రైల్వే స్టేషను నుంచి బయలుదేరి ముషీరాబాద్ ద్వారా నారాయణగూడ, సుల్తాన్ బజారు పోయే మెయిన్ రోడ్డు పూర్తిగా దాదాపు 5 సంవత్సరాలుగా రిపేర్సు లేకుండా ఉంది. అంతేగాకుండా ప్రాగాటూల్సు నుంచి బయలుదేరే రోడ్డు కూడా అదేవిధంగా ఉంది. ఒక రోడ్డు అని కాదు కొంచెము ఇంచుమించుగా అన్ని రోడ్లు అలాగే ఉన్నాయి. సెక్రటేరియట్ నుంచి పోయే రోడ్డు, ఓల్డు సిటీలో ఉన్న రోడ్లు అన్నీ అలాగే ఉన్నాయి. సెక్రటేరియట్ నుంచి పోయే రోడ్డు, ఓల్డు సిటీ ఉన్న రోడ్లు అన్నీ అలాగే ఉన్నాయి. దాదాపు 5,6 సంవత్సరాల నుంచి గంపెడు మట్టి పోయకుండా, రిపేర్సు లేకుండా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అంతేగాకుండా చార్మినార్ చౌరాస్తా దగ్గర, కోటి దగ్గర సబ్‌వేస్ చేయాలని మునిసిపల్ కార్పొరేషను పని చేబట్టి ఇప్పటికి దాదాపు 4 సంవత్సరాలు అయింది. కానీ ఇంతవరకు ఆ పని పూర్తి కాలేదు. కొంతపని చేయడం జరిగింది, అసంపూర్తిగా ఉంది. రోడ్ల విషయం చాలామంది గౌరవ సభ్యులు చెప్పారు కనుక ఆ విషయం వదిలిపెట్టి డ్రెయినేజీ విషయానికి వస్తాను. ఎప్పుడో 20, 30 సంవత్సరాల క్రితం హైదరాబాద్‌లో డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది. కాని ఆనాడు 5 లక్షల జనాభా గల హైదరాబాద్ నగరం ఈనాడు దాదాపుగా 35 లక్షల వరకు పెరిగింది. ఈనాడు హైదరాబాద్ నగరంలో ఎక్కడ చూసినా మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ కడుతున్నారు. వారంతా మునిసిపల్ కార్పొరేషనుకు కాని, ప్రభుత్వానికి కాని చట్టపరంగా చెల్లించవలసిన రుసుము చెల్లించకుండా దొంగతనముగా ఆ డ్రైనేజిలో కలుపుతున్నారని, నేను ఫిర్యాదు చేయడం జరిగింది. అడిక్‌మెట్‌లో ఇదేవిధంగా $2^1/_2$ లక్షల రూపాయల రుసుము చెల్లించకుండా మల్టీ స్టోరీడ్ బిల్డింగ్సు వారు రాత్రి 12 గంటలకు కనెక్షను కలిపితే ఇదే మునిసిపల్ కార్పొరేషనుకు, డ్రెయినేజీ వారికి నేను ఫిర్యాదు చేయడం జరిగింది. కాని దానిమీద ఇంతవరకు చర్య తీసుకోలేదు. నా ముషీరాబాద్ నియోజకవర్గంలోని బాపూనగరంలోని ప్రజలకు ఇంతవరకు పక్కా డ్రెయినేజీ వ్యవస్థ లేదు. మొన్న వర్షం వచ్చినప్పుడు అసెంబ్లీ నుంచి బయలుదేరేప్పుడు- దాదాపుగా రెండు గంటలు ఇక్కడే ఉండి బయలుదేరినప్పుడు ఏ మంత్రి కారు చూసినా స్పీకరుగారి కారు చూసినా, చివరకు శాసనసభ్యుల కార్లు కూడా పోలేకుండా ఈ రోడ్డు అంతా బంద్

అయింది. మళ్లీ ఇంకొక రోడ్డుకుపోతే అది బంద్. ఏ రోడ్డు చూసినా నీళ్ళమయం అయిపోయింది. రోజూ ఇంజనీర్లు ఎన్నో కారులు, జీపులు వేసుకుని తిరుగుతూ ఉంటారు, ఈ విషయం వారికి తెలియదా? ఈ రోడ్లు ఈవిధంగా ఉన్నాయని చెప్పి వారికి తెలియదా ఎప్పుడైనా వర్షాకాలం కన్నా ముందు సివరేజి డ్రెయిను కాని స్టార్మ్ వాటర్ డ్రెయిను కాని మొత్తం సమూలంగా క్లీన్ చేయవలసిన అవసరం ఉంది. దీనిమీద ఎంత డబ్బు ఖర్చుచేశారో ఒకసారి లెక్కలు తెప్పించమని మంత్రిగారిని కోరుతున్నాను. ఎక్కడ చూసినా డ్రెయినేజీ కుప్పలు పడి ఉంటాయి. దానిని తొలగించడం వారి పని కాదని అంటారు. ఎప్పుడైనా చిన్నవర్షం వస్తే ఆ మట్టి తిరిగి అందులోనే పడుతుంది. దీనివల్ల లక్షల, కోట్ల రూపాయలు కాంట్రాక్టర్ల వల్ల కాని సిబ్బంది వల్ల కాని దుర్వినియోగం అవుతున్నది. చివరకు మనం డ్రెయినేజీ కవర్లు కూడా వేసుకునే పరిస్థితిలో లేము. మెయిన్ రోడ్ల మీద చిన్న చిన్న పిల్లలు స్కూల్సు వదిలిన తరువాత ఇళ్ళకు క్షేమకరంగా పోవాలంటే ఇబ్బందికరంగా ఉంది. నీళ్లు నిండిపోతాయి. లోపల గుంత ఉందా, డ్రెయినేజీ కవర్ ఉందా లేదా అనే దుస్థితి ఉంది. ఇప్పుడు కాస్ట్ ఐరన్ కవర్స్‌కు బదులు సిమెంటు కవర్సు వాడుతున్నారు. నేను మునిసిపల్ కమిషనర్ గారికి, గతంలో మంత్రిగారికి నేను ఎడ్వయిజు చేశాను! అయ్యా, మీరు ఒకసారి ఢిల్లీలో, బెంగుళూరులో, మద్రాసులో ఎలాగుందో చూడండి అని కోరడం జరిగింది. సిమెంటు కవర్లు ఏవిధంగా పకడ్బందీగా మంచివి, నమ్మకమైనవి, మెరుగైనవి వేస్తున్నారో ఒకసారి అక్కడ చూడండని వారిని కోరడం జరిగింది. అయినా ఈనాటి వరకు కమిషనరు గారు కాని మునిసిపల్ కార్పొరేషనులో ఉన్నటువంటి ఇంజనీర్లు కాని పట్టించుకున్న పాపాన పోలేదు. ఆ సిమెంటు కవర్లు తయారుచేసిన తరువాత 20, 25 రోజులు నీళ్లలో ఉంచితే తప్ప ఆ కవర్లు మెరుగైన కవర్లుగా రావు. కవర్లకు డబ్బులు ఖర్చు చేస్తున్నారు కాని ప్రజలకు ఉపయోగపడే రకంగా లేవు. నేను మంత్రిగారికి ఒక విషయం మనవి చేస్తాను. డ్రెయినేజీ బోర్డు వారు ఎప్పుడు చూసినా, ఏ సమావేశం ఏర్పాటు చేసినా సంబంధిత అధికారులు కాగితాల మీద చూపిస్తున్నారు కాని నిజంగా రోడ్లమీద వెడితే కనీసం లీకేజీని క్లియర్ చేసిన పాపాన పోరు. శాసనసభ ఉన్నా లేకపోయినా మేము ఉదయం లేచినప్పటి నుంచి దాదాపుగా డ్రెయినేజీ లీకేజీ అయిందనో లేకపోతే నీళ్ళు కలుషితం అయినాయనో లేకపోతే డ్రెయినేజీ కవరు లేదనో ఫిర్యాదులు వస్తూ ఉంటాయి. శాసనసభ్యులం అయిన మేము మునిసిపల్ కార్పొరేషను ద్వారా జరగవలసిన పనుల కోసం కార్పొరేటరు దగ్గరకు ఎవరైనా వెడితే పాపం కార్పొరేటరు చెప్పినా చేసే పరిస్థితులలో లేరు. 1986లో మునిసిపల్ కార్పొరేషను ఎలక్షన్సు జరిగిన తరువాత ఇప్పటివరకు ఎంత ఖర్చు

చేశారు, ఎంత తిన్నారు అనే విషయం ఉంది. ఇందులో కోట్ల రూపాయల సిమెంటు స్కాండల్ జరిగింది. గత ప్రభుత్వం ఉన్నప్పుడు కోట్ల రూపాయల స్కాండల్ ఉంది అవి శాసనసభలో చెప్పి హౌసు కమిటీ వేయాలని చాలామంది కోరడం జరిగింది. ఈనాటి వరకు ఆ ఎంక్వయిరీ ఏమి అయిందో తెలియదు. అదేవిధంగా డాంబరు డబ్బాలు అమ్ముకుంటున్నారు, కంకర అమ్ముకుంటున్నారు, ఎక్కడ చూసినా కరప్షను మయం అయిపోయింది. పేదలంతా టాక్సులు కడుతున్నారు, వారు వసూలు చేస్తున్నారు. కాని ప్రజలకు కావలసిన వసతులు సరిగా అందడం లేదు. మునిసిపల్ కార్పొరేషన్‌ను క్రింది నుంచి పైవరకు సమూలంగా ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. కరప్షను పెరిగిపోయింది. కాంట్రాక్టర్లు సరిగా పనిచేయడం లేదు. కాంట్రాక్టర్లను అడిగితే మాకు 3,4 కోట్ల రూపాయలు మునిసిపల్ కార్పొరేషన్ బకాయి ఉందని అంటున్నారు.

గత అయిదు సంవత్సరాలుగా మరీ దురవస్థగా ఉంది. దీని వలన ప్రజల ప్రాణాలకు యిబ్బందిగా ఉంది. డ్రైనేజ్ వ్యవస్థను, త్రాగే మంచినీరు కోసము ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. నెలకు ఒక కోటి 25 లక్షల రూపాయలు వీరికి జీతాలు క్రింద యిస్తూ ఉంటే వీరి వలన ఏమి పని జరుగుతూ ఉందని అడుగుతున్నాను. కాబట్టి మొత్తం మొనిసిపల్ కార్పొరేషనును క్రింది నుంచి పైదాకా ప్రక్షాళన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. గత ప్రభుత్వ కాలములో తెలుగుదేశం ప్రభుత్వ కాములో జంటనగరాల విషయంలో ఏమీ ఆలోచన చేయలేదు. జంటనగరాలను అభివృద్ధి పరచాలని, రోడ్ల మరమ్మతు పనులు చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. మునిసిపల్ కార్పొరేషను విషయంలోను, వాటరు వర్క్సు డిపార్టుమెంటు విషయంలోను, డ్రైనేజ్ వ్యవస్థలో ఉన్నటువంటి దురవస్థను తొలగించకపోతే ప్రజలు ఊరుకోరని, దీనిని సీరియస్‌గా తీసుకుని మంత్రిగారు తగిన శ్రద్ధ వహించి తగినటువంటి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- రాజధాని నగరంలోని రోడ్ల గురించి అందరూ చెప్పారు. యిప్పుడు తమరు నూతనంగా మంత్రి అయ్యారు. మునిసిపల్ కార్పొరేషనులో రెండు కోట్ల రూపాయల మెటీరియల్‌ను కంట్రాక్టర్సు కాజేశారు. దీని విషయంలో అసెంబ్లీలో ప్రశ్న వచ్చింది. దీని మీద మంత్రిగారు వెంటనే చర్యలు తీసుకుని చేస్తామన్నారు. రెండుకోట్ల రూపాయలు రికవరీ కనుక – కంట్రాక్టరు దగ్గర నుంచి రికవరీ చేసినట్లయితే రాజధానిలో రహదార్లు బాగుచేసుకోవడానికి బాగా ఉంటుంది. రెండు కోట్ల రూపాయలు రాబట్టడానికి నూతనంగా అయిన మంత్రిగారు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. రఘుమారెడ్డి :- యిదివరలో మంత్రిగారు శ్రీ చెంగారెడ్డిగారు కొన్ని హామీలు యివ్వడం జరిగింది. నూతనంగా మంత్రి అయిన శ్రీ యం. నరసింహారెడ్డిగారి దృష్టికి తిరిగి తీసుకుని వస్తున్నాను. మలక్‌పేట నుంచి వచ్చే వారికి ట్రాఫిక్ రద్దీ ఎక్కువ అయి చాదర్‌ఘాట్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ రోజూ జామ్ అవుతున్నది. అందువలన మూసీ పైన రెండవ వంతెన కడతామని, దాని గురించి ఎమౌంట్ శాంక్షను అయినదని, దాని గురించి టెండర్సు కాల్‌ఫర్ చేయడం జరిగిందని అప్పటి మంత్రిగారు చెప్పారు. ఈ విషయం అప్పటి మంత్రిగారు జనవరిలో చెప్పారు. కాని యింతవరకు అక్కడ ఏమీ లేదు. ఈ ప్రతిపాదన ఏమైనా వుందా? ఎప్పుడు మొదలు పెడతారు? ఎవరిని అడిగినా ఆఫీసర్సు చెప్పడం లేదు. దిల్‌సుక్‌నగర్ నుంచి ఫ్రూట్ మార్కెట్ వరకు ఉన్నటువంటి రోడ్‌ను వైడెన్ చేయలేదు. అది గడ్డి అన్నారం మునిసిపాలిటీ క్రింద వస్తుంది. అటు యల్‌బి నగర్ వరకు వైడెన్ అయింది. తరువాత యల్‌బి నగర్ నుంచి దిల్‌సుక్‌నగర్ వరకు వైడెన్ కాలేదు. ఒకటిన్నర కిలోమీటర్లు ఉంది. ఓల్డ్ మలక్‌పేటలో శనివారం, ఆదివారం రోజులలో రేసెస్ జరుగుతూ ఉంటాయి. నేను ఓల్డ్ మలక్‌పేటలోనే ఉంటాను. రేసెస్ అయినాక ట్రాఫిక్‌జామ్ అయి అక్కడ ట్రాఫిక్ కదలలేని పరిస్థితి వుంటుంది. చాలాసేపు వెయిట్ చేయవలసి ఉంటూంది. ఆ రోడ్డును కూడా వైడెన్ చేయాలి. యిది చాలా కాలము నుంచి పెండింగులో ఉంది. వాటరు టాంకు రోడ్డు వైడెన్ గురించి ఖులీకుతుబ్‌షాహి సంస్థ శాంక్షను చేసింది, వైడెన్ చేస్తామని అంటున్నారు. కాని యింతవరకు చేపట్టలేదు. జంటనగరాల రోడ్ల అభివృద్ధి గురించి మిగతా సభ్యులు చెప్పినారు. వారి మరమ్మత్తులు, వాటి నిర్వహణ గురించి మీరు ఎక్కడ నుంచి తెస్తారో మాకు తెలియదు, తుఫాను ఏరియాలో కార్యక్రమాలు గురించి వరల్డ్ బ్యాంకు నుంచి లోను తెచ్చారు. అదేవిధముగా వరల్డ్ బ్యాంకు నుంచి తెస్తారో, లేక మరి ఎక్కడ నుంచి తెచ్చినా సరే 20, 30 కోట్ల రూపాయలు తెచ్చి జంటనగరాలలోని రోడ్లను అభివృద్ధి పరచాలని కోరుతున్నాను.

శ్రీ యం. నరసింహారెడ్డి :- గౌరవ సభ్యులు చాలామంది చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నాయన్న విషయంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. హైదరాబాద్ నగరపాలక సంస్థ పరిధిలో 1500 కిలోమీటర్ల పొడవుగల ప్రాముఖ్యమైన పెద్ద రోడ్లు మరియు 556 కిలోమీటర్ల వరదనీటి కాల్వలు ఉన్నాయి. వీటిలో చాలా రోడ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు పూర్వమే ఉన్న రోడ్లు. అప్పట్లో ఇవి సి.సి. రోడ్లుగా ఉండేది. క్రమేపి వీటిని ఆస్ఫాల్ట్ రోడ్లుగా రూపు చెందాయి. కారణం నానాటికి పెరిగిన వాహనాల రద్దీ మరియు వ్యక్తిగత వాహనాల వలన

ఈమార్పు జరిగింది. నిధుల లభ్యాన్ని అనుసరించి ఒక పథకం ప్రకారం ఈ రోడ్ల నిర్వహణ చేపట్టబడుతూ ఉండేది. సామాన్యంగా 5 ఏండ్లకు ఒకసారి ఈ రోడ్లను తిరిగి చేసి నిర్వహించవలసి యుంటుంది. కాని నగరంలో ఈ రోడ్లను ఎప్పటికప్పుడు బాగుచేయలేకపోవడానికి కారణం నగరపాలక సంస్థ హైదరాబాద్‌కుగల ఆర్థిక దుస్థితి మరియు నిధుల కొరత. నగరపాలక సంస్థ హైదరాబాద్ వార్షిక బడ్జెట్‌లో ఈ రోడ్ల నిర్వహణ పద్దుకై ఏటా రూ. 2.00 కోట్లు కేటాయించబడుతూ, 1990-91 సంవత్సరంలో ఈ పద్దును రూ. 3.84 కోట్లుగా పెంచడం జరిగింది. కాబట్టి ఈ పరిమిత ఆదాయపు పరిధిలో హైదరాబాద్ నగరపాలక సంస్థ రోడ్ల నిర్వహణ పనులు చేపట్టడం అత్యంత కష్టంగా పరిణమించింది. ప్రస్తుత కాలపు బడ్జెట్‌లో కేటాయించిన రూ. 3.84 కోట్ల నుండి ఇప్పటికే రూ. 112.70 లక్షల వరకు రోడ్ల మరమ్మతుకై ఖర్చుచేసింది. ఇటీవలి వర్షాకాలంలో సంభవించిన రోడ్లపై గుంటలను, పగుళ్లను చిన్న కంకర రాళ్ళతోనూ, మొరం మట్టితోనూ పూడ్చేటందుకు హైదరాబాద్ నగరపాలక సంస్థ అవసరమైన చర్యలను చేపట్టింది. ప్రారంభదశగా ఈ పని చేసినప్పటికిని వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత క్రమబద్ధమైన పనిని చేసుకొనవలసి యుంది. పాడైపోయిన రోడ్లను బాగు పరచడానికి తిరిగి వాడకానికి ఉపయోగపడేలా చేయడానికి హైదరాబాద్ నగరపాలక సంస్థ రూ.2.42 కోట్ల ఖర్చుకు 110 పనులను మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన సంస్థలకు పనిని కూడా అప్పగించింది. అయితే వర్షాలు తగ్గాక ఈ పనులు ప్రారంభించడం మొదలు పెడతారు. రెండవ దశగా ఇంకనూ 289 పనులను రూ. 3.37 కోట్ల ఖర్చుతో చేపట్టడానికి రోడ్లను గుర్తించి మంజూరీ చేయనైనది. కొన్ని పనులను ఇప్పటికే కేటాయించడం జరిగింది. మరికొన్ని పనులకై టెండర్లను పరిశీలించడం జరుగుతోంది. ఇంతేకాక పోలీస్ కమీషనర్ సహాయంతోనగరపాలక సంస్థ హైదరాబాద్ అధికారులు అతి ముఖ్యమైన రోడ్లను సత్వరమే మెరుగుపరచవలసిన (7) రోడ్లను గుర్తించి వాటి అభివృద్ధికై రూ. 467.00 లక్షల ఖర్చుకాగల వాటిని గుర్తించారు. హైదరాబాద్ నగరపాలక సంస్థ యొక్క క్లిష్ట ఆర్థిక దుస్థితిని దృష్టియందుంచుకొని, ఈ సంస్థ నిర్వహించవలసిన రోడ్ల పనికై కనీసం రూ.10.00 కోట్లను మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించింది. ఈ రోడ్ల నిర్వహణ ఇన్నాళ్లూ నగరపాలక సంస్థ హైదరాబాద్ తనకు లభ్యమయ్యే సొంత నిధులతోనే నిర్వహిస్తోంది. ప్రభుత్వం ప్రతి ఏటా వార్షిక ప్రణాళిక నుండి అభివృద్ధి పథకాలకు రోడ్ల విస్తరణకు నిధులను విడుదల చేస్తూ వుంది. గత (3) ఏండ్లుగా నగర పాలక సంస్థ హైదరాబాద్ రోడ్ల నిర్వహణకై దిగువ విధంగా తమ పద్దు నుండి ఖర్చు భరిస్తూ ఉన్నది.

## రోడ్ల నిర్వహణ

| | | |
|---|---|---|
| 1987-88 | | రూపాయలు లక్షలలో |
| బడ్జెట్ అంచనాలు | ... | 290.00 |
| సవరించిన అంచనాలు | ... | 240.00 |
| ఖర్చు | .. | 98.45 |
| 1988-89 | | |
| బడ్జెట్ అంచనాలు | | 170.00 |
| సవరించిన అంచనాలు | | 200.00 |
| ఖర్చు | | 204.23 |
| 1989-90 | | |
| బడ్జెట్ అంచనాలు | | 200.00 |
| సవరించిన అంచనాలు | | 339.00 |
| ఖర్చు | ... | 180.72 |

నగరపాలక సంస్థ హైదరాబాద్ కాలానుగుణంగా వరదనీటి కాల్వలలోని పూడికలు తీసివేసి ఎప్పటికప్పుడు బాగుచేసి నిర్వహిస్తోంది. కనుక నగరపాలక సంస్థ హైదరాబాద్ యొక్క ఆర్థిక దీన స్థితిని దృష్టియందుంచుకొని ప్రతిసంవత్సరము కనీసం రూ. 10.00 కోట్ల నుండి 15.00 కోట్ల వరకు ఈ రోడ్ల నిర్వహణ మరియు మరమ్మత్తు పనులకై మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నది. ఈ విషయం ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

ఉ.11.50

ప్రతి సంవత్సరం రోడ్లు చెడిపోతూ ఉన్నాయి. ఇవి ఒక సంవత్సరములోనో లేకపోతే రెండు సంవత్సరములలోనో చెడిపోయినవి కావు. ఎప్పటికప్పుడు సరిగ్గా రోడ్లను మెయింటెయిన్ చేయకపోతే ఇదే దుస్థితి వస్తుంది. ఈమధ్య కాలములో 1-3 సంవత్సరాల నుండి వర్షాలు ఎక్కువగా రావడంవల్ల, వరదలవల్ల రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నమైందని చెప్పడానికి నేను సాహసము చేస్తున్నాను. నగర పాలక సంస్థ హైదరాబాదు కాలానుగుణంగా నీటి కాలువలను సంవత్సరానికి ఒకసారి, అందులోని పూడికను తీసివేస్తూ, ఎప్పటికప్పుడు బాగుచేస్తూ నిర్వహిస్తూ రావలెను. నగరపాలక సంస్థ ఆర్థిక దుస్థితిని దృష్టిలో వుంచుకొని కనీసము 10 కోట్ల నుండి 15 కోట్ల రూపాయల వరకు రోడ్ల నిర్వహణకు మరమ్మత్తులకు మంజూరు చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ వుంది. ఈ విషయం ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో వుంది.

ఇంకా కొన్ని విషయాలను చెప్పదలచుకొన్నాను. జనార్ధనరెడ్డి గారు అడిగారు. ఖైరతాబాదు ఓవర్‌బ్రిడ్జి విషయంగా అది సెక్రటేరియట్ దగ్గర ఏదయితే వుందో దాని బ్లాక్ టాప్ ఆగిపోయింది. దానిపైన కంట్రాక్టరు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. స్టూపర్ కన్‌స్ట్రక్షన్‌కు దాన్ని ఇవ్వడం జరిగింది. జడ్జిమెంట్ కంట్రాక్టరు ఫేవర్‌లో వచ్చింది. మునిసిపాలిటి మరల దానిపైన ఎపీల్ చేసింది.

شہری ایم ۔ نرسمہا ریڈی :۔ سیوریج سسٹم کے تعلق سے کافی اقدامات کر رہے ہیں۔
چیف منسٹر کی صدارت میں میٹرو واٹر اور ڈرینیج بورڈ کی ایک تفصیلی میٹنگ ہوئی۔ او ڈی اے سمجھ کر ورلڈ بینک سے گرانٹس حاصل کرنیکے کیلئے سیوریج بورڈ بنایا گیا تھا۔ بڑھتی ہوئی آبادی کے لحاظ سے ( multy storied buildings ) بن رہے ہیں۔ سیوریج کی مرمت کیلئے ( parallel pipe line ) ڈالنے کے اقدامات کر رہے ہیں۔
بدعنوانیوں کے تعلق سے آپ نے جو فرمایا ہے کہ اسکو سدھارنے کیلئے گورنمنٹ کو کافی اختیارات حاصل ہیں۔ بلدیہ کے اختیارات میں گورنمنٹ کوئی دخل دینا نہیں چاہتی ہے۔ گورنمنٹ کو کافی اختیارات حاصل ہیں۔ اسکو برقرار رکھتے ہوئے گورنمنٹ تیقن دیتی ہے کہ بلدیہ کے اختیارات میں کوئی دخل نہیں دیگی۔ دوسری بات بتانا چاہتا ہوں کہ گزشتہ حکومت نے بلدیہ کے تعلق سے کیا کیا وہ ہمیں معلوم نہیں۔ بلدیہ کو چلانے کے لئے اسوقت کانگریس اور مجلس اتحاد المسلمین دونوں میں سمجھوتہ ہوا تھا۔ سابق حکومت اسوقت بلدیہ کو کامیاب طریقہ سے کام کرنے نہیں دی۔ بلدیہ کو کمزور کیا گیا۔ خیر اسکی تفصیلات میں جانا نہیں چاہتا ہوں۔ میں آپکو تیقن دینا چاہتا ہوں کہ کسی سیاسی بھید بھاؤ کے شہر حیدرآباد کو اچھا رکھنے کی ہر ممکنہ کوشش کی جائیگی۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کی میٹنگ رکھونگا۔ میں اسی مہینہ کی ۱۲ ر تاریخ کو رکھنے والا تھا۔ اسمبلی سیشن بڑھنے کی وجہ سے اس میٹنگ کو ملتوی کر دیا ہوں۔ اسمبلی سیشن کے بعد ضرور میٹنگ رکھونگا اور اسمیں تفصیلی غور کیا جائیگا۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ میٹنگ ہمارے ساتھ رکھیئے ۔

شری ایم ۔ نرسمہا ریڈی :۔ آپ صاحبین کے ساتھ ہی میٹنگ رکھوں گا ۔

English matter

Already 406 numbers of work had been identified. Pot fillings of the work to about Rs. 9 crores 46 lakhs. For completing the roads that will cost us another amount of Rs. 10 crores 20 lakhs and the total will be Rs. 11 corres 60 lakhs.

گورنمنٹ ہر ممکنہ کوشش کر رہی ہے کہ گورنمنٹ کے پاس سے فائل اب فینانس ڈپارٹمنٹ کے پاس ہے ۔

శ్రీ ఎం.నరసింహారెడ్డి:- ఆ కాంట్రాక్టరు ఫేవర్‌లో కోర్టు సెటిల్ చేయడం జరిగింది. దానిమీద మునిసిపాలిటీ అపీల్‌కు పోయింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఆ ఫేవర్ ఏమిటి?

శ్రీ ఎం. నరసింహారెడ్డి :- స్పెసిఫికేషన్స్ ప్రకారం ఏదయితే కాంట్రాక్ట్ ఎగ్రిమెంట్ ఇవ్వడం జరిగిందో ఆ ఎగ్రిమెంట్ ఎగ్జిక్యూట్ చేసేదానికి భిన్నంగా ఆలస్యము జరిగినందువల్ల, ఇంకా కొంత ఎక్కువ డబ్బు రావలెనని కోర్టుకు వెళ్లాడు. కోర్టు నుండి తీర్పు అతని ఫేవర్‌లో వచ్చింది. దానిమీద మునిసిపాలిటి అపీల్‌కు పోయింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- కోర్టు జడ్జిమెంట్ ఇచ్చిందని అన్నారు. రోడ్లు చిన్నవిగా వున్నాయి. మరల దానిపైన మునిసిపాలిటీ కోర్టు తీర్పుపైన అపీల్‌కు పోతే ఏండ్ల తరబడి వెయిట్ చేయవలసి వస్తుంది. అంతవరకు పని నిలిచిపోతుంది

శ్రీ ఎం.నరసింహారెడ్డి:- దాన్ని పర్స్యూ చేయడం జరుగుతుంది. త్వరగా చేయిస్తాము. ఇకపోతే, 1990-91లో 80 కి.మీ. మేజర్ డిసెండింగ్ వర్కు అయింది. 250 కి.మీ. మైనర్ డిసెండింగ్ వర్కు అయింది. ఎట్ ఎ కాస్ట్ ఆఫ్ నైంటీ లాక్స్. ఇది కంటిన్యూవస్ ప్రాసెస్. ఒక లారీ, జీపుపెట్టి, 30 మంది వర్కర్సును పెట్టి ఎప్పటికప్పుడు ఎమర్జెన్సీలో పనిచేస్తూ వుంటారు. ఈసారి అనుకోకుండా వర్షాలు మొదటనే ఎండకాలములోనే వచ్చాయి. క్లియర్ చేయడానికి వీలుకాలేదు. అయినప్పటికి ఎప్పటికప్పుడు మునిసిపాలిటీ ఈ పనిలో చురుకుగా...

(ఇంటరప్షన్)

సివరేజ్ డ్రెయినేజ్ విషయంగా అమనుల్లాఖాన్‌గారు మాట్లాడారు. వారికి చెబుతున్నారు. ఫైనాన్స్ డిపార్టుమెంటు పరిశీలన చేస్తున్నది. రోడ్లు మరమ్మత్తు విషయంగా ప్రభుత్వము త్వరలో అన్ని విధాలుగా మునిసిపాలిటీ బాధ్యతతోపాటుగా, ప్రభుత్వము బాధ్యత కూడా వుంది. పట్టణాలను, రోడ్లను, డ్రెయినేజీలను బాగుచేయాలనే ఆలోచన ప్రభుత్వానికుంది. వాటి విషయంలో అన్నివిధాలా కృషి చేయడం జరుగుతుంది. నేను మంత్రి పదవి బాధ్యతను తీసుకున్న తరువాత, అన్ని తెలుసుకొనే ప్రయత్నము చేశాను. ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లాను. అది ఫైనాన్స్ డిపార్టుమెంటు పరిశీలనలో వుంది. ముఖ్యమంత్రిగారు దాని విషయంలో చాలా సుముఖంగా ఆలోచన చేస్తున్నారు. రోడ్ల విషయంగా, తప్పనిసరిగా వర్షాలు పోయిన తరువాత నవంబరు, డిసెంబరులో పనిచేయడం జరుగుతుంది. డబ్బు విషయంలో 11 కోట్ల 66 లక్షల రూపాయలు అవసరంగా కనిపిస్తున్నది. ఆ డబ్బును ప్రభుత్వము ఇచ్చే ప్రయత్నంలో వుంది. అది పరిశీలనలో ఉంది.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- ఖైరతాబాదులో ఏదయితే ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి వుందో, దానిదాకా దారి మట్టిరోడ్డుతో వుంది. జనం ఆ ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి ద్వారా వెళ్లడం కష్టంగా వుంది. మంత్రిగారు కాంట్రాక్టరు ఫేవరులో జడ్జిమెంట్ వచ్చిందని అన్నారు. మరల ఆ జడ్జిమెంటుకు ఎగనిస్ట్‌గా అపీల్ చేశారని అన్నారు. అపీల్ చేసుకొంటూ పోతే, ఆ రోడ్డు గతి అట్లాగే వుంటుంది. ఇప్పటికి బ్రిడ్జి పూర్తి అయి సంవత్సరం అయింది. పని పూర్తికాలేదు. మొదట పని చేయించండి. తరువాత కోర్టులో ఏది నిర్ణయం అయితే దాని ప్రకారం చేయండి. అపుడు రు. 20 కోట్లకుగాను రు. 11 కోట్లకు ఎస్టిమేట్స్ వేశామని అన్నారు. డ్రెయినేజి పరిస్థితి గురించి ఏమీ చెప్పలేదు. డ్రెయినేజి వల్ల యాక్సిడెంట్స్ అయి మనుషులు చచ్చిపోతున్నారు. 1989-90లో రు. 2 కోట్ల 170 లక్షలకు బడ్జెటు ఎస్టిమేట్స్ వుంటే, ఈవాళ 204 లక్షల రూపాయలు ఖర్చు అయిందని అన్నారు. ఆ డబ్బును ఎక్కడ ఖర్చు చేశారు అనేది తెలియదు. ఎక్కడి రోడ్లు అక్కడే వున్నాయి. మరల మంత్రిగారు 1989-90లో కోటి 80 లక్షల రూపాయలు ఖర్చుచేశామని అన్నారు. ఎక్కడ ఖర్చు చేశారో నాకు అర్థం కావడం లేదు. సారథీ స్టూడియో రోడ్లుగాని, హైదరాబాదు సిటీ రోడ్లుగాని పది అడుగులు కూడా సరిగ్గా లేవు. పది అడుగులకు ఒక గోతి పడింది. పోలీసు వారే చనిపోతున్నారు.

మ.12.00

ప్రతి పది అడుగులకు ఒక గొయ్యి వుంది. ఏక్సిడెంటు అయి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, పోలీసు వారు చనిపోతున్నారు. మంత్రిగారు మేము ఆలోచిస్తున్నాము సీరియస్‌గా' అని అన్నారు. సీరియస్‌గా ఆలోచిస్తే కాదు. ఏమౌంటు మేము ఇంత ఇస్తున్నాము అని చెబితే బాగుంటుంది. 25 కోట్ల రూపాయలు ఇవ్వాలి అని కూడ అడుగుతున్నాను. సెక్రటేరియట్ నుంచి ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఇమీడియట్‌గా పని చేసేటట్లు చూడండి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి :- నేను ఈ సూపర్ కన్‌స్ట్రక్షన్ వారిని గురించి మాట్లాడుతున్నాను. నాకు కూడ ఆవేదన వుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- మాట్లాడడం కాదు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి :- ఒక కిలోమీటరు, ఒకటిన్నర కిలోమీటరు ఉంది దానిని బి.టి.చేయంచకపోవడం వల్ల రోడ్డు బ్రిడ్జి మీద ఎవరూ నడవడం లేదు. చాల డిస్టెన్సు కూడ తగ్గుతుంది. మాకు కూడ ఆవేదన ఉంది. సూపర్ కన్‌స్ట్రక్షన్ వారితో మాట్లాడడం కూడ జరిగింది. నేను త్వరలోనే 4, 5 మాసాలలోనే పని ప్రారంభం చేయిస్తాను.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- మినిస్టరుగారు కాంట్రాక్టరుని పిలిచి వారితో

నెగోషియేట్ చేసి చేయాలి. 4,5 మాసాలు అంటే ఎట్లా? ఒక 15 రోజులలో సెటిల్ చేయమనండి.

శ్రీ ఎం.నరసింహారెడ్డి:- నెగోషియన్సు కంప్లీటు అయిపోయిన తరువాత నేను ఇదివరకే చెప్పినాను కాంప్రహెన్సివ్ ప్రోగ్రాము తీసుకున్నాము. ఎంత అవసరం ఉంటుంది రోడ్ల విషయంలో అని మున్సిపల్ ఇంజనీర్సుతో కన్సల్టు చేశాము. రూ. 11 కోట్ల 60 లక్షలు అవసరమని చెప్పినారు. డ్రయినేజి విషయం కూడ నేను ఇప్పుడే చెప్పాను. మెట్రోపాలిటన్ వర్క్సు వారితో డిస్కషన్ జరిగింది. అది పరిశీలనలో ఉంది. సువరేజి విషయంలో మున్సిపాలిటీకి ఇవ్వవలసింది ఇస్తాము. మున్సిపాలిటీ ద్వారా ఖర్చు అవుతుంది. కనక వారు లిస్టు ఇవ్వాలి. వారి దగ్గర నుంచి మొత్తం లిస్టు కూడ తీసుకున్నాను. ఈ సంవత్సరం 26 రోడ్ల మీద పాచ్‌వర్క్ ఎటెండు చేసినాము అని చెప్పినా 'ప కావాలంటే డిటేల్సు చదువుతాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వారు చదవాలని కాదు. శాంక్షన్ చేశాము అని చెప్పమనండి. డబ్బులు ఎలాట్‌మెంటు చేస్తే అయిపోతుంది.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- ఎలాట్‌మెంటు ఇస్తామని నేను చెబుతూనే ఉన్నాను. ప్రభుత్వము తగు శ్రద్ధ తీసుకుంది అని చెబుతున్నాను. విరల్ రెడ్డిగారు - ఎంక్వయిరీ విషయం అడిగినారు. ఎంక్వయిరీ అక్కడ సి. ఇ. పబ్లిక్ హెల్తు చేస్తున్నారు. ప్రోగ్రెస్‌లో ఉంది. రిపోర్టు కొరకు చూస్తున్నాము.

శ్రీ. బి. బాల్‌రెడ్డి:- ఒక విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందో లేదో అధ్యక్షా, మీ ద్వారా వారికి చెబుతున్నాను. విరల్ రెడ్డిగారు స్పష్టంగా చెప్పినారు. స్టోరులో కొన్ని కోట్ల రూపాయల సిమెంటు, డాంబరు, అధికారంలో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్టోర్సు ఇన్‌చార్జిగా ఉండి అవినీతికి పాల్పడితే ఎ. సి. బి. ఎంక్వయిరీ జరిగి సస్పెండు చేయమని ఆర్డరు ఇచ్చారు. అతనిని ఎందుకు సస్పెండు చేయలేదు. మరి ఇప్పుడు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్సు అండ్ సువరేజి బోర్డు అయిన తరువాత ప్రభుత్వము స్వయముగా తీసుకున్నాక కూడ పనులు చేయడం లేదు. వరల్డు బ్యాంకు నుంచి రు.75 కోట్లు తీసుకున్నాము. ఆ 75 కోట్ల రూపాయలతో డ్రయినేజి పనులు ఏమైనా చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా? లేదా? 10 కోట్ల నుంచి 15కోట్లు రూపాయలు కార్పోరేషనుకి ఇవ్వాలి. అయితే మేము అడిగింది 25 కోట్ల రూపాయలు. అందులో 20 కోట్లు కార్పోరేషనుకి 5 కోట్ల రూపాయలు ఓల్డు సిటీ డెవలప్‌మెంటు అథారిటీకి ఇవ్వమని అడుగుతున్నాము. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క రూపాయి కూడ ఇవ్వడంలేదు. ఫైనాన్సు డిపార్టుమెంటు గాని ముఖ్యమంత్రిగారు గాని హైదరాబాదు భాగ్యనగరానికి

ఏదైనా బడ్జెట్‌ను శాన్క్షన్ చేయాలి. మంత్రిగారు ఇప్పుడు హామీ ఇస్తే గాని మేము కూర్చోము.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- బాల్ రెడ్డిగారితో నేను వివరముగా చెప్పాను. ప్రభుత్వ పరిశీలనలో ఉంది. చీఫ్ మినిష్టరుగారు ఫైనాన్సు డిపార్టుమెంటుకు పంపినారు. తప్పనిసరిగా చేయాలని ఫైనాన్సు మినిష్టరుకి, ప్రభుత్వానికి కూడ ఉంది. ఏ కార్యక్రమాలు అయితే పబ్లిక్ కన్వీనియన్సుకి అవసరమో మున్సిపాలిటీ వారు వాటిని చేయాలని ప్రభుత్వం వారికి డబ్బు ఇచ్చి చేయించాలనే ఉద్దేశంతో ఉన్నప్పుడు ఇప్పటికప్పుడు సభలో మంత్రిని సమాధానం ఇవ్వమని బాల్‌రెడ్డిగారు అంటే ఎట్లా? ఇది తప్పనిసరిగా చేపట్టడం జరుగుతుందని చెబుతున్నాను.

(ఇంటరప్షన్సు)

తరువాత ఈ సస్పెన్షన్ విషయంలో ఎంక్వయిరీ అయింది. సస్పెన్షన్ కూడ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఎ.సి.బి. రిపోర్టు ఇంకా అందలేదు. అతనిని అక్కడ నుంచి షిఫ్టు చేయడం జరుగుతుంది. అతని మీద ఏక్షను తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ట్రాన్సఫరు చేస్తే కాదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- రిపోర్టు వచ్చినా ఎందుకు సస్పెండు చేయడంలేదు? బయట నుంచివచ్చినడబ్బులను కూడ అవినీతిపరులు తీస్తే ఎట్లా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- నేను కొత్తగా ఛార్జి తీసుకున్నాను. నాకు ఇప్పుడే దృష్టికి వచ్చింది. నేను ఈ విషయం పరిశీలించి ఆవశ్యకత ఉంటే సస్పెండు చేస్తాము.

(ఇంటరప్షను)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా,---

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- 11 కోట్ల రూపాయలు సరిపోవు. 25 కోట్ల రూపాయలు కావాలి. వరల్డు బ్యాంకు ఎసిస్టెన్సు ఉంది. ఆ వరల్డు బ్యాంకు ఎసిస్టెన్సు తీసుకోవడం కోసం రాష్ట్రప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో చెప్పాలి. మంత్రిగారు ప్రకటన చేయాలి. ఏమి ఎంక్వయిరీ జరుగుతున్నది. నామినేషన్ మీద వచ్చారు. ఏమి చర్య తీసుకుంటారు?

మ. 12.10

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:-మంత్రిగారి దృష్టికి ఒక విషయంతీసుకు వస్తున్నాను. ఎం.సి.హెచ్. అఫిషియల్సు ఎంతో అవినీతికి పాలుపడుతున్నారు. వారిమీద ఎందుకు చర్య తీసుకోవడంలేదు?

Why they are not taking any action on these people?

ఎడిషనల్ కమిషనర్, సికిందరాబాద్‌లో ఉన్న వారిమీద చర్య తీసుకోమని పోయినసారి మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను.

The Additional Commissioner and the Chief City Planner are just joining hands with the people who are involving in the corrupt practices. What is the Municipal Corporation doing? They are misappropriating lot of minucipal funds. The MCH is not getting any funds. Why the Minister is not taking any action on these people?

Sr M Narasimha Reddy :- When you have brought all these things o my notice, I have sent a note to the Secretary. He will send a report.

ఇప్పుడు ఇంద్రారెడ్డిగారు వరల్డు బ్యాంకు ఎయిడ్ విషయం అడిగినారు. రు.20 కోట్లలో 4 కోట్లు విజయవాడ కార్పొరేషనుకి రు. 4కోట్లు విశాఖ కార్పొరేషన్‌కి ఇంకో రు.12 కోట్లు మిగతా వాటికి కాని హైదరాబాదుకి ఇచ్చింది ఎంత అనేది ఇప్పుడు నా దగ్గర డిటేల్స్ లేవు.

We have given to all the upgraded municipalities the severage work.

డిటెల్సు తరువాత అందజేస్తాను.

I will pass it on to Mr. Indra Reddy through the Hon ble Speaker.

Sri M. Narasimha Reddy :- Sir, I have no specific information because the question was about the bad roads. I cannot give you the specific answer on this. I will pass on the answer to you.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- చార్మినార్ చౌరస్తాలో, కోటీలో సబ్-వేస్ చేపట్టినారు. నాలుగు సంవత్సరాలుగా పని అసంపూర్తిగా ఉంది. దీని విషయంలో మీరు చెప్పే సమాధానము ఏమిటి? అంతేకాకుండా హైదరాబాదు, సికిందరాబాదులలో డ్రయిన్సు మీద కవర్సులేవు. వీటి విషయంలో మన ప్రక్కన ఉన్న రాష్ట్రాలకు అయినా అధికారులను పంపించి ఏదైనా మంచి పద్ధతి అవలంబించడానికి ఏదైనా చర్య తీసుకుంటారా? ఇందాక బాల్ రెడ్డిగారు చెప్పినట్లుగా కొన్ని కోట్ల రూపాయలు అతని పైన అవినీతి ఆరోపణలు వస్తే ఆయనను సస్పెండు చేయమంటే మంత్రిగారినుండి సరి అయిన సమాధానం రాలేదు. ఈవిధంగా కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసిన వారికి కీలకమైన

స్థానాలలో ఉంచడం సరి అయిన చర్యలు తీసుకోకపోవడం ఇప్పుడు మంత్రిగారు నిర్దుష్టమైన జవాబు చెప్పక పోవడం చాల ఆశ్చర్యంగా ఉంది. ఈమూడు విషయాలకు మంత్రిగారు జవాబు చెప్పాలి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- డ్రయినేజి కవర్సు విషయం వేరే రాష్ట్రాలలో ఏవి వాడుతున్నారో దానిని తెలుసుకుని తప్పనిసరిగా కార్యక్రమం చేద్దాము. స్టోరు ఇన్‌చార్జి ఇ. ఇ. మొహినుద్దీన్ విషయం కూడ చెప్పారు. ఇదివరకు నాకు ఈవిషయం తెలియదు. ఇప్పుడు తెలిసింది కాబట్టి అది కూడ నేను ఏమి చర్య తీసుకోవలసి ఉంటుందో ఆచర్య తీసుకుంటాను. తప్పనిసరిగా వారి ఇన్‌వాల్వ్‌మెంటు ఉంటే సస్పెండు చేయించడం జరుగుతుందని ఈసభ వేదిక నుండి హామీ ఇస్తున్నాను. సబ్ వేస్ విషయంలో చార్‌మినార్ చౌరస్తాలోను అక్కడ ప్రోగ్రెస్‌లో ఉంది. వీటికి లాండు ఎక్విజిషన్ ప్రోబ్లెమ్ అయింది. దానిని పర్స్యూ చేయడం జరుగుతున్నది. వాటిని పూర్తి చేసే పరిశీలన చేస్తాము.

శ్రీ పి. సుధీర్‌కుమార్:- అధ్యక్షా, నేను శాసన సభలో కూడ మీదృష్టికి తీసుకువస్తున్నాను. నేను ఇదివరకు చెప్పినట్టు హైదరాబాదు పట్టణంలో ఎన్నో స్లమ్సు ఉన్నాయి. ఆ స్లమ్సులో పేద ప్రజానీకం నివసిస్తున్నారు. నా నియోజక వర్గంలో తీసుకుంటే కమలానగర్, లక్ష్మీనగర్, శంకర్‌నగర్, ఇటువంటి స్లమ్సు ఉన్నాయి.

వాటిలో డ్రయినేజి సరిగా లేదు. మేము వార్డు ఆఫీసులో చెప్పుకోవాలి కదా?

వార్డు ఆఫీసులో ఆఫీసర్లు ఎవరూ లేరు. ఎవరూ ఉండరు. మూవ్‌మెంట్ రిజిష్టరు చూస్తే అక్కడ ఆఫీసర్లు లేరు అని నేను వ్రాసాను. అటువంటి పరిస్థితిలో గవర్నమెంటు వారి మీద ఏమైనా చర్యలు తీసుకుంటుందా? రెండవది. ఇప్పుడే నేను ఆవేదన వ్యక్తం చేసినాను. ప్రతిపక్షాల నుంచి కూడ ఆవేదన వచ్చింది. చాదర్‌ఘాట్ మీద రోడ్డు బాగాలేదు. పాతకాలపు బ్రిడ్జి వున్నది. దానిని వెడెల్పు చేయడం జరిగింది. దానికి ఆల్టర్‌నేటివ్‌గా ఇంకో బ్రిడ్జి కడతాము అని మంత్రిగారు జనవరిలో చెప్పినారు. దానికి టెండర్స్ కాల్‌ఫర్ చేసినాము అని చెబుతున్నారు. ఇప్పుడు మంత్రిగారు దీనిమీద ఏమీ చెప్పలేదు. రోడ్ల గురించి ఒక హామీ మంత్రిగారు ప్రకటించాలి. హైదరాబాదు, సికింద్రాబాదులకు తప్పకుండా రు. 25 కోట్లు ఇస్తాము అని మంత్రి ప్రకటించాలి.

شری سید سجاد :۔ منسٹر صاحب روڈس کے کام کیلئے جو بجٹ دیئے ہیں کیا میونسپل کارپوریشن کے ذریعہ کام کرانے والے ہیں۔ اخبارات میں آیا کہ آر اینڈ بی کے ذریعہ آپ کام کروانے والے ہیں ۔ آپ کھلا اعلان کریں ۔ ایم ایل ایز بھی عوام کے منتخبہ نمائندہ ہیں ۔ ہم لوگوں کو عوام کے سامنے جواب دینا پڑتا ہے ۔ منسٹر صاحب اسی فلور پر اعلان کریں کہ یہ کام بلدیہ کے ذریعہ کروائیں گے ۔ یہاں پر عوام کے منتخبہ نمائندوں کی باڈی ہے ۔ حیدرآباد کے عوام کی توہین نہیں کرنا چاہیئے ۔ منتخبہ نمائندوں کے سارے اختیارات سابق حکومت نے لے لی تھی جسمیں اسسمنٹ ٹیکس کی جو آمدنی ہوتی ہے اور کمپونڈنگ ' پروفیشنل ٹیکس وغیرہ ہیں ۔ میں منسٹر صاحب سے اپیل کرتا ہوں کہ یہ سب ٹیکس بلدیہ کو واپس کر دینا چاہیئے ۔

شری ایم ۔ نرسمہا ریڈی :۔ امان اللہ خان صاحب ابھی اس سلسلہ میں ذکر کیا ہے میں اس کا جواب دے رہا ہوں بد عنوانیوں کے تعلق سے . . . .

شری سید سجاد :۔ میں بد عنوانیوں کے تعلق سے نہیں پوچھ رہا ہوں ۔

شری ایم نرسمہا ریڈی :۔ بلدیہ کے اختیارات میں ہم دخل نہیں دینگے گورنمنٹ کو کافی اختیارات حاصل ہیں ۔ بد عنوانیاں کرنیوالے آفیسرس کے خلاف کارروائی کرنے کیلئے ۔ بلدیہ میں کسی قسم کی مداخلت نہیں ہوگی ۔ میں اس سے زیادہ مزید کچھ کہنا نہیں چاہتا ۔ چادر گھاٹ برج کے تعلق . . . . . .

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- చాదర్‌ఘాట్ బ్రిడ్జి విషయం ప్రస్తుతం నాదగ్గర డీటేల్సు లేవు. ఇదివరకు మంత్రిగారు ఏమి చెప్పినారో దాని విషయం కూడ నేను మా డిపార్టుమెంటు ద్వారా తెలుసుకుని దానికి సమాధానం ఇస్తాను. ఎమవుంటు విషయం నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. 406 రోడ్లులకు సుమారు 11 కోట్ల 66 లక్షలు ఖర్చు అవుతుంది అని చెప్పడం జరిగింది. దాని విషయం కూడ ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పినాను. తప్పనిసరిగా జరుగుతుంది.
మ. 12-20

(ఇంటరప్షన్)

ఛైర్మన్:- నాగేశ్వరరావుగారు 304....

శ్రీ బి. బాల్‌రెడ్డి:- పరిశీలన ఎప్పటివరకు ఉంటుంది?

ఛైర్మన్:- 304. వేరే బిజినెస్ చేసుకోనక్కరలేదా? రెండు గంటలు డిస్కస్ చేశాము. ఇంకా ఏమి కావాలి. దయచేసి కూర్చోండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- 10రోజులూ, 15రోజులూ, సంవత్సరమూ చెప్పమనండి?

Sri M. Narasimha Reddy :- With in one month, a favourable decision will be taken. What more can I tell?

**2. ఖమ్మం జిల్లా ఏలేరుపాడు మండల కేంద్రంలో నక్సలైట్లచే సి.పి.ఐ మండల కార్యదర్శి మరియు నల్గురి హత్యను గూర్చి.**

శ్రీ పి. నాగేశ్వరరావు:- మొన్న జీరో అవర్‌లో రెయిజ్ చేసినప్పుడు ఈవేళ 304 క్రింద పర్మిషన్ ఇచ్చారు. ఖమ్మం జిల్లా, ఏలేరుపాడు మండలం ఏలేరుపాడు గ్రామములో అత్యంత దారుణంగా నక్సలైట్స్ పేరు పెట్టుకోబడి పిలవబడే వారు ప్రజా పంథా గ్రూప్ వారు మాపార్టీ నాయకుడు మీసాల రంగనాయకులుతో సహా అయిదుగురిని అత్యంత దారుణంగా అర్ధరాత్రిపూట నిరాయుధులైన వారిమీద సాయుధులైన వారు దాడి చేసి చంపేసారు. దాని క్రింద 304 నోటీసు ఇచ్చాము. మంత్రిగారి సమాధానము మాకు కూడ ఇచ్చారు. ఇది సగం నిజాలతో కూడిన వ్యవహారం. ఈ స్టేట్‌మెంట్ పూర్తిగా యాథార్థమైంది కాదని మీ ద్వారా గవర్నమెంటుకి చెప్పదలచుకొన్నాను. అసలు ఈ దాడిని ఏరకంగా, ఏ దృక్కోణం నుంచి ప్రభుత్వం చూసింది అనేది ఈ సమాధానాన్ని బట్టి నాకు అర్ధమవుతోంది. ఇది ఏదో ఇద్దరు భార్యల తగాదా వచ్చిందని సిపిఐ, సిపిఎమ్ ఎల్ గ్రూపులకు సంబంధించి వారు చెరుకోవాటు కమ్మేసుకున్నారని ఈ సమాధానములో చెప్పారు. వాస్తవంగా నేను బియాండ్ డౌట్ ప్రూఫ్ చేయగలుగుతాను. నక్సలైట్స్ ఆ ప్రాంతములో కమ్యూనిస్టుపార్టీ ఆధిక్యతను ఓర్వలేక నాయకులని [illegible] టార్గెట్ చేసి

ఆ ప్రాంతములో అప్పర్ హాండ్ సంపాదించడం కోసం చేసిన దారుణమైన హత్య అంటే మీరు ఈ దృక్కోణం నుంచి చూడకుండా మరొక రకంగా చూశారనుకోండి దీనికి పరిష్కార మార్గం కూడా దొరకబోదనేది నాయొక్క అభిప్రాయం. అట్లాగే వీరకి ఈ ప్రభుత్వం కల్పించేటటువంటి అవకాశాలు ఈ సమాధానాన్ని బట్టి ఇంకా మరింత స్పష్టముగా అర్థమవుతోంది. మీరు ఇట్లా శాంతిభద్రతలు పరిరక్షించలేరని, ఎందుకంటే వారికి లీగల్, ఇల్లీగల్ రెండు స్క్వాడ్స్ ఇస్తున్నారు. అవకాశం ఉంటుంది. వారికి చట్టబద్ధమైన హక్కులు ఇవ్వాలి. ఇల్లీగల్‌గా స్క్వాడ్స్ మెయిన్‌టెయిన్ చేయడానికి అవకాశం ఉంది. మీరు ఏమీ చేయలేరు. అందుకని లా ఎబైడింగ్ పీపుల్ మీద దాడి జరిగిన సందర్భములో కూడా మేము చట్టబద్ధంగా వ్యవహరిస్తామని చెప్పేటటువంటి పరిస్థితి కనిపిస్తూనే ఉంది. ఇది ఏదో మీకు చాలా స్పష్టవముగా చెప్పదలచుకొన్నాను. ఏమిటంటే ఆ పోలీసు స్టేషన్ మీదకు దాడికి వెళ్లారు మొదట. మీ రిప్లయిలో అది లేదు. నేను బియాండ్ డౌట్ ప్రూవ్ చేస్తాను. ఒక కమిటీని వేయించండి. మీ హయ్యర్ అఫీషియల్స్‌ను పంపించండి. పోలీస్ స్టేషన్ మీద దాడికి వెళ్లారు. మీ ఎస్. ఐకి పిటిషన్ ఇచ్చి మీ ఎస్.ఐని తిట్టారు. మీకు ఏమీ చురుకు పుట్టలేదు. కొట్టారని అసలు చెప్పుకోరనుకోండి. దాడికి వెళ్లారు. అది ఇందులో లేదు. ఆతరువాత పిటిషన్ ఇచ్చి వెడుతూ ఉంటే మా నాయకుడు ఊరు బయట కలిసాడు. అత్త మీద కోపం దుత్త మీద తీర్చుకున్నారన్న సామెతలా వారిమీద తీర్చలేని కోపం మానాయకుడి, మీ తీర్చారు. కొట్టారు అక్కడ Cause of action arose there. ప్రెసిపిటేషన్ ఏమీ లేదు. ఇందులో ఏదో జెస్టిఫై చేయడానికి వారు వీరు కొట్టుకుంటే తరువాత ఏదో అనే ఏంగిల్‌లో వ్రాయడానికి ప్రయత్నం చేశారు. ఏప్రోవకేషన్ మాసైడ్‌నుంచి లేకుండానే మావాడిమీద దాడి వేశారు. మావాడిమీద దాడిచేస్తూ ఉంటే చుట్టుప్రక్కల పొగనారు తుప్పలు ఉంటే అందులో వందల కూలీలు పనిచేస్తూ ఉండే వారు పరుగెట్టుకొని వచ్చారు. పరుగెట్టి ముగ్గురిని పట్టుకున్నారు. తతిమా వారు పారిపోయారు. ఈ ముగ్గురిని పట్టుకొని. స్టేషన్‌కి అప్పచెప్పారు. మీరు అది ఇందులో వ్రాయలేదు. మేము చూశాము. మీ డి. ఐ. జి చూశాడు. మీ కలక్టరు చూశారు.

We were there for about 5 to 6 hours on 6th while conducting the postmortem in the adjoining place. You did not mention it here. Why did you not send the wireless message for additional forces?

అంటే హాఫ్ ట్రూత్స్ చెప్పి ఏదో ఈ పార్టీల మధ్య తగాదా, మాకు ఏమిటి అని ఆ ఏంగిల్‌లో మీరు చేయదలచుకొన్నారు. మీపోలీసు స్టేషన్ మీద, మీ

ఎస్. ఐ మీద పరుష పదజాలంతో వాడి రాళ్లు వేసినా చెప్పుకోలేదు మీరు. మా రంగనాయకుల మీద మొదట దాడి చేశారు. మొదటే చంపలేదు. మొదట ఊరు బయట ఎదురు వస్తే వట్టిగా కొట్టారు. అప్పుడు పట్టుకున్నటువంటి వారిని మీకు అప్పచెప్పినటువంటి వారి గురించి కాని ఇటువంటి ఘటన జరిగిందని కాని చెప్పడానికి ప్రయత్నం చేయలేదు. నేను అడుగుతున్నాను. మీకు చిత్తశుద్ధి ఉంటే -- 4-30 గంటలకు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు సాయంత్రం పూట. ఏమైపోయింది మీ వైర్‌లెస్ సెట్‌కి. ఎందుకని పై ఆఫీసర్స్‌కి ఇన్ఫర్‌మేషన్ ఇవ్వలేదు? పైపెచ్చు మీ పోలీసు స్టేషన్‌లో అక్కడ ఏమైనా ఉందా? నాకు తెలిసిన మేరకు ఒక్క తుపాకి లేదు. అవి అన్నీ తీసుకెళ్లి సత్తుపల్లిలో డంప్‌చేశారు. ఈ పోలీస్ స్టేషన్ ఎందుకండి? ఎవరి కళ్లనీళ్లు తుడవడానికి ప్రయత్నం చేస్తున్నారు? ఆల్‌రైట్ - అశ్వారావుపేట 30 కిలోమీటర్ల దూరములో ఉంది. ఎందుకు వైర్‌లెస్ ద్వారా ఫోర్స్ కావాలని అడగలేదు? మీ దగ్గర ఒక్క తుపాకి లేదు. పైపెచ్చు ఎస్. ఐ. ఏక్సిడెంట్‌లో గాయపడి ఉన్నాడు. ఇటువంటి పరిస్థితి మీది ఉంటే ఏమి చెప్పకుండా మీ నిర్లిప్తత, మీ ఫెయిల్యూర్స్ చెప్పకుండా ఏదో ఇద్దరు భార్యలు ఉన్నారు అంటే తప్పాండి అధ్యక్షా. పెద్ద భార్య 20 ఏళ్లు కాపురం చేసి ఇద్దరు పిల్లలను కన్న తరువాత ఇది కావాలని పోలీసు స్టేషన్‌కి రిపోర్టు ఇవ్వమని చెప్పడం తప్పా? సివిల్ లిబర్టీస్ లేవూ? ఇటువంటి రాతలా. ఇది రాయాలండి ఇక్కడ? అంటే రంగనాయకులు రిపోర్టు ఇప్పించాడని, రిపోర్టు ఇప్పిస్తే తప్పా? మీరు ఇప్పించరా, నేను కూడా ఇప్పిస్తాను.

నేను అడుగుతున్నాను మిమ్మల్ని. ఛాలెంజ్ చేస్తున్నాను. If that is the casehow a person will live at Sattupalli which is 60 K.Ms. ఏదో అప్పటికప్పుడు ఆల్టర్‌కేషన్ జరిగినటువంటి వ్యవహారముగా మీరు భావిస్తే how a person living at a distance of 50 Kms will present in this attack? సత్తుపల్లిలో ఉండే ఆర్గనైజర్, రైతు కూలీ శాఖ ఆర్గనైజర్ he is one of the accused here. నిజముగా అప్పటికప్పుడు జరిగినటువంటి ఆల్టర్‌కేషన్‌లాగ మీరు చెప్పదలచుకుంటే how are they present as if something has happened there? మీరు ఒప్పుకుంటున్నారు. వారి లీగల్ కార్యకర్తలను ఆదుకొనే పంథాలో ఉన్నారు. మీ పోలీసు స్టేషన్‌కు రిపోర్టు ఇచ్చారని, మీ ఎమ్.ఆర్.ఓ.కు రిపోర్టు ఇచ్చారని వ్రాశారు. అందుకని as if something happened there ఈ గొడవ అంతా జరిగినట్లు ఏదో చేతులు కడుక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. It is not so easy. It is a well-planned murder.

అర్ధరాత్రి 12 గంటలకు నిరాయుధులై పడుకొన్న వారి మీద వెల్ ప్లాన్డ్

మర్డర్. ముందునుంచి అనుకుంటున్నారు అని మీరే వ్రాశారు. పైలా వాసుదేవరావు గ్రూప్ లీడర్ మూడవ తారీఖున - లీడర్‌కి చెప్పినపుడు మీరు ఏమి చేస్తున్నారు. What is the police doing? ఈ ఘటన ఆపడానికి ప్రయత్నం చేయవద్దాండి - పోనీ మీకు రిపోర్టు ఇచ్చారు కదా! మీకు రిపోర్టు ఇచ్చిన తరువాత వీరు ఎటుపోతున్నారనే ఆలోచన వద్దా? మీ పోలీస్‌స్టేషన్, మీరు నిజముగా ప్రాణాలు రక్షింపలేని పరిస్థితిలో ఉంటే - అధ్యక్షా, అందుకనే నేను ఛార్జిచేస్తున్నాను. వీరి కేంప్‌నెస్ వల్లనే ఈ ఘటనలు జరిగాయని. ఈ రిప్లయి నాకు మరింత బాధ కలిగిస్తోంది. మీరు నిజముగా ఆ దృక్కోణం నుంచి చూస్తున్నారని ఈ సమస్యను పరిష్కారం చేస్తారని, రేపు లా అండ్ ఆర్డర్‌ను ఎట్లా కంట్రోలు చేస్తారు. రేపు కాన్ఫిడెన్స్ ఎట్లా క్రియేట్ చేస్తారు? ఎప్పుడూ లేనటువంటి చోట, ఒకేచోట 5 మర్డర్స్ జరిగాయి.

within a space of 50 yards and the police station is 150 yards from the scene of offence.

మ. 12.30

మీకు సిగ్గువేయాలి, అదేమీ చెప్పారు. ఏదో పెద్దభార్య, చిన్నభార్య తగాదాలో చంపివేశారట. It is so somple. and will you allow?

You will read the statement, as supplied by your officers, who do not know anything and who do not care for all these things to maintain law and order. ఎక్యూజ్డ్ పర్సన్స్ చాలా ఫ్రీగా తిరుగుతున్నారు. ఇంతకుముందు రామవరంలో ల్యాండ్ ఇన్సిడెంట్ జరిగింది. దానిగురించి ఉదహరించలేదు. దీనిని ఏదో కన్నాయిగూడెంలో జరిగిన భార్యాభర్తల తగాదాగా సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు, తప్పుదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. It is wrong in my opinion.

మీరు ఫైల్స్ చూస్తే తెలుస్తుంది. 20, 30 కేసులలో ఇన్‌వాల్వ్ అయిన జి.వెంకటేశ్వరరావు అనే అతను ఇందులో ఎ. 1. ఎక్యూజ్డ్ వాట్ యూ ఆర్ డూయింగ్? మీకు పి.డబ్ల్యు. గ్రూప్ అంటే భయం వేస్తోందా? అనేక కేసులలో వున్న అలాంటి వారిపై చర్యలు తీసుకొని కంట్రోల్ చేసే ప్రయత్నం చేయరా? Will you leave us also? ఆ చట్టం మీకేనా? మాకు కూడా వర్తిస్తుంది కదా? సెల్ఫ్ - ప్రొటెక్షన్ మేము కూడా చేసుకోగలం కదా? దీనిని ఏదో వారి మధ్య గొడవలుగా సృష్టించి మంత్రిగారు సెల్ఫ్ కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్ ఇచ్చే పద్ధతివల్ల లా అండ్ ఆర్డర్ కంట్రోల్ కాదు. మా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు, మండల్ యూనిట్ సెక్రటరి. సమితి మాజీ వైస్- ప్రెసిడెంట్ యం. రంగనాయకులుగారు చనిపోయారు. ఆయనకు ఐదారుగురు పిల్లలు

ఉన్నారు. అందులోనూ నలుగురు పెళ్లికాని ఆడపిల్లలు ఉన్నారు. రామారావు, రంగయ్య, రత్నం మొదలైన వారు చనిపోయారు. అందులో ఇద్దరు, ముగ్గురు హరిజన కార్యకర్తలు ఉన్నారు. చంపినవారు జి.వెంకటేశ్వరరావు, యం.డి. గౌస్, ఏనుగు అప్పయ్య, ముస్తఫా, యం.రామయ్య అండ్ 30 అదర్స్. వాళ్ల క్రిమినల్ గేంగ్స్. చాలా కేసులలో ఇన్‌వాల్వ్ అయివున్నారు. మీరు రిపోర్ట్స్ తెప్పించుకోండి. ఇప్పటివరకూ వారిని అరెస్ట్ చేయడానికి ప్రయత్నం చేయలేదు. మీ డి. ఎస్.పి. ఆ రోజు కొంతమందిని చూశారు. After giving the Message to the D.S.P. while passing through, some of the accused were going by train. He has seen the accused... You do not apprehend that accused. నేను 6వ తారీఖున అసెంబ్లీ సమావేశానికి హాజరుకాకుండా అక్కడికి వెళ్లివచ్చాను. 10 గంట జర్నీ, అక్కడికి వెళ్లేందుకు 10 కిలోమీటర్లు నడిచాను. అక్కడ ప్రాపర్ రోడ్ లేదు. పోస్ట్‌మార్టం జరిగింది మూడవ రోజున. యూ మస్ట్ అండర్‌స్టాండ్ వాట్ ఈజ్ వాట్. మెడికల్ ఎయిడ్ దొరక్క 7వ తేదీన ఐదవ వ్యక్తి చనిపోయాడు. ఇక్కడ మీ రిప్లయి చూస్తుంటే సరదాగా ఇచ్చినట్లు కనపడుతోంది. ఖమ్మం జిల్లాలో ఎక్కడైనా లెఫ్ట్ పార్టీస్ బలంగా వుంటే, ప్రజా ఉద్యమాలు జరుగుతోంటే వాటిని అణచివేస్తే మీరు చూస్తూ ఊరుకొంటామంటే ఊరుకోండి. ఆల్‌రైట్. నార్త్ తెలంగాణాలో మీకు కనపడుతోంది కదా.

What is your attitude towards us to protect the democratic movement and to protect the law and order abiding people?

మీరు అదే అటిడ్యూట్‌తో చూడదలచుకొంటే – I think you will be a failure in this aspect.

ఏది ఏమైనా చనిపోయినవారిని తిరిగి తెస్తారని కాదు. అక్కడి ప్రజలలో భీతి ఏర్పడింది. ప్రజల్లో తిరిగి నమ్మకం కల్పించాలి. తరువాతి రోజున శవాల దగ్గరకు కుక్కలు కూడా పోలేని పరిస్థితి వుండింది. ప్రజలు అటువైపు పోవడానికి భయపడ్డారు. పోలీసులు పోనివ్వలేదు. అసలే అది ఏజెన్సీ ప్రాంతం. అక్కడి ప్రజలు పారిపోతున్నారు. వ్యవసాయం చేసుకోవాలా వద్దా అన్న ఆలోచనలో పడ్డారు. అందువల్ల అదనపు కంపెనీలను అక్కడికి పంపి ప్రజల్లో నమ్మకం కల్పించండి. ఎక్యూజ్డ్ పర్సన్స్‌ను పట్టుకొనే ప్రయత్నం చేయండి. మీకు చేతకాకపోతే ఆ పని మాకు అప్పగించండి. మేము పట్టుకొని అప్పజెపుతాం. we are not fearing for what they are doing for us. We are protecting our movement. మీ వైపు నుంచి నిర్వహించవలసిన కనీస బాధ్యతను నిర్వహించండని విజ్ఞప్తిచేస్తున్నాను.మొన్న ఈ విషయమై 'జీరో

అవర్‌లో ముఖ్యమంత్రిగారిని అడిగినపుడు he was generous enough on that day but unfortunately today he could not be present and I have been called for, to attend to Business Advisory Committee, leaving my own matter - so an important matter.

హరిజన కార్యకర్తలు చనిపోయారు, బలహీన వర్గాలవారు చనిపోయారు. కాబట్టి వారి కుటుంబాల వారికి జనరస్‌గా సహాయం చేయాలి. మదనపల్లిలో మీ పార్టీ కార్యకర్త చనిపోతే 20 వేల రూపాయలు ఇచ్చారు. I am demanding - I am asking and I am requesting that each family should be paid Rs. 20,000/- Sir, I am demanding like this and I am also asking.

నిజంగా మీకు మంచి చేసే ఉద్దేశం ఉంటే ఉదారంగా ఆలోచించండి. అలాగే కొంతమందికి చిన్నచిన్న పిల్లలు ఉన్నారు. వారికి ఫీజు లేకుండా కాలేజీలలో ఉచిత విద్యా సదుపాయం కల్పించండి, హాస్టళ్లలో వసతి కల్పించండి. అక్కడికి అదనపు పోలీసు బలగాలను పంపి ప్రజలలో నమ్మకం కల్పించండి. మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ చూస్తే – it is half truth and it is not correct. I can prove beyond doubt if you send your officers. I went there and stayed there for 12 hours. It is eight hours gap. మీ పోలీస్ స్టేషన్ మీదికి వారు వచ్చినా ఏమీ చేయలేదు. ఈ నిజాన్ని మీరు బయటపెట్టలేదు. ఇది నాలుగున్నరకు జరిగితే అర్ధరాత్రి అంటే 0.35 అవర్స్‌కు తెలిసిందన్నారు. ఈ మధ్యకాలంలో అంటే 8 గంటల గేప్‌లో మీ వైర్‌లెస్ సెట్స్ ఏ మయ్యాయి? మీ ప్రక్కనే వున్న డి. ఎస్. పి. ఏమయ్యారు? సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏమయ్యారు? it is eight hours gap. ప్రక్కనే 30 కిలోమీటర్ల దూరంలో నర్సారావుపేటలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారు. ఆయనదగ్గర 20, 30 మంది పోలీసులు వుంటారు. అట్లాగే భద్రాచలం, కూనవరం ఉంది. అక్కడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్స్ ఉన్నారు. వారికి ఇన్‌ఫర్మేషన్ ఇవ్వలేకపోయారా? అందువల్ల ఫ్యాక్ట్స్ చెప్పమని కోరుతున్నాను. అంతేకాని అలా స్టేట్‌మెంట్ చదవడానికి వీలులేదు. I cannot allow you to read all these things. You please give me directly the reply and the assistance which I am asking for, and the relief which I am asking for them. చనిపోయినవారి పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యం కల్పించాలని, ఆ కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి :- అధ్యక్షా, నాగేశ్వరరావుగారు చెప్పినదానితో ఏకీభవిస్తూ కొన్ని విషయాలు మీకు చెప్పదలచుకొన్నాను. తరువాత ఆ

నియోజకవర్గం ఎం.ఎల్.ఏ. గారు మాట్లాడతారు. ఇప్పుడు పోలీసువారు ఇచ్చిన ఆన్సర్ చూసిన తరువాత అక్కడ హంతకులకు మనోధైర్యాన్ని కల్పించడానికి ఉద్దేశించిన కట్టుకథలా ఉంది. ఈ కట్టుకథను అక్కడ వున్న స్టాండర్డ్‌లెస్ పోలీస్ పీపుల్ తయారుచేశారు. నేను స్టాండర్డ్‌లెస్ అంటున్నాను. స్టాండర్డ్‌లెస్ పోలీస్ పీపుల్ అక్కడ ఉన్నటువంటి భౌతిక పరిస్థితులను అర్థం చేసుకోకుండా ఇలా చేశారు. రంగనాయకులు మీద దాడిచేస్తారని మేము అనేకమార్లు అక్కడ ఎస్.పి. గారికి చెప్పినాకూడా ఏమీ జోక్యం చేసుకోకుండా వుండడంతో ఇలా జరిగింది. క్రింద వున్న స్టాండర్డ్‌లెస్ పోలీసులు ఇచ్చిన దానిని మంత్రిగారు ఫోన్‌చేసి చెప్పవద్దని అప్పటి నుంచీ నాగేశ్వరరావుగారు చెప్పారు. ఆ మాటనే నేనూ చెపుతున్నాను. అక్కడ వాళ్లకు, మాకు రాజకీయపరమైన దురుద్దేశాలు ఏవో ఉన్నాయి. ఎస్.పి. గారికి మేము అనేకమార్లు చెప్పాము. అతని లైఫ్ డేంజర్‌లో ఉంది. కాపాడండి అని మొమోరాండం కూడా ఇచ్చాము. ఈ కాగితాలు అక్కడికి పోయినపుడు ఎస్.పి. గారు కన్‌ఫం చేశారు కదా. కాగితాలు ఆయన చూడకుండా మీ దగ్గరకు రాలేదు కదా. రంగనాయకులు లైఫ్‌ను సేవ్ చేయమని మేము ఇచ్చిన కాగితాలు ఆయన దగ్గర ఉన్నాయి కదా. అలాంటప్పుడు దీనిని కేవలం కన్నాయిగూడెం తగాదా అని కట్టుకథ చెప్పి పోలీసులు వ్రాయడం, బాధ్యతారహితంగా ప్రభుత్వం సమాధానం చెప్పడం హంతకులకు మరింత మనోధైర్యాన్ని కల్పించేదిగా ఉంది. ఇలా అనార్కిస్ట్‌గా పరిపాలన చేసే పద్ధతి సరైందికాదు. ఇది పోలీసువారు దులిపేసుకొనే పద్ధతిలో వ్రాశారు.

మ.12.40

ఇది ఒకరకంగా ఆ ప్రాంతంలో ఉన్నటువంటి నాయకున్ని చంపడానికి ఉద్దేశించినటువంటి పథకము. ప్లానుతో జరిగిందని మీకు ఈనాడు మనవి చేస్తున్నాను. రంగనాయకులు పార్టీ కార్యదర్శి – జనం అంతా సమూహంగా వచ్చింది మాకు సహాయం చేయండని పోలీసులను అడిగితే మా దగ్గర తుపాకులు లేవు అన్నారు. మేము మా ప్రాణాలను కాపాడుకోవడానికి పొంచి ఉన్నాం– మాకు చెప్పితే ఏమి లాభం లేదన్నారు. ఇది చాతకానితనము కాదా? నేను మోటివ్స్ ఆపాదించడం కాదు. పోలీసులు; సి ఐ, ఎస్ ఐ రాలేము అన్నారు. అందుకని యీ చనిపోయిన వారు అంతా హరిజనులు. మీరు ఏ రకంగా వారికి సహాయం చేయడానికి ఆలోచిస్తారు? బాధ్యతగల వారుగా ఆలోచించండి? అందుకని, మీసాల రంగనాయకులు, మల్లారెడ్డి, పొన్నారావు, మల్యాల రంగయ్య, వీరయ్యలకు చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. మంత్రిగారు చెప్పాలి – ఇప్పటివరకు ఎవరిని అరెస్టు చేయలేదు. మన ఇన్‌ఎఫిసియెన్సీ కనిపిస్తున్నది. ఎందుకు అరెస్ట్‌కాలేదు? అరెస్టు చేయలేదు

- నాలుగు నుంచి ఏడురోజులు అవుతున్నది. ఏడు రోజుల నుంచి మన మెషినరి ఎంత ఎలర్టుగా ఉన్నదో తెలుస్తున్నది - లిమిటెడ్ ప్రాంతంలో ఆచూకి తీయలేదు- ఇంతవరకు అరెస్టు కాలేదు అంటే, మన తెలివితక్కువ తనం, చాతకాని తనము స్పష్టంగా కనిపిస్తుంది. అందుకని, ఈ విషయాలు జోడించుకుని చెప్పిన, విషయాలు కాస్త ఎన్‌లైటెన్ చేసుకుని న్యాయం చేయాలని తమద్వారా మనవి చేసుకుంటూ, ఆ ప్రాంతం ఎం ఎల్ ఎ గారు ఉన్నారు, వారు కూడా రెండు విషయాలు చెప్పుతారని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. భీషం:- అధ్యక్షా, ఈ ఖమ్మం జిల్లాలో బూర్గంపాడు నియోజకవర్గంలో, ఏలేరుపాడు మండలంలో అక్కడ ఉన్నటువంటి మా పార్టీ కార్యదర్శి అయిన శ్రీ మీసాల రంగనాయకులు ఉన్నారు. అంతకు ముందు అనగా దాదాపు 10-12 నెలలు కావస్తున్నది- ఆ తుఫాను సందర్భంలో నేనూ, దాదాపు నా నియోజకవర్గంలో బాగా వెనుకబడినటువంటి ఏలేరుపాడు మండలంలో ప్రతినెలా వెళ్లిరావడం జరుగుతుండేది. ఈ సందర్భంలో యీ రంగనాయకులు నా వెంట ప్రతి గ్రామానికి రావడం, నాతో అక్కడ ఉన్న గ్రామాల ప్రజల తాలూకు సమస్యలను తెలుసుకుని దరఖాస్తులు తీసుకుని అక్కడ ప్రభుత్వానికి తెలియచేయడం, ఇతర ప్రజలకు కావలసిన సహాయకచర్యల అమలు విషయంలో నా వెంట వస్తుండేవారు. అక్కడ బాగా పేషెంట్సును తీసుకువచ్చి చేర్పించడం, అలాగే, డాక్టర్లకు తెలియచేయడం, పేద ప్రజలకు బాగా శ్రమ చేసినటువంటి రంగనాయకులు. అయితే రంగనాయకులు ప్రజల్లో పలుకుబడిని పెంచుకోవడం వల్ల రంగనాయకులను తీసెయ్యడానికి ఎప్పటినుంచో కుట్ర పన్నారు. అయితే, రంగనాయకుల మీద 4 గంటలకే దారిలో- పొలంపోయి వస్తున్నటువంటి వారిపై దాడి చేయడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి హరిజనులు అయ్యో పాపం ఆయనను కొట్టారు అని పెద్ద మనుషులుగా ఉన్నవారిని, ఇంటికి వెళ్లి సానుభూతిని తెలుపడానికి వెడితే వారిని నిర్దాక్షిణ్యంగా చంపారు. ఈ రంగనాయకులు గారికి ఆరుగురు పిల్లలు- మిగతా హరిజనులు చాలా పేదవారు- కూలి చేసుకునేవారు- వారికి కూడా ఒక్కొక్కరికి నలుగురు, ఐదుగురు పిల్లలు ఉన్నారు. ఇంక కొందరిని బరిసెలతో పొడిచారు- ఇంకా ఇద్దరికి ప్రమాదకరమైన దెబ్బలు తగిలాయి- వీరందరి పట్ల సానుభూతితో అక్కడ ఉన్నటువంటి పేద ప్రజలు ఉన్నారు. వీరికి ప్రభుత్వం రక్షణ కల్పిస్తూ, సకాలంలో ఎక్స్‌గ్రేషియా- రూ.20 వేలు లేదా 25 వేలు వరకు అందించాలని కోరుతున్నాను. వారి పిల్లలకు- చదువుకున్న వారికి ఉద్యోగం ఇప్పించాలని కోరుతున్నాను. అక్కడ జరుగుతున్నటువంటి సంఘటనల మీద సిబిసిఐడి ఉన్నతాధికారులతో న్యాయవిచారణ జరిపించాలని కోరుతున్నాను. అది ఏదో

భార్యాభర్తల మధ్య తగాదా అయితే అంతకుముందు మూడు గంటలోనే వారికి బాంబులు, తుపాకులు ఎక్కడనుంచి అందాయి? ఆలోచించాలని కోరుతున్నాను. అట్లాగే వారికి న్యాయం చేకూర్చడానికి తగిన నష్టపరిహారం అందించాలని, రక్షణ కల్పించాలని యీ సందర్భంగా కోరుతూ యీ అవకాశం ఇచ్చిన సభకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ జె. ప్రసాదరావు:- (సత్తుపల్లి) అధ్యక్షా, ఏలేరుపాడు మండలంలో కొన్ని గ్రామాలు, సత్తుపల్లి నా నియోజకవర్గం క్రింద వస్తాయి. దాదాపు 8,9 నెలల కాలంలో కూడా ముఖ్యమంత్రిగారికి, ఇతర అధికారులకు, పోలీసు అధికారులకు కూడా అక్కడ నక్సలైట్ల యాక్టివిటీస్ గురించి ప్రత్యేకంగా లెటర్ ద్వారా ఇంటిమేట్ చేయడం జరిగింది. అయినా గానీ, తగిన చర్య తీసుకోలేదు. పోలీసుస్టేషన్ ఉన్నది కానీ నామమాత్రంగానే ఉంది. ఎన్నో అక్రమాలు చేసినా, దాడి చేసినా పోలీసులు ఏమీ చేయడం లేదు- పోలీసులను బెదిరించిన తరువాత మాత్రం యీ సంఘటన జరిగింది. ఏ పార్టీ వారు అయినా సరే చాలా అమానుష చర్య జరిగింది. ప్రత్యేకంగా గవర్నమెంటుకు ఒక నోట్ ఇచ్చారు. దీనిలో చూసినప్పుడు ఎక్కడా కూడా అక్కడ జరిగిన సంఘటనకు పొంతన లేకుండా ఉన్నది. ఎందుకంటే- ప్రభుత్వాలు మారినా, అధికారుల వైఖరి మాత్రం మారలేదు- ప్రభుత్వం ఉన్నా, అధికారులు ఇచ్చిన నోట్ చదవడం తప్ప దాదాపు అక్కడ జరిగిన సంఘటన దీంట్లో కనిపించడం లేదు- సంబంధం లేదు. శ్రీ పి. నాగేశ్వరరావు ఎట్లా తృప్తిపడ్డారో తెలియదు. మూడవ తారీఖు సంఘటన జరిగింది- అశ్వారావుపేట, పాత్తూరులో దిగి, అక్కడ నుంచి ఖమ్మం, సత్తుపల్లి యీ ఏరియా నుంచి తిరిగి బయలుదేరి దాదాపు 30 మంది ప్లానుగా యీ కార్యక్రమం చేయడం జరిగింది. నక్సలైట్లు ప్రత్యేకంగా యీ కార్యక్రమం చేసినప్పుడు అక్కడ పోలీసు వస్తుంది- సిఐ- పోలీసు అశ్వారావుపేటలో ఉన్నది. ఈవిధంగా ఖమ్మం నుంచి ఇతర ప్రాంతాల నుంచి, అడవి నుంచి మూవ్ అయి వెళ్తున్నప్పుడు అనుమానంతో అప్పుడే వెంటనే పోలీసుస్టేషన్ (అశ్వారావు పేట)లో పోలీసులకు ఇంటిమేట్ చేయడం జరిగింది.

మ.12.50

ఏలేరుపాడులో వైర్‌లెస్ సెట్ కూడా పనిచేసే పరిస్థితిలో లేదు. అటు కూనవరం నుంచీ ఇటు అశ్వారావుపేట- మండల హెడ్‌క్వార్టర్స్‌కు కూడా కనీసం రహదారి సౌకర్యం కూడ లేదు. ఇది చాలా ప్రధానం. ఈ సంఘటన వల్ల రంగాపురం, మేడేపల్లి గ్రామ ప్రజలు భయభ్రాంతులుగా ఉన్నారు. ఏ మండలంలో అయినా, కార్యకర్తలు గట్టిగా పనిచేస్తే, వారిని తుదముట్టించడం, ఆ మండలాన్ని క్యాప్చర్ చేయడంగా నక్సలైట్స్ పన్నాగం ఉంది. ఈరకంగా

గ్రామాలలో ఎవరూ ఉండరాదనే వారి పన్నాగం పన్నితే ప్రమాదమేర్పడుతుంది. ఏ పార్టీ చైర్మన్ అయినా కావచ్చు. ఈ కార్యక్రమాలు ప్రతి జిల్లాలో కూడా ఉధృతం అయ్యే ప్రమాదం ఉంది. దీనిమీద ప్రభుత్వ వైఖరిని స్పష్టం చెయ్యాలి. ఇదే కంటిన్యూ అయితే ఎం.ఎల్.ఏలు కానీ, ప్రజాప్రతినిధులు కానీ గ్రామాలకు పోలేరు. గ్రామాలలోనే కాదు పట్టణాలకు కూడా - ఒకసారి వారు ప్లాన్ చేసిన తరువాత, ప్రతి కే అవకాశం ఉంది. ఎవరికో వచ్చిందని ప్రభుత్వం కళ్ళు మూసుకుని కూర్చుంటే, రాష్ట్రానికే చిచ్చుపెట్టేందుకు అవకాశం ఉంది. చనిపోయిన వారికి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా తప్పనిసరిగా ఇవ్వాలి. వారి పిల్లలకు చదువులు చెప్పించి, వారి కుటుంబాలకు సహాయం చెయ్యాలి. ఈరోజు చాలా మండలాలు నక్సలైట్ చర్యలకు బలి అవుతున్నాయి. ప్రత్యేకంగా ఈ కేసులో ఐ.జి ఇంటెలిజెన్స్, నక్సలైట్ స్పెషల్ సెల్‌ను పంపి అక్కడ ఎరాడికేట్ చెయ్యాలి. ఈ మండలాన్ని మోడల్‌గా క్యాప్చర్ చేయడానికి ప్రయత్నించారు. సక్సీడ్ అయ్యారు. ఇట్లాగే అయితే జిల్లాలో, ఏ మండలం కూడా నక్సలైట్స్ బారి నుంచి తప్పించుకోవడం కష్టం. స్పెషల్ ఫోర్స్ వేసి చర్య తీసుకోవాలి. ఈ హత్యలకు ఎవరు ప్లాన్ చేశారు అనేది కనుక్కొని, వారిపై తగిన చర్య తీసుకోవాలి. ఇది కేవలం భార్యాభర్తల వివాదం వల్ల జరిగింది కాదు. చాలా ప్లానింగ్‌గా జరిగింది. దీని ప్రభావం అశ్వారావుపేట, జంగారెడ్డిగూడెంలలో కూడా ఉంది. పశ్చిమగోదావరి బౌండరీస్ కనుక ఇక్కడ కూడా ఉంటుంది. ఐ.జి. ఇంటెలిజెన్స్‌కి, నక్సలైట్స్ స్పెషల్ సెల్‌కు స్వయంగా లెటర్ వ్రాశాను. బౌండరీస్ మూవ్‌మెంట్ ఎక్కువగా ఉంది. చూస్తూ ఊరుకుంటే కాదు. ప్రత్యేకంగా నక్సలైట్స్ విషయంలో ప్రభుత్వ వైఖరి వెల్లడించవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారికి, మంత్రిగారికి కూడా నేను మనవి చేస్తున్నాను. చాలా ప్రమాద పరిస్థితి ఉంది. ఎక్స్‌గ్రేషియా విషయంలో తగిన విధంగా సహాయం చెయ్యాలి. ఉన్న పోలీసు చాలు. ఉన్న దానినే పటిష్ఠం చెయ్యాలి. ఇంకా సి.బి.సి.ఐ.డి అవసరం లేదు. ఉన్నవారికే తగిన పవర్స్ ఇస్తే, కొంత త్వరగా ఎరాడికేట్ చేసేందుకు అవకాశముంది. ఆ కెపాసిటీ ఉంది. ముందు ప్రభుత్వ వైఖరి స్పష్టం చెయ్యాలి. ఏలేరుపాడులో ఎరాడికేట్ చేస్తూ, ఇతర ప్రాంతాలకు పాకకుండా చర్య తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్:- ఈ దారుణంలో ఇన్‌వాల్వ్ అయిన ముఖ్యులు ఇద్దరు నిందితులు, ఏనుగు అప్పయ్య సన్ ఆఫ్ నారాయణ, నర్ర వెంకటేశ్వరరావు, సన్ ఆఫ్ ప్రభాకరరావులను 7వ తేదీన అరెస్టు చేసి, 8వ తేదీన రిమాండుకు పంపడం జరిగింది. గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. ముఖ్యంగా వారు ప్రభుత్వం ఇచ్చిన సమాధానంతో తృప్తి చెందలేదని, ఫ్యామిలీలో ఉన్న

విభేదాల వల్ల మాత్రమే జరిగింది అని సమాధానం చెప్పారని వారన్నారు. మేము కూడా కేవలం అదే అని అనం. అది కూడా వాస్తవమన్న మాట. రంగనాయకులు గారు మంచి పనిచేయాలనే ఉద్దేశంతో చంద్రయ్య అనే వ్యక్తి-ఎవరయితే మొదటి భార్యను వదిలేసి, రెండవ ఆమెను వివాహం చేసుకున్నాడో, ఆ మొదటి స్త్రీకి మెయిన్‌టెనెన్స్ కోసం కోరినప్పుడు, మంచి ఉద్దేశ్యంతో సహాయం చెయ్యాలని చూశారు. ఒక్క విషయం మాత్రం అంగీకరిస్తున్నాను. పి.వి. గ్రూపుకు చెందిన ఎక్స్‌ట్రీమిస్టులు ఈ డిస్‌ప్యూట్‌ని ఎడ్వాన్‌టేజ్‌గా తీసుకుని, ఆ గ్రామంలో సుప్రీమసి సంపాదించడానికి, ఫ్యామిలీ డిస్‌ప్యూట్ ఉపయోగించుకున్నారని చెప్పడంలో సందేహం లేదు. ప్రతి చోటా, వారు చేస్తున్న పనులు ఇవే. కుటుంబ తగవులు, ల్యాండ్ వివాదాలు వంటివి అవకాశంగా తీసుకుని, ప్రతి గ్రామంలోకి వచ్చి, సుప్రిమసీ సంపాదించాలనే ఉద్దేశంతో చేస్తున్నారు. స్పాంటేనియస్‌గా జరిగిందని అనడం లేదు. ప్లాన్ చేసుకునే చేశారు. అర్ధరాత్రి ఈ హత్య జరిగిందంటే స్పాంటేనియస్ అనడానికి వీలు లేదు. చర్య తీసుకుంటూనే ఉన్నాము. అరెస్ట్ అయినవారు ముఖ్య నిందితులలో ఇద్దరు. మిగతా వారిని కూడా అతి త్వరలో అరెస్టు చేయించే ప్రయత్నం చేస్తాను. పోలీసు స్టేషనులో ఆయుధాలు లేవనీ, వైర్‌లెస్ కూడా లేదని అన్నారు.

శ్రీ పి.నాగేశ్వరరావు:- వైర్‌లెస్ ఉంది. ఉపయోగించలేదన్నాము. ఆయుధాలు లేవు డి.ఐ.జి కూడా ఒప్పుకున్నారు. రివాల్వర్ తప్ప ఇంకేమీ లేవు.

శ్రీ డి.శ్రీనివాస్:- నాగేశ్వరరావు గారికి ఎంత ఆందోళన ఉందో నాకూ అంతే ఉంది. కాదనడం లేదు. ఆ విషయాలేమిటి? ఎందుకు జరిగాయి, తప్పకుండా దర్యాప్తు చేయించి, తప్పకుండా చర్య తీసుకుంటాము. పిల్లల చదువుల గురించి చెప్పారు. వారి పిల్లలకు తగిన ఏర్పాట్లు చేస్తాము. అవసరమైతే హాస్టల్‌లో పెట్టి, చదివించడానికి కూడా తగిన ఏర్పాట్లు చేస్తాము. ఎక్స్‌గ్రేషియా విషయం అడిగారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఇస్తాము. పికెటింగ్ పెట్టడం జరిగింది. ఇటువంటి సంఘటనలు జరగకుండా కావలసిన ప్రికాషన్స్ తీసుకుంటాము. త్వరలో మిగతా వారిని కూడా అరెస్టు చేయిస్తాము.

శ్రీ జె.ప్రసాదరావు:- పోలీసుస్టేషన్ స్ట్రెంగ్తెన్ చేయడానికి మంత్రిగారు పూనుకోవాలి. ఒకటో, రెండో క్యాంప్స్ పెట్టాలి. వెంటనే ఏర్పాటు చేస్తారా?

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:- ఎక్స్‌గ్రేషియా విషయంలో ఉదారంగా ఉండాలి. అనేక సందర్భాలలో ఉదారంగా ఇచ్చిన సంఘటనలున్నాయి. వారంతా హరిజన కుటుంబాల వారు. కూలీనాలీ చేసుకునే వారు. రూ.10 వేలు కాక,

రూ. 20 నుండి రూ.25 వేల వరకూ ఇవ్వాలి. రూ. 10 వేలు సాధారణ పరిస్థితులల జరుగుతుంది. ఎరీ దిక్కులేని వారు. పిల్లలు అనాథలయినవారు. ఆ దృష్ట్యా పెంచడం చాలా అవసరం. వారి ఉదారత్వానికి బాగుంటుంది. చెప్పుకోడానికి ఆ కుటుంబాలకు బాగుంటుంది.

శ్రీ డి.శ్రీనివాస్:- పిల్లల చదువులకు కావలసిన ఏర్పాట్లు చేస్తామని చెప్పాన నార్మల్‌గా ఇటువంటి కేసులకు ఎక్స్‌గ్రేషియా క్రింద రూ.10,000 స్టాండర్డ్‌గా ఇస్తాము. దయచేసి అంగీకరించాలని మనవి చేస్తున్నాను. అవుట్‌పోస్ట్ అన్నారు. ఓపెన్ చేయించేందుకు పరిశీలించి, తప్పకుండా పాజిటివ్‌లో లైన్‌లో ఆలోచిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ జె.ప్రసాదరావు:- ఎర్లీగా ఆపరేట్ చేసే అవకాశం ఉందా? చాలా ప్రమాద పరిస్థితిగా ఉంది.

శ్రీ డి.శ్రీనివాస్:- వారు చెప్పిందానికి తప్పకుండా ఏర్పాట్లు చేస్తాము.

శ్రీ పి.నాగేశ్వరరావు:- మంత్రిగారి హృదయం కరిగినట్లు లేదు. ముఖ్యమంత్రిగారు మదనపల్లిలో రూ.20 వేలు ఇచ్చారు. పార్టీపరంగా ఆలోచించవద్దు. అక్కడున్న పరిస్థితులను మేము చెప్పాము. ఇంకా చెబితే గుండె ఆగిపోతుంది. 5గురు అమ్మాయిలుంటే ఒక అమ్మాయి పెళ్ళి అయింది. గర్భిణీ స్త్రీ. వారు ప్రాధేయపడితే, నిరాకరించి, బయటకు వెళ్లగొట్టారు. తండ్రి చనిపోయిన 12 గంటలలో అమ్మాయి ప్రసవం అయింది.

మ.1.00

శ్రీ పి. నాగేశ్వరరావు :- ప్రసూతి వైద్య సౌకర్యాలు కూడా లేవు. మేము పోయి చందాలు అడిగి డబ్బులు ఇచ్చి వచ్చాము. మనకు ఆ కనికరం ఎట్లా వస్తుంది? రూ.20 వేలు మదనపల్లిలో ఎట్లా ఇచ్చారు? ఇక్కడ ఇవ్వడానికి ఏమయింది? మేము ఇక్కడ డిమాండు చేస్తున్నది రూ.20 వేలకు. ఆ ఆలోచన చేయరా? మీకు డబుల్ స్టాండర్డ్స్ ఉండదలచుకుంటే ఉంచుకోండి. మాకేమీ అభ్యంతరం లేదు. I appeal once again to this Governmenr to re-assess the whole position. మా రిక్వెస్టు అనుమతించమని కోరుతున్నాము. పేదవాళ్లు, హరిజనులూ, బలహీనవర్గాల వాళ్లే ఉన్నారు. ఒ.సి క్యాస్ట్ కూడా లేరు. పిల్లలు ఉన్నవాళ్ళున్నారు. రూ.20 వేల చొప్పున ఇవ్వమని మరొకసారి కోరుతున్నాము. ఇస్తే ఇవ్వండి. మిమ్ములను బ్రతిమలాడవలసిన అవసరం ఏమీ లేదు. మరొకసారి కన్సిడర్ చేయమని కోరుతున్నాము.

శ్రీ డి.శ్రీనివాస్:- అధ్యక్షా, నాగేశ్వరరావు గారు చాలా బాధపడుతూ చెబుతున్నారు. కాదనడం లేదు. కాకపోతే డబుల్ స్టాండర్డ్స్ కానీ అటువంటివేమీ

లేవు. ప్రభుత్వం తరఫున మనస్ఫూర్తిగా అనౌన్సు చేశాను. వారు ఒక మాట అన్నారు. ముఖ్యమంత్రిగారు ఉంటే నేను ఒప్పించి ఎక్కువ తీసుకునేవాడినీ, మంత్రిగారికి కనికరం లేదు అన్నారు. అట్లా ఏమీ లేదు. నాకు పూర్తిగా కనికరం ఉంది. నాది సింపతిటిక్ హృదయం. కాకపోతే రూల్సును, పరిమితిని బట్టి అనౌన్సు చేశాను. ఆ తరువాత ముఖ్యమంత్రిగారికి రిప్రజెంట్ చేసి...

శ్రీ పి.నాగేశ్వరరావు:- మదనపల్లిలో వాట్ రూల్ యూ హావ్ అప్లయిడ్? రూ. 20 వేలు ఎట్లా ఇచ్చారు? రూల్సు అంటున్నారు. చెప్పండి.

శ్రీ డి.శ్రీనివాస్:- మీరు చెప్పింది వాస్తవమే. కాదనడం లేదు. రూ. 10 వేలు రూల్సు ప్రకారం అనౌన్సు చేశాను. ఓవర్ అండ్ అబౌ అది ఆలోచించి దానిని కూడా పరిశీలిస్తాము.

ప్రభుత్వం దృష్టి తీసుకువచ్చిన అత్యవసర ప్రాముఖ్యముగల విషయము:

-చిట్యాల మండలం, నేరేడు గ్రామంలో శ్రీ టి. సన్యాసిరావు మరియు యితరులపై దాడిచేయుట గూర్చి.

Sri D. Srinivas Home (Police-F) Department :- Nerada is a factious village with three different groups owing alligiance to different political parties. During course of inaugural function of new extension block of Zilla Praja Parishad High School on 20.8.90 there was a clash between the groups. The matter was reported at the Police Station by both the parties. On the complaint of Dubbaka Sathi Reddy, a case in Cr.No.75/90 was registered against Itharaju Sathaiah, Tirugudu Sanyasi Rao and Vaddegani Shankaraiah. On a complaint of Tirugudu Sanyasi Rao, A case in Cr.No.76/90 was registered against Vaddegani Narasimha, Dubbaka Narasimha Reddy and Kalimera Biksham. The accused in both the cases were arrested on 22.8.90 and sent to judicial custody. The cases are under investigation. In retaliation of the above incident some un-known culprits have cut citrus and mango trees and damaged P.V.C pipes of Miryala Ramachandraiah, Dubbaka Soma Reddy and Marla Ram Reddy on 24.8.90. Three cases viz., Cr.Nos. 78/90, 79/90 and 80/90 have been registered and they are under investigation. On 8.9.90 Dubbaka Narasimha Reddy and 6 others have threatened Vaddegani Shankaraiah for which there was clash between both

the groups at the house of Dubbaka Mohan Reddy in which Sakkubai and two others and Tirugudu Sanyasi Rao and Yella Goud, sustained injuries. On the complaint of Vanaparthy Chandraiah a case in Cr.No.89/90 was registered against Dubbaka Narsi Reddy and 6 others. On the complaint of Dubbaka Ramachandra Reddy, a case in Cr.No.90/90 was registered against Vaddegani Yella Goud and 19 others. All the accused were arrested on 14.9.90 and 17.9.90 and cases are under investigation. Since there was tension in the village and both the parties resorted to violence, security proceedings under section 107 Cr.P.C. have been initiated on 22.9.90 against bothe the parties. There was a clash between both the groups on 29.9.90 while Dassera processions were passing through the house of Dubbaka Pulla Reddy, when some miscreants pelted stones on the procession and in retaliation some workers attacked the houses of Dubbaka Pulla Reddy and Dubbaka Kondal Reddy and caused damage. On complaint of Dubbaka Pulla Redy, a case in Cr.No.102/90 was registered against Cherupally Seetharamulu and 40 others. On the complaint of Vanaparthy Chandraiah, a case in Cr.No. 104/90 was registred against Dubbaka Narender Reddy and 53 others. The cases are under investigation for the apprehension of accused. On 1.10.90 Dubbaka Seetha Reddy and 66 others have formed themselves into an unlawful assembly and attacked one Bolloju Nagabhushanam who was going to Chityal on his moped. They also attacked the barber shop of Jampala Narasimha and the houses of Vaddegani Shankaraiah, Tirugudu Sanyasi Rao and Maddi Krishnaiah and caused damages to some household articles. On a complaint of Vaddegani Shankaraiah a case in Cr No.105/90 and on complaint of Jampala Narasimha, a case in Cr.No.106/90 and on the complaint of Tirugudu Sanyasi Rao, a case in Cr.No.107/90 were registered against Dubbaka Seetha Reddy and 66 others and they are under investigation for apprehension of the accused. Security proceedings under section 107 Cr.P.C. have been initiated against both the parties and an armed

picket is posted in the village to prevent further untoward incidents. At present the situation is under control.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు వాస్తవం కాని విషయాలు చెప్పారు. ప్రధానంగా నేను 3,4 అంశాలు చెప్పదలచుకున్నాను. ఇది ఫాక్షన్ విలేజ్ కాదు. మీరు గత 10 సంవత్సరాలుగా తీసి చూడండి. అక్కడ ఒక్క సింగిల్ ఇన్సిడెంటు ఉంటే చూపించండి. ఉన్నాయా అంటే అప్పుడు నేను ఫాక్షన్ విలేజీ అని చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఆల్ ఆఫ్ఏ సడెన్‌గా ఫాక్షన్ విలేజీగా మారిందా? అసలు జరిగిందేమంటే- ఆ ఊరిలో ఒక స్కూలు బిల్డింగు కట్టారు. జడ్.పి. వైస్ చైర్మన్ గారి ఊరు. స్కూలు ప్రారంభోత్సవానికి 20.8.90 నాడు జడ్.పి. చైర్మన్‌గారిని పిలిచారు. ఆ ప్రాంతానికి చెందిన కాంగ్రెసు ఎం.పి గారిని కూడా పిలిచారు. ఇనాగ్యురేషన్ చేస్తున్నప్పుడే కొంతమంది కాంగ్రెసు కార్యకర్తలు వచ్చి వేదిక మీద ఉన్న కుర్చీలు, బల్లలు విసిరేశారు. మైకలు పీకేశారు. ఇది ఫాక్షన్‌కు ప్రారంభం. అందర్నీ పిలిచారు అని సర్పంచ్ అంటే నీవు ఎవడివిరా ఇది చేయడానికి అని సర్పంచ్‌ను దెబ్బలు కొట్టారు. ఆ తర్వాత సన్యాసిరావు ఇది ఎక్కడి అన్యాయం అంటే ఆయననూ కొట్టారు. పైగా వీళ్ళే కొట్టారని రిపోర్టు ఇచ్చారు. మేము ఏమీ చెప్పలేదు. ఇదెలా వచ్చిందో నాకు అర్థం కాలేదు. ఇదయిపోయిన రెండు రోజులకు మా పార్టీకి సింపథైజర్స్‌గా ఉన్న ముగ్గురు రైతుల బత్తాయి, మామిడి తోటలను నరికేశారు. దానిమీద ఇచ్చిన ఫిర్యాదు ఇంతవరకూ విచారించ లేదు. అట్లాగే ఉంది. ఆ తరువాత ధర్మరాజా అన్న రైతు పంప్‌సెట్ ముక్కలు ముక్కలుగా చేసి బావిలో వేశారు. ఇది జరిగిన తరువాత దసరా పండగ వచ్చింది. ఆ పండగనాడు పోలీసులే నిర్ణయించారు. అయ్యా జమ్మి చెట్టుకు పోయే ప్రొసెషన్‌లో కాంగ్రెసు పార్టీ వాళ్ళు ముందుగా వెడతారు, మీరు తరువాత వెళ్లండీ అంటే కాంగ్రెసు వాళ్ళు ముందుగా వెళ్ళారు. పోయి వచ్చినప్పుడు మా పార్టీ వాళ్ళు ఎవరూ ఏమీ అనలేదు. ఆ తరువాత మా పార్టీ పక్షాన ఉన్నవారు మొత్తం అంతా 500 మంది స్త్రీ పురుషులు అంతా జమ్మి దగ్గరకు పోయి వస్తున్నారు. వస్తుంటే వీరి ఇళ్ళ ముందుకు రాగానే వారు లేచి అక్కడ పోగయ్యి వచ్చి, అటాక్ చేయడానికి సిద్ధమయ్యారు. అక్కడున్న పోలీసులు వారిని బలవంతంగా నెట్టి తీసుకువెళ్లి ఒక ఇంటిలోకి తోసి ఆ ఇంటి తలుపులు పెట్టారు. వాళ్ళు లోపలకు పోయిన వెంటనే జనంలోంచి రాళ్ళు తీసుకుని విసిరారు. తలుపులు వాళ్ళే పెట్టారు. అక్కడ ఆడవాళ్ళు, పిల్లలూ ఉన్నారు. ఈ జనంలో ఉన్నవాళ్ళే రాళ్ళను తిరిగి తీసుకుని ఆ ఇంటిమీద వేశారు. దెబ్బలు తగిలాయి. పోలీసులు లాఠీఛార్జి చేస్తే వీళ్ళకే దెబ్బలు తగిలాయి. మళ్ళీ వాళ్ళేపోయి దరఖాస్తు పెడితే ఏమిటి? దానిని ఫాక్షన్ అనీ, ఇద్దరూ

ఘర్షణ పడ్డారనీ మంత్రిగారు చెబుతుంటే నాకేమీ అర్థం కావడం లేదు. మేము ఏమి చెప్పాలి? ఇది దసరా నాడు జరిగింది. 29వ తేదీ దసరా. 30 తేదీ ఏమీ లేదు. 30వ తేదీ నాడు పోలీసులు భద్రంగా కావలి కాశారు. ఏ గోలా లేదు కదా అని 1వ తేదీనాడు వెళ్లిపోయారు. 1వ తేదీ నాడు ఇత్తడి పనిచేసుకునే కంచరి స్కూటరు పైన చిట్యాల గ్రామానికి పోతుంటే ఆ స్కూటరు తీసుకుని విరగకొట్టి పారేశారు. ఆ స్కూటరు గురించి మీరు ఏమీ జవాబులో వ్రాయలేదు. అతని మీద దాడి చేశారని వ్రాశారు తప్ప దెబ్బలు కొట్టిన ముచ్చట వ్రాయలేదు. ఇదీ సమాధానం పరిస్థితి. అక్కడ నుంచీ ఒక మంగలి డబ్బా కొట్టు పెట్టుకుని మంగలి పని చేసుకుంటుంటే అవన్నీ విరగకొడితే దానిని చెప్పి చెప్పనట్టు చెప్పి వదిలేశారు. ఈ సన్యాసిరావు అన్న ఆయన సారా కొట్టు పెట్టుకుని కమీషన్‌కు అమ్ముకుంటాడు. ఆయన ఇంటిలోకి పోయి తలుపు విరగకొట్టి ఆ ఇంటిలో ఉన్న సూయింగ్ మెషీన్, రేడియో, ఫోటోలు సామానులూ అన్నీ విరగకొట్టి దాని తరువాత సారా అమ్మిన డబ్బులు రూ.3 వేలూ, రెండు బస్తాల సారా పాకెట్లూ తీసుకుపోయారు.

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

తల్లిదో, భార్యదో నల్లపూసల గొలుసు తీసుకుపోయారు. మరొకసారి రెండు సైకిళ్ళు విరగకొట్టి బావిలో వేసి డబ్బులు ఎత్తుకుపోయారు. ఆ తరువాత 4 ఇళ్ళ మీద దాడి చేసి పెంకులు పగులకొట్టి పోయారు. కేవలం ఒక్కడినీ అరెస్టు చేయలేదని వ్రాశారు. అదేమంటే ఇది ఫాక్షన్ విలేజీ అని చెబుతున్నారు. దయచేసి మీ పోలీసుల రికార్డులు తీయించండి. ఆ ఊరిలో ఎక్కడయినా, ఏదయినా ఘర్షణలు జరిగి ఉంటే అప్పుడు ఫాక్షన్ అని చెప్పవచ్చు. ఏమీ లేకుండా మీరు ఫాక్షన్ విలేజీ అని ఎట్లా చెప్పారో నాకు అర్థం కావడం లేదు. ఈ 8 నెలల నుండీ ఫాక్షన్ విలేజీగా మారిందని చెప్పారా?

మ.1.10

వరుసగా ఆ పార్టీ వాళ్ళు ఏమి చేసినా ఏమీ అనకపోతే మంచి అన్నట్లు, లేకపోతే ఫాక్షన్ అన్నట్లా? ఇది ఎక్కడి న్యాయం? ఇళ్ళమీద దాడి చేసిన వాళ్ళను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటే తెల్లవారి మంత్రిగారు సద్భావనా యాత్రకు వచ్చి (మా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగారు) చెప్పగానే వదిలిపెట్టినారు. ఇండ్లలో దొంగతనం చేసి తలుపులు పగులగొట్టి సామానులన్నీ ధ్వంసం చేస్తే ఏ కేసు లేకుండా వదిలిపెట్టినారు. అసలు వారేమో పట్టుకోలేదని చెబుతున్నారు. ఇంక మేము ఏమి చెప్పేది. ఇలాంటి పరిస్థితులలో పోలీసులు కార్యభారాన్ని ఎలా నిర్వహిస్తారు? అసలు పోలీసులు పట్టుకుని కేసు బుక్ చేసినా పాటించకుండా అప్పటికప్పుడు మంత్రిగారి దగ్గర వున్న బి.ఎన్. రెడ్డి,

ఎం.పి. గారే ఆర్డరు ఇచ్చివేసినారు. ఇలాంటి పరిస్థితి ఇవాళ జరుగుతూ ఉన్నదంటే అసలు శాంతిభద్రతలు ఎలా కాపాడబడుతున్నాయనేది మంత్రిగారే చెప్పాలి. వాళ్ళను ఎందుకు ఇన్ని రోజులు అరెస్ట్ చేయలేదు? అసలు వాళ్ళమీద కేసు పెట్టవలసింది పోయి ఇద్దరు ఘర్షణ పడ్డారు, ఇద్దరు కలబడ్డారు అనే వారి సమాధానం ఎలా వుందంటే 'ఆకుకు అందకుండా, పోకకు పొందకుండా' ఉన్నది. పండ్ల చెట్లు పెట్టుకుంటే అవి కొట్టివేసినారు. ఇండ్లమీద దాడి చేసి తలుపులు విరగ్గొట్టి ఇంటిలో సామానంతా ధ్వంసం చేసినా కూడా వాళ్ళను అరెస్ట్ చేయలేదు. దసరా పండుగరోజు జమ్మిచెట్టు కార్యక్రమానికి వెళ్ళి వస్తూ వుంటే ఆయన మీద దాడి చేసినందుకు ఆయన ఎదురురాయి విసిరారు గనుక ఆయనను అరెస్ట్ చేయలేదని మా కన్‌సర్న్ చెబితే మేము ఏమి చెప్పాలి, ఎవరికి చెప్పాలి? అసలు ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు అనేవి లేవు మేము మా ఇష్టం వచ్చినట్లు చేస్తాము, ఏమీ అనకుండా పడివుంటే ఉండండి లేకపోతే వెళ్ళిపొమ్మని ఏమయినా వుంటే చెప్పమనండి. అదన్నా చేస్తాము. ఈవిధంగా వుంటే ఏ పోలీసులు పని చేయలేరు. ఎవరి వల్ల కాదు. ఈ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు జోక్యం చేసుకుని ఎవరి ఇష్టం వచ్చిన పని వారు చేస్తే ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పని చేయలేదని మాత్రం చెప్పదలచుకున్నాను. ఇప్పటికయినా ప్రభుత్వం గమనించి వారిపైన కఠినంగా చర్య తీసుకుంటారా? ఫాక్షన్ విలేజ్ అని ప్రభుత్వమే ఇలా చెబితే ఎలాగండీ? ఎలా ఫాక్షనో చెప్పమనండి. గత 10 సంవత్సరాలుగా ఏమన్నా ఘటనలు జరిగాయా? ఏదయినా వుంటే ఒక్క కేసు చూపించండి. ప్రభుత్వం వారిపైన యాక్షన్ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- నా అసెంబ్లీ నియోజకవర్గంలోని నేరెడ గ్రామ సర్పంచ్, చిట్యాల మండలం ప్రజాపరిషత్ అధ్యక్షుడు సి.పి.ఎంకు చెందిన ఆయన. తెలుగుదేశం ఎం.ఎల్.ఎను నేను. స్థానిక ఎం.పి. కాంగ్రెస్. అయితే అక్కడ ఒక సద్భావన ఉండాలని. మంచి సాంప్రదాయాన్ని సృష్టించాలనే ఉద్దేశంతో ఆ సర్పంచ్, మండల అధ్యక్షుడు అక్కడ ఒక స్కూల్ బిల్డింగ్ ప్రారంభోత్సవానికి ఎం.ఎల్.ఎను, ఎం.పిని, అందరినీ పిలిచారు. మేమందరం, ఎం.పిగారు, జిల్లాపరిషత్ చైర్మన్‌తో సహా ఆ గ్రామానికి ప్రారంభోత్సవానికి వెడదామనే సమయంలో 10 మంది గుండాలు- గుండాలు అంటే కాంగ్రెసు పార్టీ వాళ్ళకు కోపం వస్తుంది. కాబట్టి సింపథైజర్స్ అనే పేరుతో కాంగ్రెస్ పార్టీకి చెందినవారు వచ్చి మైకులు విరగ్గొట్టి, స్టేజ్ విరగ్గొట్టి నానా గొడవ చేసి సన్యాసిరావనే సి.పి.ఎం కార్యకర్తను కడుపులో బలంగా తన్నడంతో ఆయన అక్కడికక్కడే స్పృహ లేకుండా పడిపోయారు. అప్పుడు నేను ఎం.పి. గారిని ఏమిటయ్యా మీ కార్యకర్తలు ఇలా చేస్తున్నారంటే నేను ఇందులో ఎవ్వరిని

గుర్తుపట్టలేనని, వీళ్ళు నేను చెబితే వినే పరిస్థితిలో లేరన్నారు. మేమందరం 2 గంటలు అక్కడ వుండి కొట్లాట లేకుండా చాలా ప్రయత్నం చేసినాము. మా కార్యకర్తలను కొందరిని కొట్టడం జరిగింది. ఇప్పుడు మనకు ఫలాన్ని ఇచ్చే చెట్లను సిట్రస్ గార్డెన్‌ను మొత్తం నరికివేశారు. దానికి కూడా కేసులు పెట్టాము. 12వ తేదీ నాడు ఎం.పి. సమక్షంలో జరిగిన దానికి వారు కేసులు పెట్టారు. తరువాత అదే రిటాలియేషన్ అని 29వ తేదీనాడు దసరా ఊరేగింపులో పోలీసులు అక్కడ ఉండి పర్మిషన్ ఇచ్చిన పరిస్థితుల్లో ముందు రూలింగ్ పార్టీ వారు కాబట్టి వారికే పర్మిన్ ఇచ్చారు. వారు వెళ్లి వచ్చిన తరువాత మరల వీళ్ళు జమ్మి కార్యక్రమానికి వెళ్ళి వచ్చే లోపల వీళ్ళ ఇండ్లమీద పడి దోచి నానాబీభత్సం చేశారు. అక్కడ ఉన్న సన్యాసిరావు ఇంటిలోని బంగారం, పైసలు పోయాయి. ఒక మంగలి అతన్ని నానా గొడవ చేశారు. ఇలాంటి పరిస్థితులలో పోలీసులు ఉభయ పక్షాల వారిని అరెస్ట్ చేస్తే బాగానే వుండేది. కానీ అలా జరగలేదు. మరి నేను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగారితో మాట్లాడితే నేను అలా చెప్పలేదని వారన్నారు. ఒకవేళ వారు యాక్షన్ తీసుకోమని నిష్పక్షపాతంగా చెబితే నాకు ఎలాంటి అభ్యంతరం ఉండేది కాదు. కానీ మా ఖర్మ ఏమిటంటే మా జిల్లాకు ఒక డీఫాక్టో చీఫ్ మినిష్టర్ ఉన్నారు. ఒక వ్యక్తి జిల్లాలో డీఫాక్టో అయి చీఫ్ మినిష్టర్‌గా చేస్తున్నారు. ఈ రోజు జిల్లాల్లో వున్న లా అండ్ ఆర్డర్‌ను, అడ్మినిస్ట్రేషన్ మొతాన్ని ఆయన కంట్రోల్‌లోకి తీసుకున్నారు. గెస్ట్‌హౌస్‌లలో కూర్చుండి ఆఫీసర్లకు ఇన్‌స్ట్రక్ట్ చేస్తే మొత్తానికి మొత్తం వాళ్ళను విడిచిపెట్టిన పరిస్థితి ఈ రోజు వున్నది. నేను మొన్న వెళ్లివచ్చాను. మరల సన్‌డే ఆ గ్రామానికి వెళ్ళి వచ్చాను. అక్కడంతా నిర్మానుష్యంగా ఉంది. ప్రజలు ఎవరూ ఉండే పరిస్థితి లేదు. నలుగురు పోలీసులను పెట్టారు. నేను ఎం.ఎల్.ఏగా ఆ ఊరికి వెడితే ఊరంతా తిరిగి వచ్చేసరికి అప్పుడు పోలీసులు డ్రస్ వేసుకుని వస్తున్నారు. ఏమిటయ్యా అంతా అయిపోయిన తరువాత పోలీసులు వస్తారనే దానిని నిజం చేస్తున్నారా, నేను వచ్చి ఇంతసేపయితే మీరు ఇప్పుడా వచ్చేది, నాకు ఏమన్నా అయితే మీరు ఏమిచేసే వాళ్ళు అని అడిగితే మేము స్కూలులో ఉన్నాము సార్, మీ కారు చూసినాము కానీ మీరు రాలేదేమో అని అనుకున్నాము సార్ అని జవాబు యిచ్చారు. కానీ పరిస్థితి రూలింగ్ పార్టీ ఎం.పిలు, ఎం.ఎల్.ఏలు వెడితే ఎస్కార్ట్స్, డి.ఎస్.పి.లు ఫాలో అవుతారు. ఆర్.డి.ఓ.లు ఫాలో అవుతారు. మేముపోతే కనీసం పోలీసు కానిస్టేబుల్ లేని దుస్థితి ఏర్పడింది ఏమిటి ఈ పరిస్థితి.

మిస్టర్ స్పీకర్:- దయచేసి కామెంట్ చేయవద్దు.

శ్రీ ఎం.రఘుమారెడ్డి:- ఒక్క విషయం అధ్యక్షా, పంచాయతీ, మండల్ ఎలక్షన్లలోను, మన ఎన్నికలలోను ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయో చూడండి.

ఆ ఊరిలో 10 మంది కాంగ్రెస్ వాళ్ళు వున్నారు. వాళ్ళు ఇంత అరాచకం చేస్తూ వుంటే మనకు కొట్లాటలు వద్దు, శాంతంతో వుండండని అంటే అలాగే ఉన్నారు. అలాంటి వాళ్ళు మీద ఈ రోజు కాంగ్రెసు వాళ్ళు ఈవిధంగా గుండాయిజం చేస్తూ వుంటే ఏమిటి పరిస్థితి? మరి డీఫాక్టో చీఫ్ మినిస్టర్ స్థానిక ఎం.పి గారిని ఒక చిన్నమాట అడిగితే ఆయన ఇచ్చిన సమాధానం ఏమిటంటే అయ్యా అంటే మాకు రెండు చెలికలు ఉన్నాయి. ఈ చెలిక నాకు ఇచ్చారు. ఇంకొక చెలిక ఇంకొక ఆయనకు ఇచ్చారు. కానీ ఆ చెలిక ఆయన వచ్చి నా చెలికలో దౌర్జన్యంగా పెత్తనం చేస్తూ వుంటే నేను ఏమి చేయాలి, ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నాను. అని సమాధానమిచ్చారు. ఈవిధంగా రూలింగ్ పార్టీకి చెందిన ఎం.పి కాంగ్రెసు ఏజెంట్‌గా పనిచేస్తూ వుంటే సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుంది? కాబట్టి అక్కడి ప్రజలకు న్యాయం కలుగజేయాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్:- అరెస్ట్‌లు ఏమీ చేయలేదని చెప్పడం జరిగింది. అది చిన్న గ్రామం అయినప్పటికీ కూడా కేసులు చూసినట్టయితే మొత్తం 19 కేసులు బుక్ అయినాయి. ఆగస్ట్ 26వ తేదీన రెండు కేసులు బుక్ అయినాయి. రెండు వర్గాల వారిని కూడా అరెస్ట్ చేయడం జరిగింది. చార్జిషీట్ ఇవ్వడం జరిగింది. కేసు ఇన్వెస్టిగేషన్‌లో వున్నది. ఆగస్ట్ 24వ తేదీన మూడు కేసులు కేస్ నం.78/90, 79/90, 80/90 బుక్ చేయడం జరిగింది. తరువాత సెప్టెంబర్ 8వ తేదీన రెండు కేసులు బుక్ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు ఏ స్టేజ్‌లో ఉన్నది? ఏ దానిలో అయినా చార్జిషీట్ ఇచ్చారా?

శ్రీ డి.శ్రీనివాస్: కొన్ని కేసులు అండర్ ఇన్‌వెస్టిగేషన్‌లో ఉన్నాయి. ఫస్ట్ రెండు కేసుల వారిని అరెస్ట్ చేయడం జరిగింది. ఛార్జిషీట్ ఇవ్వడం కూడా జరిగింది.

మిష్టర్ స్పీకర్:- జైలులో వున్నారా, బెయిల్ మీద ఉన్నారా?

శ్రీ డి.శ్రీనివాస్:- బెయిల్ మీద వున్నారు. అన్నీ మైనర్ కేసులు. మరల సెప్టెంబర్ 22వ తేదీనాడు చిట్యాల పోలీసులు కేసు బుక్ చేసి సెక్షన్ 107 కింద రెండు గ్రూప్స్‌ను రిస్ట్రిక్ట్ చేసినారు. మరల సెప్టెంబర్ 29వ తేదీ దసరా రోజు మూడు కేసులను బుక్ చేయడం జరిగింది. వారు అక్యూజ్డ్ అబ్‌స్కాండ్ అయి ఉన్నారు. దొరకడం లేదు. ఆ తరువాత అక్టోబర్ 1వ తేదీన మూడు కేసులు బుక్ చేయడం జరిగింది. రాఘవరెడ్డి గారు మనవి చేసినట్టు రెండు వర్గాల వారిలో ఎవరు కూడా అరెస్ట్ కాలేదు.

మ.1.20

కేసులు బుక్ చేయలేదనే సమస్య ఏమీ లేదు. ఎవరో చెబితే వదలడం గాని అటువంటి ఫార్మాలిటీగానీ ఏమీ జరగదు. తప్పకుండా యిన్వెస్టిగేట్ చేసి దానిలో ఇన్‌వాల్వ్ అయిన వారిని త్వరలో అరెస్టు చేయించే ప్రయత్నం చేస్తాం.

మిస్టర్ స్పీకర్:- చార్జిషీటు కూడా తొందరగా వేయించండి.

శ్రీ డి.శ్రీనివాస్:- చేయిస్తాము.

శ్రీ బి.వెంకటేశ్వరరావు:- ఒక క్లారిఫికేషను. కేసులు బుక్ చేశామన్నారు. తమ ద్వారా నేను మంత్రిగారిని అడుగుతున్నాను. స్కూల్ బిల్డింగ్ ఓపెన్ చేసుకున్నందుకు వీరి మీదనే- కేసు కూడా వీరి మీదనే. ఇక్కడ స్పష్టంగా కనబడుతున్నది మంత్రిగారు యిచ్చిన సమాధానములోనే - రెండు వైపులా బుక్ చేయడం జరిగింది. ఎవరైతే ఇండ్లు లూటీ చేశారో, ఎవరి యిండ్లు ధ్వంసం చేయబడ్డాయో, ఎవరి ఊరేగింపు పోతుంటే, వారి ఊరేగింపు మీద రాళ్ళు వేసిన వారు వున్నారో, వారి మీద, వీరి మీద కూడా కేసులు పెట్టడం అంటే యింతకంటే పక్షపాతం ఏమి వుంటుంది?

Mr. Speaker :- Ask them to scrutinise.

Sri D. Srinivas :- Things are very clear.

Mr. Speaker :- In case like confrontation between two groups of people, whoever is the aggressor, case must be against them.

Sri D. Srinivas :- Both are aggressors. దసరా రోజున రెండు వైపులా డామేజెస్ జరిగాయి. రెండు వైపులా కేసులు బుక్ అయినవి. The case is going on for the last 1 1/2 months.

Mr. Speaker :- It is like riding on two horses.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- స్పష్టమైన రుజువులు వున్నవి. ఎవరి యింటిమీద రాళ్ళు వేశారో, వేసినటువంటి వారి మీద పెట్టారు. వీరి మీద పెట్టారు. రాళ్ళు పడిన వారిమీద.

మిస్టర్ స్పీకర్: స్క్రుటినైజ్ చేయమన్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు: దానితో పాటు, పోలీసులకు ఈ పరిస్థితి చాలా అక్వర్డ్ అనిపించి, పోలీసులు తీసుకువెళ్ళి వీరిని జైలులో పెడితే - రఘుమారెడ్డి గారు చెప్పారు- తమరు అంటారు, యిక్కడ పేరు లేనటువంటి వారి పేరు తీయకూడదు అని- కాని డీఫ్యాక్టో చీఫ్ మినిస్టరు అనాలి, నల్లగొండ జిల్లాలో ఆ రకంగా చీఫ్ మినిస్టరుగా వ్యవహరించే ఒక పెద్దమనిషి వెళ్ళి, పోలీసు లాకప్‌లో వున్నటువంటి వారిని వదిలిపెట్టించే వైఖరి ఎక్కడికి దారితీస్తుంది, ఏ రకమైనటువంటి పరిస్థితికి దారితీస్తుంది? లా అండ్ ఆర్డరును కాపాడే పరిస్థితా?

వదిలిపెట్టండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మా బాధ చెప్పనీయండి.

మిస్టరు స్పీకరు:- రాఘవరెడ్డిగారు, అక్కడ ఆగడం మంచిది. మినిస్టరు గారు చాలా పాజిటివ్ ఆన్సరు యిచ్చారు. అక్కడ వదిలిపెడితే మంచిది. మీరు లెంథీగా చెప్పారు. వారిని కూడా చెప్పనిచ్చారు. మీరు దయచేసి వదలండి.

శ్రీ బి.వెంకటేశ్వరరావు:- జరిగిన అన్యాయం గురించి చెప్పనీయండి. కొన్ని క్లారిఫికేషన్సు- ఆయన నియోజకవర్గము.

## సభా కార్యక్రమము

మిస్టరు స్పీకరు:- ఐ అండర్ స్టాండ్. ఒక్కొక్కసారి టైము వుండదు. వినండి, రామచంద్రరాజు గారు, మీది లాస్ట్‌లో టేకప్ చేస్తాను. మధ్యలో కొంత బిజినెస్ ఉంది. నేను హౌస్ ఎటెన్షన్ డ్రా చేస్తున్నాను. యూనివర్శిటీకి సంబంధించి ఈ హౌస్‌లో డిస్కషను వచ్చిననాడు, యూనివర్శిటీ బిల్లు, కాలేజీ సర్వీస్ కమిషను బిల్లు, ఈ రెండు బిల్లులను యింటర్‌డ్యూస్ చేయండి అంటే వారు ఎక్స్‌పిడైట్ చేసి తెచ్చారు. ఇవి నిజంగా మూడు రోజుల ముందు యివ్వవలసి వుండెను. కాని నిన్న సర్క్యులేట్ చేశాము, మీ కోరికపై ప్రభుత్వం వాలంటరీగా తీసుకువచ్చారు, కాబట్టి దాని యింటర్‌డక్షన్ కోరిక యిందులో యాడ్ చేస్తాను. అది ఎల్లుండి టేకప్ చేస్తాను. ఇకపోతే ఒక రెజల్యూషన్ మన ఎజెండాలో వుంది - పొల్యూషన్‌కు సంబంధించింది - ఆ తరువాత రూలు 74 తీసుకుంటాను,

శ్రీ టి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, జంటనగరాలలో వున్నటువంటి రోడ్ల దుస్థితి గురించి మంచినీటి దుస్థితి గురించి వివరంగా చెప్పారు. ఒక పిటిషను తమకు యిస్తున్నాను.

(సభాపతికి అందజేయడం జరిగినది)

Mr. Speaker :- The petition presented by Sri T.Purushothama Rao will go on record.

ఎజెండా చూడండి. పేజీ 4- ఆంధ్రప్రదేశ్ యూనివర్శిటీస్ బిల్లు, 1990 ఆంధ్రప్రదేశ్ కాలేజీ సర్వీస్ కమీషను బిల్లు, 1990.

The Minister is kind enough to expedite it and bring it. Now I request

the Minister...

శ్రీ ముత్యంరెడ్డి (దొమ్మాట):- అధ్యక్షా, గత ప్రభుత్వములో అంధకారం ఉంది, యీ ప్రభుత్వం వచ్చిన తరువాత రోశయ్యగారు నిండు పూర్ణిమ చేస్తామని చెప్పారు. అయితే మా సిద్దిపేట నియోజకవర్గములో పాత బ్లాకులో మొత్తం డార్క్ ఏరియా క్రింద డిక్లేరు చేసి మొత్తం సర్వీసు కనెక్షన్సును, సింగిల్ పోల్ కనెక్షన్సుతో సహా ఆపు చేసినారు. రైతులకు వేరే సోర్స్ లేదు. బావుల మీద ఆధారపడి ఉన్నారు. దయచేసి ఆ విషయం చూడాలని తమకు యిది అందజేస్తున్నాను.

(సభాపతికి పిటిషను అందజేయడమే జరిగినది)

Mr Speaker :- Sri Muthyam Reddy presented a Petition, and it will go on record. Now, I request the Minister for Higher Education to move the Bill fof introduction.

## ప్రభుత్వ బిల్లులు

(1) 1990, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల బిల్లు :

Sri N. Janardhan Reddy - Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Universities Bill, 1990."

Mr. Speaker :- Motion moved.

The question is: "That leave be granted to introuduce the Andhra Pradesh Universities Bill, 1990."

The Motion was adopted and the Bill was introduced.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇందులో. గవర్నమెంటు కాలేజీల గురించి పెడుతున్నారు. ప్రైవేటు కాలేజీలు ఉన్నవి. వాటి గురించి ఏమి చేస్తారు? ఆ పార్ట్ టైము లెక్చరర్సును ఏమి చేస్తారో ఒక మాట చెబితే బాగుంటుంది.

మిస్టరు స్పీకరు:- డిబేటు సమయములో రేజ్ చేయండి.

శ్రీ వి. నాగేశ్వరరావు:- వారేదో క్లారిఫికేషన్ యిస్తున్నారు. The Minister is read to give.

Mr. Speaker :- Let the Bill be introduced. క్లాజులు చదవండి. దానికి మీరు అమెండుమెంటు యిచ్చినా సరే లేకపోతే అఫిషియల్ అమెండుమెంటు యిచ్చినా సరే.

Sri P. Nageswara Rao :- He is prepared to give the clarifications.

శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి:- మొన్న నా ప్రశ్నలో జవాబు చెప్పాను. ప్రైవేటు కాలేజీలను సర్వీసు కమీషను నుండి తీసివేసిన తరువాత ఈ పార్ట్ టైము లెక్చరర్సు విషయం ఏమిటి అని నాగేశ్వరరావు గారు అడిగిన దానికి Government will give direction to the private Colleges also to give weightage to the people that are there in service. Government Member will be there, University Member will be there and they will take care of that.

(2) 1990, ఆంధ్రప్రదేశ్ కాలేజ్ సర్వీసు కమిషన్ (సవరణ) బిల్లు

Sri N. Janardhana Reddy: Sir, I beg to move:

That leave be granted to introduce the Andhra Pradesh College Service Commission (Amendment) Bill, 1990

Mr. Speaker: Motion moved.

The question is : That leave be granted to introduce the Andhra Pradesh College Service Commission (Amendment) Bill , 1990.

The Motion was adopted and the Bill was introduced.

## మాస్టర్ వికాస్ గురించి హోంశాఖా మంత్రి వివరణ

మిస్టరు స్పీకరు:- హోంమినిస్టరుగారు, వికాస్ విషయం ఏమైనా చెబుతారా?

Sri D. Srinivas:- We have asked for the information from the CBI yesterday evening. We are given this information. I will read it out for the information of the House, Kidnapping case of Master G. Vikas investigated by CBI, Investigation of this case was taken up by the CBI, New Delhi from CBI, Hyderabad Branch and a new team of officers headed by S.P., S.I.C. Branch drawn from A.P. Police and started investigation of this Sri G. Venkataswamy, grand-father and Sri G. Vinod father respectively of the kidnapped child master G. Vikas were asked to give evidence

particularly about the motive of the offence. A number of other witnesses have also been examined. CBI is working on certain clues, and the investigation is proceeding according to the plan. This is the information we got from the CBI Sir, and I have nothing to add.

Mr. Speaker : All the papers and reports mentioned in the Agenda are deemed to be presented or laid.

సభా సమక్షములో వుంచిన పత్రములు :

Papers to be laid on the Table:

Report of Commission of Inquiry into the death of Miss. Sailaja, Student S.S.N. College, Narasaraopet : A copy of the report of commission of Inquiry / into the death of Miss. Sailaja student of S.S.N. College, Narasaraopet, Guntur District, together with a copy of memorandum of action taken thereon, as required under sub-section (4) of section 3 of the commissions of Inquiry Act, 1952

Report of Commission of Inquiry into the death of Vemula Venkatesh in Osmania University Police Station: A copy of the Report of the Commission of Indquiry into the death of Vemula Venkatesh while in Police custody of Osmania University Police Station, Hyderabad on 2-10-1988 together with a copy of memeorandum of action taken thereon, as required under sub-section (4) of section 3 of the commissions of Inquiry Act, 1952.

Report of Commission of Inquiry on the murder of Gangaram, ARPC 141 : A copy of the Report of Commission of Inquiry on the murder of Gangaram, A.R.P.C. 141 and opening fire by the Police at Kalwaral Village of Nizamabad District on 9-6-1989 together with a copy of memorandum of action taken thereon, as required under sub-section (4) of section 3 of the Commissions of Inquiry Act, 1952.

Report of Commission of Inquiry on the death of Harijana Chennappa:

A copy of the Report of Commission of Inquiry on the death of Harijana Chennappa while in lock-up of Alur Police Station Kurnool District on 25-6-1989 together with a copy of memorandum of action taken thereon, as required under sub-section (4) of section 3 of the Commissions of Inquiry Act, 1952.

Report of Commission of Inquiry on the death of Harijana Chennappa.

A Copy of the Report of Commission of Inquiry on the death of Harijana Chennappa while in lock-up of Alur Police Station Kurnool District on 25-6-1989 together with a copy of memorandum of action taken thereon, as required under sub-section (4) of section 3 of the Commissions of Inquiry Act, 1952

Report of One-man commission of Inquiry on alleged Police excessess in Cuddapah Town: A copy the Report of the One Man Commission of Inquiry on alleged Police excesses at Cuddapah Town on 30-8-1989 in connection with Bharath Bandh together with a copy of memorandum of action taken thereon as required under sub-section (4) of section 3 of the Commission of inquiry Act, 1952.

Report of Commission of Inquiry into the death of Maruthi Ramesh in NTPC : Police Station Lock-up.

A copy of the report of the commission of Inquiry into the death of Maruthi Ramesh while in lock-up of NTPC Police Station, Godavarikhani, Karimnagar District on 11-9-1989 together with a copy of memorandum of action taken thereon as required under sub-section (4) of section 3 of Commissions of inquiry Act, 1952

G.O. Ms. Nos. 497 & 557, Revenue, d/31.5 & 15.6.1990

Copies of amendments to the Andhra Pradesh General Sales Tax Rules 1957 issued in G.O. Ms. No. 497, Revenue dt. 31-5-1990 and G.O. Ms. No.557, Revenue, dt. 15-6-1990, as required under sub-section (4) of section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957.

G.O.Ms. No. 272, E.F.E.S. & T. (For.III) Dept. d/1.8.1989.

A copy Forest of Andhra Pradesh Forest Produce (Storage and Depot) Rules,1989 issued in G.O. Ms. No.272, E.F.E.S. &T. (For.III) Department, dt. 1-8-1989 as required under sub-section (3) of section 68 of Andhra Pradesh Forest Act, 1967.

G.O. Ms. No. 288, E.F.E.S. & T (For III) Dept. d. 18.8.1989

"A copy of amendment to the Andhra Pradesh Forest Offences (Compounding and Prosecution) Rules 1969 issued in G.O. Ms. No. 288, E.F.E.S.& T. (For.III) Dept., dt. 8-8-1989 as required under sub-section (3)

of section 68 of Andhra Pradesh Forest Act, 1967."

సభా సమక్షములో పెట్టిన పత్రములు

Report on the Rama Murthy Committee on Administrative Reorganisation.: A copy of the Report on the Ramamurthy Committee on Administrative Reorganisation in pursuance of assurance given while answering L.A.Q. No. 531 (Starred) on 30-04-1990.

Reports of the Director - General, N.M.EP, Government of India and the National Institute of Virology, PUNE. A copy in each of the following Report in pursuance of an assurance given during the discussion on Malaria, Gastro-Entiritis and Japanese encephalities on 5-10-1990

(2) Report of the Director General N.M.E.P. Government of India and

(3) Report of the National Institute of Virology, Pune,

(4) Presentation of the Report of the Committee on welfare of scheduled castes (1990-91)

I beg to present the First Report Two typed copies of the report kept on the table of the secretary of the Committee on Welfare of Scheduled Castes (1990-91) on implementation of rule of Reservation in Services for Scheduled Castes in Government Offices, Undertakings/Corporations, Municipalities, Co-operative, Panchayati Raj, Educational and Endowment Institutions in Cuddapah District and in Sri Venkateswara University, Sri Padmavathi Mahila Viswavidyalayam, Administrative Office of T.T.D., Tirupathi, Tirupathi Municipality and in Tirupathi Urban Development Authority, Tirupathi and on Review of Implimentation of Developmental Programmes and Economic Benefit Schemes and other Welfare Activities takenup for Scheduled Castes in Cuddapah District and in and around Tirupathi and Srikalahasti Towns of Chittoor District.

## ప్రభుత్వ తీర్మానము

1974 నీటి (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టమునకు సంబంధించి

Mr. Speaker :- The Resolution in the Agenda is deemed to have been accepted unanimously

Dr. M. Chenna Reddy:- Whereas, on the 30th July, 1975 this Assembly in pursuance of clause (1) of article 252 of the consitutition, passed a resolution adopting the Water (Prevention and Control of Pollution) Act, 1974 (Central Act 6 of 1974) enacted by Parliament. AND WHEREAS, on the 14th August, 1987 this Assembly in pursuance of clause (1) of article 252 of the Constitution read with clause (2) thereof passed the enabling resolution to amend the Water (Prevention and Control of Pollution) Amendment Act, 1974 by Parliament, except amendments to Sections: 16 and 18 of the Principal Act. AND WHEREAS on the 29th September, 1988 the Parliament in pursuance of the clause (1) of the article 252 of the constitution read with clause (2) thereof passed Water (Prevention and Control of Pollution) Amendment Act, 1988 (Central Act 53 of 1988) which include amendments to Sections: 16 and 18 of the Water (Prevention and Control of Pollution) Act, 1974.

AND WHEREAS, in modification of the resolution passed by this Assembly on the 14th August, 1987 and keeping in view the practical experience gained in the working of the aforesaid Act in the State. It is considered necessary to adopt the Water (Prevention and Control of Pollution) Amendment Act, 1988 (Central Act 53 of 1988) inclusive of the amendments made to sections: 16 and 18 of the Principal Act,

NOW, THEREFORE, in pursuance of clause (1) of article 252 of the Constitution read with clause (2) thereof, this Assembly hereby resolves that the Water (Prevention and Control of Pollution) Amendment Act, 1988 (Central Act 53 of 1988) be adopted by the State of Andhra Pradesh for the purposes provided therefor and for matters connected therewith.

మ. 1.30

**మాస్టర్ వికాస్ గురించి హోంశాఖామంత్రి వివరణ :**

డాక్టరు పి.శంకరరావు :- అధ్యక్షా, ప్రతివారం ముఖ్యమంత్రిగారు సిబిఐ

నుంచి కేసు యొక్క ప్రోగ్రెస్ తెలుసుకొని వికాస్ యొక్క తల్లిదండ్రులకు తెలియజేయాలని ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ :- ఎగ్రీడ్ సర్.

**ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రాముఖ్యముగల తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో టుంగ్రో తెగులు విషయము వలన పంటల నష్టమును గూర్చి :**

తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో సోకిన టుంగ్రో వైరస్‌కు సంబంధించి

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి : అధ్యక్షా, 1990 జూలై చివరి వారంలో పశ్చిమ గోదావరి జిల్లాలో వరిపంటకు టుంగ్రో వైరస్ సోకినట్లు గమనించడం జరిగింది. శాఖీయ అధికార్లతోపాటు రాజేంద్రనగర్‌లోని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి, వరి పరిశోధన డైరెక్టరేటుకు చెందిన శాస్త్రవేత్తల బృందం జూలై 27, 28 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రాంతాలను సందర్శించి, సస్యసంరక్షణ కోసం చేపట్టవలసిన చర్యలను సూచించారు. ఐ. ఆర్. 64, ప్రభాత్, ఫాల్గుణ, నాగార్జున, స్వర్ణ వంగడాలకు చెందిన పంటలు ఈ వ్యాధికి తీవ్రంగా గురయినట్లు కూడా నివేదించారు. ప్రత్యేక ఆహారధాన్యాల ఉత్పత్తి కార్యక్రమం క్రింద లభ్యమయ్యే (రూ. 10.8 లక్షల) నిధులతో సస్యరక్షణ చర్యలను చేపట్టడం జరిగింది. మరల 1990, ఆగస్టు 25వ తేదీన, మారుటేరు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు శాఖీయ అధికార్లతో కలసి ఈ జిల్లాను సందర్శించారు. సుమారు 10,200 హెక్టార్ల విస్తీర్ణంలో టుంగ్రో వ్యాధి సోకినట్లు తెలియజేశారు. ఈ వ్యాధి క్రమేణా 68,300 హెక్టార్ల దాకా వ్యాపించింది. ఈ విస్తీర్ణంలో 19,900 హెక్టార్ల ప్రాంతం అపాయ నిర్ణయసూచిని మించి ఉందని నివేదించారు. ఇందునిమిత్తం వెంటనే నివారణ చర్యలు చేపట్టవలసిన అవసరముంది. కాగా, సుమారు 48,300 హెక్టార్ల విస్తీర్ణం అపాయ నిర్ణయ సూచి కంటే తక్కువగా ఉంది. తూర్పుగోదావరి జిల్లాలో 42,300 హెక్టార్లకు తెగులు సోకిందని 10-9-90న తెలియజేశారు. దీనితో 21,840 హెక్టార్ల విస్తీర్ణం అపాయ నిర్ణయసూచి స్థాయికి మించి ఉన్నది. మిగిలిన 20,460 హెక్టార్ల విస్తీర్ణం అపాయ నిర్ణయ సూచి స్థాయికి తక్కువగా ఉంది. వరికి సోకిన టుంగ్రో వైరస్‌ను అరికట్టడానికి మొదట రూ. 9.40 లక్షల మొత్తాన్ని కేటాయించిన తర్వాత, అదనంగా తిరిగి రూ. 10.00 లక్షల మొత్తాన్ని కేటాయించడమైంది. మొత్తం మీద రూ. 19.40 లక్షలు కేటాయించడం జరిగింది. ఇంతవరకు తూర్పుగోదావరి జిల్లాలో అయిన ఖర్చు రూ. 16.00 లక్షలు. హెక్టారు ఒక్కింటికి రూ.100/-ల

సబ్సిడీ రేటు వంతున నివారణ చర్యలను చేపట్టేందుకు, చిన్న, సన్నకారు రైతులకు సహాయపడటానికి పశ్చిమగోదావరి జిల్లానుండి అదనపు నిధులను కేటాయించాలని కోరినందున అదనంగా రూ. 15.3 లక్షల మొత్తాన్ని ఏర్పాటు చేయడమైంది. మొత్తంమీద రూ.26.1 లక్షలు కేటాయించడమైనది. ఈ పూర్తి మొత్తాన్ని ఇదివరకే ఖర్చుచేయడం జరిగింది. సకాలంలో నివారణ చర్యలు చేపట్టేందుకు కరపత్రాలను పంచడమేకాకుండా గ్రూపు సమావేశాలను ఏర్పాటు చేయడం ద్వారా, వివిధ ప్రసార సాధనాల ద్వారా, విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ సహాయంతో చిన్న, సన్నకారు రైతులకు చెందిన దాదాపు 26,000 హెక్టార్ల విస్తీర్ణంలో ఇంతవరకు సస్యరక్షణ చర్యలను చేపట్టడమైంది.

వరిపంటలకు సోకిన ఒక్కొక్క బ్లాకులోని 500 హెక్టార్ల విస్తీర్ణానికి ఒక గ్రామ విస్తరణ అధికారిని నియమించి యుద్ధ ప్రాతిపదికపై నివారణ చర్యలను చేపట్టేందుకుగాను జిల్లాలో ముమ్మరంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ నివారణ చర్యలను పర్యవేక్షించేందుకు ప్రతి ఇద్దరు లేక ముగ్గురు గ్రామ విస్తరణ అధికారులకు ఒక వ్యవసాయం అధికారిని ఇన్‌ఛార్జిగా నియమించడమైనది. ఇంతవరకు సుమారు 88,000 హెక్టార్లలో వ్యాధి నివారణ చర్యలు తీసుకోవడం జరిగింది. అంటే పంటకు సోకిన విస్తీర్ణమే కాకుండా ఆ ప్రాంతానికి ఆనుకొని ఉన్న పంట విస్తీర్ణాన్ని కూడా సోకిన ప్రాంతంగా పరిగణించి, ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవడం జరిగింది.

ప్రస్తుతం ఐ.ఆర్. 64, ఎం.టి.యం. 3626, ఆర్.పి. 6-17 వంటి కొన్ని రకాలను పండించడం జరుగుతుంది. స్వర్ణరకం పంట విస్తీర్ణంలో దాదాపు 70 శాతం వేయడం జరిగింది. ఈ పంట ఈన దశలో వుంది. ఈ పంట 1990 అక్టోబరు చివరినాటికిగాని నవంబరు మొదటివారంలోగాని కోతకు వస్తుంది. వరికి సోకిన టుంగ్రో వైరస్ తెగులు వ్యాధిని ప్రస్తుతం అరికట్టడమైనది. టుంగ్రో వైరస్ తెగులుకు దోహదం చేసే దీపపు పురుగుల సంతతి కూడా ఇటీవల కురిసిన వర్షాల వల్ల తగ్గుముఖం పట్టింది. ఏమైనప్పటికీ అపాయ నిర్ణయ సూచిని మించి తెగులు సోకిన విస్తీర్ణంలో దాదాపు వరి దిగుబడి 25 శాతం తగ్గవచ్చును. ఈ తెగులు సోకిన ఇతర ప్రాంతాలలో అయితే, వరిపంట దిగుబడి కొంతమేరకు తగ్గవచ్చును.

ఈ వ్యాధిని, అక్కడ జరిగినటువంటి నష్టాన్ని దృష్టిలో ఉంచుకొంటూ వ్యవసాయ శాఖకు సంబంధించినటువంటి అధికారులందరినీ తగువిధంగా చర్యలు చేపట్టడానికి అప్రమత్తం చేయడంతో తగువిధంగా డబ్బు రిలీజు చేస్తూ దానిని ఖర్చు చేయడంతో మొత్తానికి నష్టాన్ని పూర్తిగా నివారించలేక

పోయాము కాని చాలావరకు నష్టాన్ని నివారించగలిగామని మనవి చేస్తున్నాను. అయినా కూడా ఈ వ్యాధి సోకడం వల్ల 25 శాతం పంట దిగుబడిలో తగ్గడానికి అవకాశం ఉంది. అన్ని విధాలుగా ఈ వ్యాధి చాలా నష్టం చేసిందని నేను ఈ సందర్భంగా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఏ. కనకసుందరరావు (తాడేపల్లిగూడెం) :- అధ్యక్షా, గతంలో ధాన్యాగారంగా పేరుపొందిన మన రాష్ట్రాన్ని అదుకొంటూ వచ్చిన పశ్చిమగోదావరి జిల్లా రైతాంగం పరిస్థితి ఈనాడు చాలా దీనాతిదీన హీన స్థితిలో వుంది. మంత్రిగారు ఈ వ్యాధి సోకడాన్ని జూలైలో కనిపెట్టడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్య తీసుకోకపోవడంవల్ల ఇంత నష్టం వాటిల్లిందని చెప్పకతప్పదు. నేను ఒక రైతుగా నా ఆవేదనను తెలియజేస్తున్నాను. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ వ్యాధిని కంట్రోలు చేసామని మంత్రిగారు అంటున్నారు. కాని ఈ వ్యాధి ఇంకా ప్రబలంగానే ఉంది. పంటలు సర్వనాశనం అయ్యే పరిస్థితి ఏర్పడింది. 25 శాతం పంట తగ్గే అవకాశం ఉందని మంత్రిగారు అంటున్నారు. కాని 75 నుంచి 80 శాతం వరకు తగ్గిపోయే పరిస్థితి ఉందని నేను చెప్పకతప్పదు. మొన్న పశ్చిమగోదావరి జిల్లా ప్రజాపరిషత్ మీటింగులో చాలా నష్టపోవడం జరిగిందని, ఈ వ్యాధిని అరికట్టడం జరగలేదని అన్నారు. ఇప్పుడు మంత్రిగారు చాలావరకు అరికట్టడం జరిగిందని చెప్పారు. అది యదార్థం కాదని, చాలావరకు అరికట్టడం జరగలేదని నేను మనవి చేస్తున్నాను. 1983లో వచ్చిన వరదల వల్ల, 1986లో, 1989లో వచ్చిన వరదలవల్ల, మొన్న మే నెలలో సంభవించిన తుఫాను వల్ల రైతాంగం చాలా నష్టపోయి ఉంది. ఇప్పుడు ఈ పంట కూడా చాలావరకు నష్టపోయింది. ఇప్పుడు మినిస్టరుగారు స్టేట్‌మెంట్ చేస్తూ పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రభుత్వాధికారులు 60 వేల హెక్టార్లు పోయిందని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రభుత్వాధికారులు 60 వేల హెక్టార్లు పోయిందని అన్నారు. మొన్న పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపరిషత్ మీటింగులో 90 వేల హెక్టార్లు పోయిందని తీర్మానం చేయడం జరిగింది. వీరు చెబుతున్న అంకెలలో తేడా ఉందని మనవి చేస్తున్నాను. ఈ పంటను ఆదుకోవడానికి ప్రయత్నం జరగలేదు. నా ఉద్దేశ ప్రకారం ముందు జాగ్రత్త తీసుకుంటే ఏరియల్ స్ప్రేయింగు చేస్తే నివారణ కావడానికి అవకాశం ఉండేది. రేపు రబీ పంటకు ఏరియల్ స్ప్రేయింగు చేస్తే మంచిదని మనవి చేస్తున్నాను. ఇప్పుడు టుంగ్రో వైరస్ వ్యాధి అరికట్టడం జరగలేదు. ఇంకా చాలా ఎక్కువగా ఉంది. రేపు రబీ సీజనులో కూడా ఈ వ్యాధిని అరికట్టడానికి ఏరియల్ స్ప్రేయింగు చేయించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు నష్టపోయిన రైతులకు మీరు ఇచ్చే సహాయం సరిపోదని కూడా మనవిచేస్తున్నాను.

మ. 1-40

రైతాంగానికి 1986 సంవత్సరములో వరదలు వచ్చినపుడు చిన్న పెద్ద అని లేకుండా ప్రతి రైతుకు ఎకరానికి 250 రూపాయలు సబ్సిడీ యిచ్చారు. యిప్పుడు ఈ ప్రభుత్వం కూడా ఆ విధంగానే యివ్వాలని కోరుతూ రబీ సీజనులో కో ఆపరేటివ్ బ్యాంక్సు ద్వారా వారికి కో ఆపరేటివ్ మినిష్టరుగారు లోన్సు యిప్పించాలని కోరుతున్నాను. అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజా (ఉండి) :- వ్యవసాయ శాఖామాత్యులు వారు సమాధానం చెబుతూ ఈ వ్యాధిని జూలైలో కనుగొనడం జరిగిందని చెప్పారు. యిక్కడ నుంచి అధికారులు ఆగస్టులో రావడం జరిగింది. కాని వారు జూలైలోనే వ్యాధి కనుగొన్నట్లు చెప్పారు. అది యదార్థం కాదు. జూలై నెలలో పశ్చిమ గోదావరిజిల్లా ప్రజాపరిషత్తు సమావేశములో డిపార్టుమెంటుకు చెప్పడం జరిగింది. యిది ఒక అంటువ్యాధి లాగ ప్రబలుతూ వస్తూ వుందని అప్పట్లో చెప్పడం జరిగింది. తరువాత హైదరాబాద్‌కు తెలియపరిస్తే అప్పుడు హైదరాబాదు నుంచి ఎక్స్‌పర్ట్స్‌ని తీసుకుని వారు రావడం జరిగింది. ప్రారంభంలో 10 వేల ఎకరాలకు ఈ వ్యాధిసోకిందని చెప్పారు. అది రానురాను అంటువ్యాధిలాగ ప్రబలి పశ్చిమ గోదావరి జిల్లాలో లక్షా యాభైవేల ఎకరాలకు ఈ వ్యాధి ప్రాకడం జరిగింది. ముందుగానే జాగ్రత్తపడి ఈ వ్యాధి అని సరియైన ఐడింటిఫికేషను చేసి మందు కొట్టించి ఉన్నట్లయితే ఈ వ్యాధి యింత తీవ్రరూపము దాల్చి ఉండేది కాదు. ఈ మందు ఆ మందు కొట్టండి అని రైతులకు చెప్పినారు. యిది వెస్ట్ గోదావరి అంతటా, అప్‌లాండు ఏరియాకు కూడా ఈ వ్యాధి సోకింది. యిది తరువాత తూర్పుగోదావరి జిల్లాకు కూడా ప్రాకింది. టుంగ్రో వ్యాధి వలన అక్కడ పంటలకు 25 పర్సంటు వరకు మాత్రమే నష్టము ఉంటుందని మంత్రిగారు స్టేట్‌మెంటులో చదివారు. వారు కనుక పశ్చిమ గోదావరి జిల్లా వచ్చి టుంగ్రో వ్యాధి వలన ఎఫెక్ట్ అయిన పొలాలు కనుక వారు చూసినట్లయితే ఎంత నష్టము వస్తుందో వారికే తెలుస్తుంది. యిప్పుడు ఆ పొలాలలోని వరి పంట కోయవలసిన పని లేదు. ఎకరానికి 40 రూపాయలు యిచ్చామన్నారు. 40 రూపాయలు ఏ మూలకు సరిపోదు. ఒకరోజు చేనులో మందు కొడితే కూలి 40 రూపాయలు తీసుకొంటాడు. సన్నకారు రైతులు, చిన్నకారు రైతులు వలన అయ్యే పనికాదు. ప్లానింగు బోర్డులో చెప్పాము. రైతులు వలన అయ్యే పనికాదు. ప్రభుత్వము మందు చల్లించే కార్యక్రమము చేపట్టాలి అని చెప్పాము. మందులు చల్లకపోవడం వలన ఈ వ్యాధి తూర్పుగోదావరి జిల్లాకు కూడా ప్రాకింది. ప్రథమ పంట

వేసుకోవడానికి ఒక రూపాయి కూడా లోను యివ్వలేదు. సైక్లోను కారణంగా - రాష్ట్ర ప్రభుత్వము తన వాటా షేర్ పే చేసినట్లయితే తాము 130 కోట్ల రూపాయల వరకు యిస్తామని నాబార్డు ముందుకు వచ్చింది. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో సుమారు, రెండు లక్షల ఎకరాల వరకు పంట పోతుంది. పశ్చిమ గోదావరి జిల్లాలోని రైతులు వలసపోయే ప్రమాదం ఉంది. రెండవ పంట యీ సంవత్సరము మే నెలలో సైక్లోను వలన పోయింది. రెండులక్షల ఎకరాలు పంటలు పాడైపోయినా వెస్ట్‌గోదావరి వచ్చి మంత్రిగారు ఆ పొలాలను చూడలేదు. గుంటూరు జిల్లాలో ప్రత్తికి తెగుళ్లు సోకితే ఫారిన్ నుంచి తెప్పించి కాస్ట్‌లీ మందు కొట్టించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రతి సంవత్సరము ఈ విధంగా పంటలు జబ్బులు వచ్చిపోయే పరిస్థితుల్లో కారణాలు ఏమిటనే విషయం రీసెర్చి చేయించాలి, అవసరం అయితే సెంట్రలు గవర్నమెంటుతో సంప్రతింపులు జరిపి రీసెర్చి చేయించాలి. చాలామంది ఎక్స్‌పర్ట్సు మరల వేసే పంటకు వస్తుందని చెబుతున్నారు. దీనిని సర్వనాశనము చేయకుండా ముందు జాగ్రత్తలు తీసుకుని ఉండకపోతే యిక ముందు ముందు వరి పంట వేసే అవకాశం ఉండదని ఎక్స్‌పర్ట్సు చెబుతున్నారు. రాష్ట్రం యొక్క అవసరాలు తీర్చే జిల్లా పశ్చిమగోదావరి జిల్లా. 10 లక్షల టన్నులు అక్కడ ప్రతి సంవత్సరము ప్రొక్యూర్‌మెంటు చేస్తారు. అటువంటి జిల్లాను నిర్లక్ష్యము చేయకుండా ఈ వ్యాధి మరల వేసే పంటకు రాకుండా ప్రభుత్వము తగునైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఎకరానికి 30, 40 రూపాయలు అని కాకుండా తగుచర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతూ నేను అడిగినటువంటి వాటికన్నింటికి మంత్రిగారు సమాధానంలో చెప్పాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు :- ఈ వ్యాధి ఆగస్టు నెలలో తూర్పుగోదావరి జిల్లాలో వ్యాపించింది. ఆకుపచ్చ దోమ తెగులు తూర్పుగోదావరిలో 42,300 ఎకరాలకు సోకిందని చెప్పారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- రూలు 74 క్రింద నోటీసు యిచ్చారు. దానికి నేను సమాధానం యిచ్చాను. I have made a statement. Let them ask a question.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు (అత్తిలి) :- తూర్పుగోదావరి జిల్లాకు ఈ వ్యాధి సెప్టెంబరు నెలలో సోకింది. ముందుగానే ప్రభుత్వం వారు పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ వ్యాధి సోకినప్పుడు తగునైన చర్యలు తీసుకుని ఉంటే తూర్పుగోదావరి జిల్లాకు ఈ వ్యాధి సోకి ఉండేది కాదని నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే డెల్టా ప్రాంతమైన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు

సోదరభావంతో మెలుగుతూ ఉంటాయి కాబట్టి ముందుగా పశ్చిమ గోదావరికి ఈ వ్యాధి సోకినప్పుడు ప్రభుత్వము తగునైన చర్యలు తీసుకుని ఉంటే ఈ వ్యాధి సోకి ఉండేది కాదని చెప్పాను... తరువాత 9 లక్షల రూపాయలు ఎలాట్ చేశారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- నేను 3 పేజీలు స్టేట్‌మెంటు యిచ్చాను. సభ్యులకు నేను ముందుగానే సర్క్యులేట్ చేశాను. ఎక్కడైనా మీరు క్లారిఫికేషను పిన్‌పాయింట్ చేసి అడగండి. నేను సమాధానం చెబుతాను.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు :- 42,300 ఎకరాలలో పంట నష్టము అయింది. ఎకరానికి 100 రూపాయలు చొప్పున అయినా 42 లక్షల రూపాయలు కేటాయించాలి. 9 లక్షల రూపాయల కేటాయింపును పెంచే ప్రతిపాదన ఉందా? 1989 సంవత్సరంలో ఖరీఫ్ పంట అధిక వర్షాల వలన నష్టపడింది. 1989 సంవత్సరము రబీ పంట వడగళ్లు వలన నష్టపోయింది. 1990 సంవత్సరము మే నెలలో సైక్లోను వచ్చి పంట పూర్తిగా నష్టపోయింది. టుంగ్రో వ్యాధి వలన ఈ సంవత్సరము వరి పంట పూర్తిగా సర్వనాశనమైంది. ఈనాడు ఎకరానికి 40 రూపాయలు యిస్తే రైతుకు అది ఏ మూలకు సరిపోతుంది? రెండు జిల్లాలలో రెండు రూపాయలు కిలో బియ్యం పథకం ఆధారపడి ఉంది. వీరికి కావలసినటువంటి ఆర్థిక సహాయం చేస్తారా? వీరికి రెండు సంవత్సరాల నుంచి పంటలు పోతున్నాయి. అటువంటప్పుడు వీరికి ఆర్థిక సహాయం 1000 రూపాయలు ఎకరానికి అందచేయాలని కోరుతున్నాను. వరల్డ్ బ్యాంకు లోన్సు రావడం వలన అక్కడ ఇరిగేషను కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా రెండవ పంట ఉండదు అని అంటున్నారు. వీరికి గత రెండు సంవత్సరాలుగా నాలుగైదు పంటలు పోయాయి. కాబట్టి వీరికి వెంటనే ఎకరానికి 1000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.శివరామరాజు :- గౌరవనీయులైన మంత్రిగారు యిచ్చినటువంటి స్టేటుమెంటులో పశ్చిమ గోదావరి జిల్లాలో 68,300 ఎకరాలు ఈ జబ్బు వలన ఎఫెక్ట్ అయినట్లుగా, తూర్పుగోదావరి జిల్లాలో 42,300 ఎకరాలు ఎఫెక్ట్ అయినట్లుగాను యిచ్చారు.

మ.1.50

ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి కలిపితే, ఇది వ్యాపించిన మొత్తం ఏరియా 1,10,600 హెక్టార్లు వున్నట్లుగా వారి నోటులోనే వుంది. కాని ఈ which means not only affected area was taken but also the area which is adjoining the affected areas treated as a preventive measure.

అని అన్నారు. అంటే మొత్తంగా 88 వేల హెక్టార్లని చెబుతున్నారు. ఒక ప్రక్క వెస్ట్‌గోదావరిలో 68,300 హెక్టార్లని, ఈస్ట్‌గోదావరిలో 42,300 అ. మొత్తం ఎఫెక్టెడ్ ఏరియా 1,10,600 హెక్టార్లని, క్రింద అది, ఇది కలిపితే 88 వేలు వచ్చిందని వారే చెప్పారు. వెస్ట్ గోదావరిలో 26 వేల ఎకరాలకు 26.1 లక్షల రూపాయలు సబ్సిడీ రిలీజ్ చేశామని అన్నారు. అంటే 68,300 ఎకరాలు నష్టపోతే, వారి లెక్కల ప్రకారం వారు సబ్సిడీ ఇచ్చింది 26 వేల ఎకరాలకు మాత్రమే. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కూడా 1989లో వరదలు వచ్చి సర్వం నాశనం అయిపోయింది. తరువాత 1989-90లో సెకండ్ క్రాప్...

Sri D K Samarasimha Reddy - Madam Chairman Sri D Sivarama Raju is a Senior Legislator He has come from the Upper House He knows the scope of the discussion under Rule 74 Let him confine to Rule 74 alone. Under Rule 74 how far, it is justified to make a speech? Under Rule 74 it is very clear that he can put a question. He should not go on making a speech. He does not go on beating the bush. Let him put the question and I am prepared to answer.

శ్రీ డి. శివరామరాజు :- వారిచ్చిన తప్పుడు లెక్కల గురించి చెబుతున్నాను. 1,10,600 హెక్టార్లు వుంటే, 88 లక్షల హెక్టార్లు ఎఫెక్ట్ అయినట్లుగా ఈ నోటులో వుంది. వారు సమాధానము సరిగా లేకపోగా, అసలు ఈ వ్రాతలేమిటండీ? ఏ విధంగా ఇచ్చారు? (ప్రభుత్వము వారిచ్చిన నోటును ఆవేశముతో చించివేశారు) అగ్రికల్చర్ మినిష్టరు జనార్ధనరెడ్డిగారు, ఇదివరకటి ప్రభుత్వము కన్నా, మేము ఎక్కువ ఇచ్చేస్తామని అన్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వారిని, నేను రూల్సు క్రింద క్వశ్చన్ చేయండి, నేను సమాధానము చెబుతాను అని అంటే... ఈ టుంగ్రో వ్యాధి అక్కడ వచ్చింది, ఇక్కడ వచ్చిందని, చెప్పి కాగితాలను చించి వేస్తారేమిటండీ?

శ్రీ డి. శివరామరాజు :- మీ వాగ్దానాలవల్ల అక్కడి రైతుల కడుపులు నిండవండి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- మొన్నటి వరకు సమరసింహారెడ్డి గారు ఇక్కడ కూర్చున్నప్పుడు, తమరు చూచారు కదా? వారు ప్రశ్నలు ఒకటే అడిగివున్నారా?

Sri D.K. Samarasimha Reddy :- I take the word of Raghava Reddy. Come on. Get back the records and wherever, if, I have

made any irrelevant speech, I am prepared to take it. Now, we are discussing a notice under Rule 74 and under the rule there shall be no debate. You put the question under Rule 74 and I am prepared to answer. My only request is do not go on beating the bush.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- ప్రశ్న అని లేదు. క్లారిఫికేషన్ అడగమని రూలులో వుంది. ఒక సభ్యుడు సూటిగా క్వశ్చన్ రూపములో అడగలేడండీ. సభ్యుడు కొంచెము ఎక్కువ, తక్కువ అడగవచ్చు. ఇక్కడ మంత్రిగారికి విషయం తెలియదని అంటే అర్థం ఏమిటి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- శివరామరాజు గారికి ఒకటే చెప్పాను. అప్పుడు వారు అప్పర్ హౌస్‌లో వుండేవారు.

Then he was representing somebody else in the Upper House Now, he is talking about Tungro Virus.

ఎందుకు ఆయనంత 'కిరికిరి' కొట్టుకుంటారు. డైరెక్టుగా క్వశ్చన్ వేయమనండి. నేను సమాధానము చెబుతాను.

శ్రీ డి.శివరామరాజు :- ఆయన ఎందుకు గింజుకుంటారు అంత? ఏమిటి? వెస్ట్ గోదావరిలో ఎంత నష్టమైంది? ఈస్ట్ గోదావరిలో ఎంత నష్టమైందీ చెప్పారు. మొత్తం టోటల్‌గా 88 వేల హెక్టార్లు అని చెబుతున్నారా లేక ఏమిటి? 25.1 వేల హెక్టార్లకే మీరు మినిమం చేసి రిలీజ్ చేశామని అన్నారు. ఏమిటి తేడా? మిగతా రైతుల గతి ఏమికావాలి? వరదలలో మునిగిపోయిన ధాన్యాన్ని మీరు కొనే పరిస్థితిలో వున్నారా? 3వ పంటకు టుంగ్రో వైరస్ వ్యాధిసోకి 3 పంటలకు నష్టము వాటిల్లినది. అందుకు రైతు డైరెక్టుగా ఎఫెక్ట్ అయ్యాడు. హెక్టారుకు 50 రూపాయల ప్రకారం 26 వేల ఎకరాలకే ఇస్తారా? నష్టపోయిన పంట ఎంత? 64,300 హెక్టారులు ఇదేమి లెక్కండి? మీరు సహాయం ఎంత మందికి చేశారో చెప్పండి. మీ లెక్కలు సరిగ్గాలేవు.

(ఇంటరప్షన్)

శ్రీ కె.బాపిరాజు :- శివరామరాజుగారు విషయాలను మంచిగా మాట్లాడుతారు. అయితే అర్థమయ్యేట్లుగా మంచిగా మాట్లాడమని ఎపీల్ చేసుకొంటున్నాను.

శ్రీ డి. రాజగోపాల్ :- మీకు అర్థం కాకపోతే మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. ఈ టుంగ్రో వైరస్ వ్యాధి వచ్చి వెస్ట్ గోదావరి రైతులు నష్టపోయారు. 3 సంవత్సరాలుగా వరదలు వచ్చి, సైక్లోన్ వచ్చి పంటలు

పోయి రైతులు అప్పుల పాలయినారని ఆవేదనతో అడుగుతున్నాము. మంత్రిగారు తప్పుడు లెక్కలు చెప్పారు. 1976లో ఈ వ్యాధి ఈ రాష్ట్రములో వచ్చింది. 1983-84లో నల్గొండ, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో వచ్చింది. 1975లో నల్గొండలో, ఖమ్మంలో వచ్చింది. ఈ సంవత్సరం వెస్ట్‌గోదావరిలో వచ్చింది. వ్యవసాయ డిపార్టుమెంటు, ప్రభుత్వము ఈ టుంగ్రో నివారణకు వెస్ట్ గోదావరిలో 55 వేల హెక్టార్లు నష్టపోతే, కేవలం హెక్టారుకు 100 రూపాయలు అంటే 2 1/2 ఎకరాలకు వంద రూపాయలు ఇస్తే సన్నకారు రైతుల విషయంలో ఇది అంకెల గారడీ వంటిది కాదా? వాస్తవంగా ఇది రైతుకు ఏమాత్రం సహాయం కాదు. 2 వేలు పెట్టి రైతు పంట పండిస్తున్నాడు. 2 వేలు మొత్తం పోయింది. మీరిచ్చే సమాధానము - సన్నకారు రైతులందరకు రు.500 చొప్పున నష్టపరిహారం ఇవ్వండి. ప్రతి జిల్లాలో ఈ టుంగ్రో వ్యాధి ఎక్కడెక్కడ వచ్చిందో వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా మొబైల్ వ్యాన్ పెట్టి ఎక్కడికక్కడ చెకప్ చేయించండి. ప్రతి సంవత్సరం వరదలు వచ్చి రైతు నష్టపోతున్నాము. మా జిల్లా వెస్ట్ గోదావరి లేక ఈస్ట్ గోదావరి ధాన్యాగారం మన రాష్ట్రానికి మనకందరకు ఫుడ్ కావాలనే సద్భావనతో రైతుకు ఏ విధంగా సహాయం చేస్తారో ఆలోచన చేయండి. పేద రైతుకు ఎకరాకు రు. 500 ఇవ్వండి. రాబోయే సంవత్సరంలో రైతుకు సరిపడే సహాయం చేయండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- నేనిచ్చిన వివరాల్లోనే చాలా విషయాలు నేను వివరంగా చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులకు దానిలో వున్న ఒక అంశం గురించి వారు కాస్త - Probably, by over-sight they have missed it. అనుకుంటాను. వారు మటుకు చెప్పారుగానీ మిగతావారు మిస్ అయ్యారు. టుంగ్రో వైరస్ వ్యాధి వరి పంటకు తగిలింది. Definitely, it has done enough damage. అనే విషయంలో నేను డిస్‌ప్యూట్ చేయలేదు. నేను నా నోటులో కూడా ఇంత నష్టమయిందని కూడా చెప్పాను. ఈ వ్యాధి మొదట పశ్చిమగోదావరికి సోకి, అక్కడ నుండి తూర్పు గోదావరికి సోకింది. కాని ఎంత నష్టమయిందో కూడా ఫిగర్ నేను ఇచ్చాను. కానీ మరల చెబుతున్నాను. వెస్ట్, ఈస్ట్ గోదావరి జిల్లాల్లోనూ, ఇంకా చెప్పాలంటే నెల్లూరు జిల్లాలో కొత్తగా సోకినట్లు 1,10,300 హెక్టార్లకు ఇది మొత్తంగా సోకినట్లు నా దగ్గర వివరాలున్నాయి. దీనిపై డిపార్టుమెంటు వారు ఎన్యూమరేట్ చేస్తారు.

మ.2.00

స్మాల్ ఫార్మర్, మార్జినల్ ఫార్మర్స్ చిన్న సన్నకారు రైతులు ఎవరు అని. అధ్యక్షా, నేను అగ్రికల్చర్ డిపార్టుమెంటు అధికారులను వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈ వ్యాధికి సంబంధించిన రీసెర్చి సైంటిస్టులతో కూడ

ఈ విషయాన్ని గురించి మాట్లాడడం జరిగింది. వాళ్ల నుండి కూడ కొన్ని సూచనలు తీసుకున్నాము. అగ్రికల్చరల్ డిపార్టుమెంటు వారు తీసుకోవలసిన చర్యలు అన్ని కూడ తీసుకోవడం జరిగింది. ఈ ఎన్యుమరేషన్ ప్రకారం గైడు లైన్సు ప్రకారం చిన్న సన్నకారు రైతులు ఎంతమంది ఉన్నారో వాళ్లకు మటుకు సబ్సిడీతో వంద రూపాయల చొప్పున ఇవ్వడం జరిగింది. మొత్తం అందరికీ అంటూ ఇవ్వడం జరగలేదు. అట్లా ఇచ్చే పరిస్థితి కూడలేదు. అటువంటప్పుడు దీంట్లో మాటల గారడీ ఏమి ఉందో అంకెల గారడీ ఏమి ఉందో తెలియదు. దాదాపు 25 శాతం దిగుబడి తగ్గిపోతుందని కూడ చెప్పాను. ఇంకా ఎక్కువ నష్టాలు జరిగే దానికి అవకాశం ఉండగా అదృష్టవశాత్తు భగవంతుని దయతో వర్షాలు రావడంతో ఈ వ్యాధి కాస్త తగ్గుముఖం పట్టింది. ఇంతకంటే ఏమి చెప్పాలో నాకు అర్థం కావడంలేదు.

శ్రీ డి.శివరామరాజు :- ఆయన లక్ష పదివేలు అనిచెబుతూ దానిలో నెల్లూరు కలిపాడు. ఆయన సభని తప్పుత్రోవ పట్టిస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఎంత? లక్షా పదివేలు అంకె చెబుతూ నెల్లూరు కలిపి అన్నారు.

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి :- నేను అంతా వివరంగా చెప్పాను. వారు ఆ మాత్రం అర్థం చేసుకోలేకపోతే నేనేమీ చేయలేను.

శ్రీ డి. శివరామరాజు :- నేను ప్రశ్న వేస్తాను చెప్పమనండి. పశ్చిమ గోదావరి జిల్లాలో 68,300 హెక్టారులు తూర్పుగోదావరి జిల్లాలో 42,300 హెక్టారులు వెరసి ఎంత? లాస్టు పేజీలో The total area treated so far is about 88,000 hectres. అది ఒకటి చెప్పమనండి. ఏమిటీలెక్క? అంతవరకు నేను ఆయనను ప్రొసీడు కానివ్వను. మీరు ఇచ్చిన నోటు ఇది. లక్ష పదివేల చిల్లర ఎకరాలు తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు ఎఫెక్టు కానివి కూడ కలుపుకుని మీరు ఈ లెక్కలో మీరు ఇచ్చిన 88,000 ఎఫెక్టు కానివి కూడ లెక్కలో చూపించాము అన్నారు. వివరణ చెప్పండి.

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి :- అధ్యక్షా, నేను ఇచ్చిన నోటు చాలా క్లియరుగా ఉంది. దురదృష్టవశాత్తు శివరామరాజు గారు అర్థము చేసుకోలేకపోతున్నారు.

శ్రీ డి.శివరామరాజు :- ఇప్పుడు మీరు [illegible] పశ్చిమ గోదావరి జిల్లాలో ఏ బ్రిడ్జి అయితే -

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- దానికి డబ్బు [illegible] నేను చెప్పాను.

శ్రీ డి.శివరామరాజు :- డబ్బు అక్కరలేదు. బడ్జెట్ చెప్పండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- ఎబౌ ఎకనామిక్ త్రెషోల్డు లెవెల్ అని కొంత బిలో ఎకనామిక్ త్రెషోల్డు లెవెల్ అని కొంత. ఆని ప్రకారం తీసుకున్న పశ్చిమ

గోదావరి జిల్లా 18,660 ఎబౌ ఇ.టి.ఎల్. బిలో ఇ.టి. ఎల్ 49,640.

శ్రీ డి. శివరామరాజు :- అధ్యక్షా, అధ్యక్షా

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- ఎందుకండి ఈ డ్రిల్లు, వెయిట్ చేయండి నేను చెబుతాను.

శ్రీ డి. శివరామరాజు :- ఈస్టుగోదావరిలో ఎంత నష్టము, వెస్టు గోదావరిలో ఎంత నష్టము?

ఛైర్మన్ :- మీ దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంటే చెప్పండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- నా దగ్గర ఉంది సర్. ఆయన డ్రిల్ కంప్లీట్ అయితే చెబుతాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- ఇ.టి.ఎల్ అంటే ఏమిటి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- ఎకనామిక్ త్రెషోల్డు లెవెల్. అది చెప్పాను.

శ్రీ డి.శివరామరాజు :- అధ్యక్షా,

(ఇంటరప్షను)

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి :- అధ్యక్షా, వారు పెద్దలు, ఎగువ సభ నుంచి వచ్చారు. చాల సూక్ష్మగ్రాహి, బాగా అర్థము చేసుకుంటారనుకున్నాను. అర్థం చేసుకోకుండా ఈ డ్రిల్లు ఏమిటండి?

## ప్రకటనలు

CHAIRMAN: I am to announce to the House that Sri Mathangi Narsaiah is declared to have been duly elected as a Member of the Committee on Public Accounts to fill up the vacancy caused due to the appointment of Dr. P. Rammohan Rao, Member of Public Accounts Committee, as a Minister with effect from 5-9-1990.

I am also to announce to the House that as per the decisions taken at the Business advisory committee meeting held today, the

discussion on No-Confidence Motion will be taken up on 12th and 13th October, 1990 and after concluding the discussion on 13th Octobe, 90 the following items will be taken up for consideration:

Government Bills and short discussion on pending Irrigation Projects in Telanagana and Godavari Floods.

There will be no Question-Hour on both the days ie., on 12th and 13th October, 1990.

Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 2.07 p.m. to meet again at 8.30 a.m. on Friday, the 12th October, 1990)